వరంగల్ వార్త

వరంగల్ అర్బన్, రూరల్, మహబూబాబాద్, జయశంకర్, జనగామ,ములుగు


శుక్రవారం 4, ఆగష్టు , 2023 16 పేజీలు


## నులి పురుగుల నివారణకు పరిశుభ్రత పాటించాలి



10లో.. జిల్లా కలెక్టర్ సీహెచ్ శివలింగయ్య

# సంక్షేమ పథకాల జోరు



రుణమాఫీ ప్రకటనతో బిఆర్ఎస్ శ్రేణుల సంబరాలు

హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్న రైతులు

సీఎం కెసిఆర్ ఫ్లెక్సీలకు క్షీరాభిషేకాలు

2 లో..

ప్రభాతవార్త ప్రతినిధి, వరంగల్ : రాష్ట్ర శాసనసభ ఎన్నికల సమయం సమీపిస్తుంది. రాజకీయ పక్షాల్లో ఎన్నికల కోలాహలం ప్రారంభమైంది. ఈ ఏడాది నవంబర్, డిసెంబర్ మాసాల్లో ఎన్నికలు జరగవచ్చని భావిస్తున్నారు. ప్రతిపక్ష పార్టీలు అధికార పక్షంపై విమర్శనాస్త్రాలు సంధిస్తూ ప్రజా విశ్వాసాన్ని చూరగొని అధికారం హస్తగతం చేసుకునేందుకు ప్రయత్నిస్తున్నాయి. వివిధ రాజకీయ పక్షాలు ఈ మేరకు సర్వశక్తులు ఒడ్డుతున్నాయి.




బిల్లుల కోసం పూర్వ పాలకవర్గ సభ్యుల నిరసన

## మండల సమాఖ్య కార్యాలయానికి తాళాలు

గూడూరు, ప్రభాతవార్త : సంవత్సరాల తరబడిగా తమ బిల్లు బకాయిల క్లియరెన్స్ జరగడం లేదని ఆరోపిస్తూ గూడూరు ఉదయశ్రీ మండల సమాఖ్య పూర్వ పాలకవర్గ సభ్యులు సమాఖ్య కార్యాలయానికి తాళాలు వేసి నిరసన తెలిపిన సంఘటన గురువారం జరిగింది. ఇరవైయేళ్ల క్రితం మండల సమాఖ్య భవనం, గిడ్డంగి నిర్మాణం పనులు చేపట్టిన బిల్లుల చెల్లింపు వ్యవహారం

8లో..



16లో..

కలెక్టర్ సిక్తాపట్నాయక్

## నులిపురుగులపై పిల్లల్లో చైతన్యం కల్పించాలి

ప్రభాతవార్త- హన్మకొండ : బాలలను చిన్న నాటి నుండే మంచి ఆరోగ్యవంతులుగా తీర్చిదిద్ది ఆరోగ్యకరమైన సమాజాన్ని తీర్చిదిద్దాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్ అన్నారు. గురువారం జాతీయ నులిపురుగుల దినోత్సవ కార్యక్రమాన్ని హనుమకొడలోని లష్కర్‌బజార్ బాలికల ఉన్నత పాఠశాలలో ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నులిపురుగుల వల్ల పిల్లల్లో ఏర్పడే ఆరోగ్య సమస్యలు

## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

2 లో..



ములుగు, ప్రభాతవార్త :
నులి పురుగుల నివారణకు ప్రతి ఒక్కరు అల్బెండజోల్ మాత్ర వేసుకోవాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. అల్లెం అప్పయ్య అన్నారు. ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా నులిపురుగుల నివారణ దినోత్సవం వాయిదా పడగా గురువారం అల్బెండజోల్ మాత్రలు వేశారు. ములుగు జిల్లా వెంకటాపూర్ మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు, జడ్పీహెచ్ఎస్ విద్యార్థులకు మాత్రలు వేశారు.

నులిపురుగుల నివారణకు అల్బెండజోల్ మాత్ర

రక్తహీనత తగ్గాలంటే అల్బండజోల్ మాత్ర వేసుకోవాలి

ములుగు జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డా.అల్లెం అప్పయ్య

# సంక్షేమ పథకాల జోరు

(మొదటి పేజీ తరువాయి..)

ఎన్నికలకు ఇప్పటి నుండే సమాయత్తమవుతున్నారు. జరగబోయే ఎన్నికలు అన్ని రాజకీయ పార్టీలకు ప్రతిష్టాత్మకంగా మారాయి. దీంతో ఇప్పటి నుండే ఎన్నికల మేనిఫెస్టోలతో రాజకీయ పార్టీలు ప్రజల ముందుకు వెళ్తున్నాయి. ఆయా పార్టీలకు ఈ ఎన్నికలు జీవన్మరణ సమస్యగా మారడంతో ఎన్నికల వాగ్దానాలతో ప్రజల ముందుకు వెళ్లి ఓటర్లకు గాలం వేసే పనిలో నిమగ్నమయ్యారు. ఈ నేపథ్యంలో అధికార బిఆర్ఎస్ కూడా సంక్షేమ పథకాల జోరు పెంచింది. 2014 నుండి నేటి వరకు ప్రవేశపెట్టి అమలు చేసిన సంక్షేమ పథకాల అమలు ప్రజలకు వివరిస్తూనే మరో వైపు సంక్షేమ పథకాల జోరు పెంచి వరుసగా మూడవసారి అధికారంలోకి వచ్చి హ్యాట్రిక్ సాధించేందుకు ముఖ్యమంత్రి కెసిఆర్ అభివృద్ధి మంత్రంతో ముందుకు సాగుతున్నారు. చేసిన అభివృద్ధిని ప్రజలు మరువరని, సంక్షేమ పథకాలతో ఎంతో మంది లబ్ది పొందినందున బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని ప్రజలు మూడోసారి ఆశీర్వదించి ఆదరిస్తారని అధికార పగ్గాలు అప్పగిస్తారనే విశ్వాసంతో సంక్షేమ పథకాలకు ప్రాధాన్యత ఇస్తున్నారు. ఈ నేపథ్యంలో బిసిల్లోని 14 కులాలకు లక్ష రూపాయల చొప్పున ఆర్థిక సహాయం అందిస్తున్నారు. ఎన్నికల్లో ఆయా కులాల ఓట్లు రాబట్టుకునేందుకు పక్కా ప్రణాళికతో బిఆర్ఎస్ ప్రభుత్వం ముందుకు సాగుతుంది. అదే విధంగా ముస్లిం మైనార్టీ, క్రిస్టియన్ కుటుంబాలకు లక్ష రూపాయలు ఆర్థిక సహాయం అందించేందుకు చర్యలు చేపట్టారు. ఈ మేరకు ప్రభుత్వం జీవో కూడా జారీ చేసింది. విఆర్ఎలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తిస్తూ సర్వీస్ క్రమబద్దీకరించి వివిధ శాఖల్లో సర్దుబాటు చర్యలు చేపట్టింది. జూనియర్ పంచాయితీ కార్యదర్శుల సర్వీస్ క్రమబద్దీకరణ ప్రక్రియ కొనసాగుతుంది. రెండవ విడత గొర్రెల పంపిణీ జరుగుతుంది. మధ్యాహ్న భోజన కార్మికుల గౌరవ వేతనం పెంచారు. గృహలక్ష్మి పథకం అమలు చేస్తున్నారు. ఆర్టిసి కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తిస్తూ రాష్ట్ర కేబినెట్ ఆమోదించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో దూరదృష్టితో ఆలోచించిన కెసిఆర్ రైతులకు ఇచ్చిన హామీ నెరవేర్చేందుకు లక్ష రూపాయల రుణమాఫీ చేస్తున్నట్లు ప్రకటించారు. గత నాలుగైదు సంవత్సరాలుగా రుణమాఫీకై ఎదురుచూస్తున్న రైతుల్లో ఆనందం వెల్లివిరుస్తుంది. కెసిఆర్ ఇచ్చిన హామీ నిలుపుకున్నారని హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలోనే గురువారం ఉమ్మడి జిల్లాల వ్యాప్తంగా బిఆర్ఎస్ శ్రేణులు ముఖ్యమంత్రి కెసిఆర్ ఫ్లెక్సీలకు క్షీరాభిషేకాలు నిర్వహించారు. స్వీట్లు పంపిణీ చేశారు. బిఆర్ఎస్ శ్రేణుల సంబరాలు అంబరాన్నంటాయి. రుణమాఫీకి గాను రూ. 19 వేల కోట్లను మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. రైతుల సంక్షేమానికి ఖర్చు చేస్తున్నట్లు తెలంగాణ దేశానికి అన్నపూర్ణగా మారడానికి రైతులు కారణమైనందున లక్ష రూపాయలు మాఫీ చేస్తున్నట్లు ముఖ్యమంత్రి ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈ నెల 3 నుండే లక్ష రూపాయల రుణమాఫీ అమలులోకి రానుంది. కరోనా, కేంద్రం వైఖరితో రుణమాఫీ కార్యక్రమం అమలు ఆలస్యమైందని బిఆర్ఎస్ నాయకులు అంటున్నారు. విడతల వారీగా రూ. 19 వేల కోట్ల మాఫీ చేయనున్నట్లు 45 రోజుల్లో ప్రక్రియ పూర్తి గావించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. రైతు సాధికారత సాధించేంత వరకు వారి సంక్షేమానికి చర్యలు తీసుకుంటామని రైతు సంక్షేమ ప్రభుత్వంగా అందరి ప్రశంసలను పొందుతామని బిఆర్ఎస్ నాయకులు పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 30 లక్షల మంది రైతులకు రుణమాఫీ ద్వారా ప్రయోజనం కలుగుతుందని పార్టీ శ్రేణులు పేర్కొన్నారు.

# తల్లి పాల వారోత్సవాలు

**వాజేడు ప్రభాతవార్త:**

మండల పరిధిలోని అరుణాచలపురం అంగన్వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలల్లో భాగంగా గర్భిణీ స్త్రీలకు సీమాంతం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సిడిపిఓ శిరీష మాట్లాడుతూ.. ఈనెల 1 నుండి 7వ తేదీ వరకు జరుగుతాయని, అందులో భాగంగా గర్భిణీలకు, బాలింతలకు గ్రామస్తులకు తల్లిపాల యొక్క ప్రాముఖ్యతను సిడిపిఓ వివరించడం జరిగింది. బిడ్డ పుట్టిన వెంటనే ముర్రిపాలు పట్టించడం వలన వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందని, బిడ్డ అనారోగ్యానికి గురి కాకుండా కాపాడుకోవచ్చునని, తల్లి పాలు తాగిన పిల్లలు చురుకుగా ఉంటారని, బిడ్డకు పాలు ఇవ్వడం వలన తల్లికి, పిల్లకు అనుబంధం ఏర్పడుతుంది. తల్లికి గర్భకోశ వ్యాధులు రాకుండా చూసుకోవచ్చు, బిడ్డకు ముర్రుపాలు ఇవ్వడం వలన మట్టు అనే మలవిసర్జన బయటకు వస్తుందని చెప్పారు. బిడ్డకు పాలు ఇవ్వకపోతే కలిగే నష్టాలను కనుకూడా వివరించారు. రొమ్ము క్యాన్సర్, శ్వాసకోశవ్యాధులు, పిల్లలు బరువు పెరగకపోవడం, తల్లి పట్టకపోవడం వలన పిల్లలు ఎక్కువగా అనారోగ్యానికి గురి అవుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏసీడీపీఓ ముత్తమ్మ, సూపర్ వైజర్లు పుష్పావతి, రమాదేవి, చంద్రకళ, అంగన్వాడీ టీచర్ చంద్రలీల, ఆయా సమ్మక్క, గ్రామస్తులు పాల్గొన్నారు.

# నులిపురుగుల దినోత్సవం

**వెంకటాపురం(నూగూరు) ప్రభాతవార్త:**

నులిపురుగుల దినోత్సవంలో భాగంగా మండల పరిధిలోని ఉప్పేడు ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యార్థులకు ఆల్ బెండజోల్ టాబ్లెట్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంఎల్‌హెచ్‌పి అస్మిత మాట్లాడుతూ.. విద్యార్థులు వ్యక్తిగత శుభ్రత పాటించాలని, అన్నం తనివి ముందు చేతులు శుభ్రపరుచుకొని అన్నం తినాలని తెలిపారు. కలుషిత ఆహారం తినరాదని సూచించారు. 1 నుండి 19 సంవత్సరాల వయస్సు ఉన్నవారు ప్రతి ఒక్కరు ఆల్ బెండ జోల్ టాబ్లెట్ వేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎంలు సత్యనాగ వేణి, విమల, ఉపాధ్యాయులు రాజేశ్వరరావు, రమాదేవి, ఆశాలు సమ్మక్క, మల్లక్క పాల్గొన్నారు.

## ఘనంగా ట్రస్ట్ ఫౌండర్ జన్మదిన వేడుకలు

**కాటారం, ఆగస్టు 3, ప్రభాతవార్త**

చంచల్‌గూడ(హైదరాబాద్) జైలు సూపరిండెంట్, సేవ్ ది గర్ల్ ఛైల్డ్ ట్రస్ట్ ఫౌండర్ నవాబ్ శివకుమార్ గౌడ్ జన్మదిన వేడుకలను కాటారం ప్రభుత్వ పాఠశాలలో గురువారం ఘనంగా నిర్వహించినట్లు స్వయం కృషి స్వచ్ఛంద సంస్థ సభ్యులు తెలిపారు. విద్యార్థులచే కేక్ కట్ చేసి టిఫి పంపకాలు చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ..ఒక గొప్ప ప్రభుత్వ ఉద్యోగ స్థానంలో ఉన్నా కూడా సమాజానికి తనవంతు బాధ్యతగా సేవ్ ద గర్ల్ ఛైల్డ్ ట్రస్ట్ ద్వారా ఆడపిల్లలకు అన్ని విధాల సహాయం చేస్తూ, నిరుద్యోగ యువతకి పోటీ పరీక్షల పుస్తకాలను సైతం ఉచితంగా ఇచ్చినటువంటి నవాబ్ శివకుమార్ గౌడ్ పుట్టినరోజు వేడుకలను తనకిష్టమైన ఆడపిల్లల సమక్షంలో జరుపుకొని శుభాకాంక్షలను తెలియజేశారు. ఈకార్యక్రమంలో స్వయం కృసి స్వచ్ఛంధ సంస్థ సభ్యులు కొట్టె సతీష్, బబ్లు, హైమద్, సత్యం, దీపక్, ప్రవీణ్, వంశీ, సుమన్, అంజి, సందీప్, తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన మావోయిస్ట్ వారోత్సవాలు

**ఊపిరిపీల్చుకున్న ఏజెన్సీ గ్రామాలు**

**కన్నాయిగూడెం ప్రభాతవార్త:**

జూలై 28 నుంచి ఆగస్టు 3వ తేదీ వరకు మావోయిస్ట్ వారోత్సవాలు ప్రశాంతంగా ముగిశాయి. గత కొంతకాలంగా ఏజెన్సీలో ఎలాంటి ఆవంచనియ సంఘటనలు జరగకుండా పోలీసులు ఎప్పటికప్పుడు జాగ్రత్త పడుతున్నారు. ఇప్పటికే మావోయిస్టు వారోత్సవాల నేపథ్యంలో పోలీసు యంత్రాంగం స్థానిక రాజకీయ నాయకులను, ప్రజాప్రతినిధులను సురక్షిత ప్రాంతాలకు తరలించినట్లు సమాచారం. మండలంలో ఎలాంటి సంఘటనలు జరగకుండా మావోయిస్ట్ వారోత్సవాలు ప్రశాంతంగా ముగియడంతో ఏజెన్సీ గ్రామాల ప్రజలు ఊపిరిపీల్చుకున్నారు. గత కొంతకాలంగా మావోయిస్టులో ఏజెన్సీ మండలంలో ఎలాంటి అవాంచనీయ సంఘటనకు పాల్పడకుండా ప్రశాంతంగా ఉండడంతో ఎద్దైనా ఎత్తుగడ ఉందా అన్న అనుమానాలు రేకెత్తుతున్నాయి. ఏది ఏమైనా ఏజెన్సీ మండలంలో మావోయిస్టు వారోత్సవాలు ప్రశాంతంగా ముగియడంతో మండలంలోని అన్ని వర్గాల ప్రజలు, రాజకీయ నాయకులు, ప్రజాప్రతినిధులు, అధికారులు ఊపిరి పీల్చుకున్నారు.

## ఎంపీ సోయం బాబు రావు దిష్టిబొమ్మ దగ్ధం

**ప్రభాతవార్త, ఆగస్టు 03, రఘునాథపల్లి :** తెలంగాణ రాష్ట్రంలోని ఎస్టీ జాబితా నుండి గిరిజన లంబాడీలను తొలగించాలని ఆదిలాబాద్ ఎంపీ సోయం బాబురావు చేసిన వ్యాఖ్యలు రాష్ట్రంలో ఉన్న 40 లక్షల లంబాడీలను కించపరిచే విధంగా ఉందని గిరిజన లంబాడి నాయకులు మండిపడ్డారు. గురువారం ఎంపీ సోయం బాబు రావు లంబాడీలపై చేస్తున్న కుట్రలను తిప్పికొడుతూ మండల కేంద్రంలో ఆయన దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో గిరిజన లంబాడి నాయకులు పాల్గొన్నారు.

# రైతు బాంధవుడు కేసిఆర్

**తాడ్వాయి, ప్రభాతవార్త:**

రైతు సంక్షేమంపై సీఎం కేసిఆర్‌కు ఉన్న చిత్తశుద్ది మరోసారి రుజువైందని రూ.19 వేల కోట్ల రుణాలను మాఫీ చేస్తున్న రైతు బాంధవుడు అని ఆత్మ చైర్మన్ దుర్గం రమణయ్య, మండల అధ్యకులు దండు గుల మల్లయ్య రైతుల పకాన ముఖ్యమంత్రి కేసిఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. రైతు రుణమాఫీని పూర్తిచేసెందుకు ఆదేశాలు ఇచ్చిన ముఖ్యమంత్రి కేసిఆర్‌కు రైతు జిల్లా అధ్యకులు పళ్ళ బుచ్చయ్య, సర్పంచుల ఫోరం అధ్యకురాలు గద్దం అరుణ, నాగేశ్వరరావు, కృతజ్ఞతలు తెలిపారు. దేశంలోని ఏ రాష్ట్రంలో చేపట్టిన విధంగా రైతుల సంకేమం కోసం ముఖ్యమంత్రి తీవ్రంగా కృషి చేస్తున్నారని జిసిసి డైరెక్టర్ పులసం పురుషోత్తం, పూర్వ మండల అధ్యకులు దిడ్డి మోహన్‌రావు, ముండ్రాతి రాజశ్రీ, బండారు చంద్రయ్య, యూత్ ఉపాధ్యకులు ద్యాగల సరేందర్ ఒక ప్రకటనలో కొనియాడారు. కరోనా మూలంగా రాష్ట్రం లక్ష కోట్ల రూపాయలు ఆదాయాన్ని నష్టపోయింది అయినా రైతులకు ఇబ్బంది కలగకుండా రైతుబంధు నిధులను రైతు ఖాతాల్లో జమ చేశారని ఉపసర్పంచ్ ఆలేటి ఇంద్రారెడ్డి, సోషల్ మీడియా మండల అధ్యకులు బందెల తిరుపతి కృతజ్ఞతలు తెలిపారు. రైతులకు రుణమాఫీ కోసం కార్య చరణ రూపొందించడంపై కేసిఆర్ గ్రామ కమిటీ అధ్యకులు రంగు సత్యం, యాలం విక్రమ్, కొర్నబెల్లి శేషగిరి, గజ్జల సమ్మయ్య జైపాల్‌రెడ్డి, రజనీకర్ రెడ్డి, తాటి రామచందర్, నాగక్క, సల్లూరు లక్ష్మణ్, మాజీ ఎంపిటిసి దానికి నరసింగరావు, వసంతరావు, చిన్ని కృష్ణ, ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యకర్తలు మైపాల్ రెడ్డి విజయ్ నాయకులు పాల్గొన్నారు.

## డోర్ టు డోర్ క్యాంపెన్‌లో పరకాల పదిలం

**పరకాల, ఆగస్టు 3, ప్రభాతవార్త**

పరకాల నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ డోర్ టు డోర్ క్యాంపెన్‌లో రాష్ట్రంలో 10వ స్థానాన్ని దక్కించుకుంది.గురువారం నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుండాల క్రాంతి ఆధ్వర్యంలో డోర్ టు డోర్ ప్రచారం నిర్వహించారు.ఈ క్రమంలో ఇప్పటివరకు తెలంగాణ రాష్ట్రంలో పరకాల నియోజకవర్గంలో ఇంచార్జ్ ఇనగాల వెంకట్రామ్‌రెడ్డి ఆదేశాలతో కొనసాగుతున్న ప్రచారం సమచిత స్థానాన్ని సాధించినట్లు ఆ పార్టీ నాయకులు తెలిపారు.రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని క్రాంతి అన్నారు.బిఆర్ఎస్‌కు ఇవే చివరి ఎన్నికలు కానున్నాయని రెండు పర్యాయాల పాలనే ప్రాంతీయ పార్టీలకు పరిమితం అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పేద ప్రజల జీవితాలతో చలగాటం ఆడుతున్నాయని, నిత్యవసర వస్తువులు, గ్యాస్ ధరలు పెరిగి పేద ప్రజలు ఇబ్బంది పడుతున్నారని పేర్కొన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనేక తప్పుడు వాగ్దానాలు చేసి అధికారంలోకి వచ్చి తొమ్మిదేళ్ల పూర్తవుతున్నా గాని నేటికి హామీలు నెరవేర్చకుండా డ్రామాలాడుతున్నాయని ఆరోపించారు. బిఆర్ఎస్ పార్టీ చేసే మోసాలను ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. రాబోయే ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ తప్పక అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ గెలిచిన వెంటనే రైతులకు రెండు లక్షల రుణమాఫీ పేదవారికి కట్టుకోవడానికి రూ.ఐదు లక్షలు, గ్యాస్‌సిలిండర్ 500 రూపాయలకే లభిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మచ్చ సుమన్, జిల్లా ప్రధాన కార్యదర్శి మార్క కిరణ్‌గౌడ్, ఇనగాల యువసేన, అధ్యక్షుడు బొచ్చు రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# సంపూర్ణ ఆరోగ్యంతోనే ఏకాగ్రత కలుగుతుంది

**ఎంపీపీ దావు వినోద**

**చిట్యాల, ఆగస్టు 3 ప్రభాతవార్తః**

సంపూర్ణ ఆరోగ్యంతోనే ఏకాగ్రత కలుగుతుందని ఎంపీపీ దావు వినోద వీరారెడ్డి అన్నారు. గురువారం మండలంలోని చల్లగరిగ హైస్కూల్లో 25 మంది విద్యార్థినీలకు ప్రభుత్వం అందించిన కిషోర అమృతం ప్యాకెట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. నేటి విద్యార్థులు రేపటి భావి భారత పౌరులని అన్నారు. విద్యార్థినీలు రేపటి సమాజ నిర్మాతలని పేర్కొన్నారు. విద్యార్థినీలు పోష్టికాహారంతో పాటు అదనంగా 140 కేలరీల బలాన్ని ఇచ్చే కిషోర అమృతాన్ని తీసుకోవాలని కోరారు. కిషోర అమృతం వల్ల రక్తహీనతను నివారించడం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కర్రె మంజుల, ఎంఈవో కోడెపాక రఘుపతి, అంగన్‌వాడీ సూపర్వైజర్ జయప్రద పాల్గొన్నారు.

## దండగ అన్న వ్యవసాయాన్ని పండగలా చేసిన ఘనుడు కేసిఆర్

**సంగెం, ఆగస్టు 03, ప్రభాతవార్త**

దండగ అన్న వ్యవసాయాన్ని పండగలా చేసిన ఘనుడు కేసిఆర్‌యే అని సంగెం మండల ఎంపీపీ కందకట్ల కళావతి కితాబిచ్చారు. ముఖ్యమంత్రి కేసిఆర్ రైతుల ఋణ మాఫీ ప్రకటించిన సందర్భంగా సంగెం మండల కేంద్రంలో మండల రైతుబంధు సమితి అధ్యక్షులు నరహరి ఆధ్వర్యంలో నిర్వహించిన సీఎం కేసిఆర్ చిత్రపటానికి పాలాభిషేక కార్యక్రమానికి మండల ఎంపీపీ కందకట్ల కళావతి జడ్పీటీసీ గూడ సుదర్శన్ రెడ్డి రైతులు, ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.

**ఈ సందర్భంగా ఎంపీపీ కందకట్ల కళావతి మాట్లాడుతూ...**

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పాలనలో రైతులు వ్యవసాయం పై విరక్తి చెంది ఇతర ప్రాంతాలకు బ్రతుకుదెరువు కోసం వెళ్లిన రైతులంతా మళ్లీ స్వరాష్ట్రానికి వచ్చి ఆనాడు వ్యవసాయమే దండగ అన్న రైతులు ఈ నాడు ఆ వ్యవసాయాన్నే ఒక పండగలా చేసుకుంటూ వారి కుటుంబాలు ఎంతో సంతోషంగా జీవనం గుడుపుతున్నార్నారు. తెలంగాణలో కుంటుపడిపోయిన వ్యవసాయాన్ని ప్రత్యేక రాష్ట్రం తెచ్చుకున్నాక రాష్ట్రంలో వ్యవసాయాన్ని పడగలా చేసి దేశానికే తెలంగాణ వ్యవసాయాన్ని ఆదర్శంగా చూపిన ఏకైక సీఎం కేసిఆర్‌యే అని కొనియాడారు.

**జడ్పీటీసీ సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ...**

రైతుల సంక్షేమం కోసం రైతు బంధు, రైతు భీమా కోట్ల రుణాలు మాఫీ చేయగా ఇప్పుడు 29,61 లక్షల రైతు కుటుంబాలకు 19 వేల కోట్ల ఋణమాఫీ చేయడం హర్షనీయమన్నారు. ఈ కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పి.సారంగపాణి, వైస్‌ఎంపీపీ బుక్కమల్లయ్య, సర్పంచ్‌లు పులుగూర్ సాగర్ రెడ్డి, గుండేటి బాబు, ఎంపీటీసీ మల్లయ్య సొసైటీ చైర్మన్లు వి.కుమారస్వామి, బి.వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచ్‌లు రామిరెడ్డి, వాసం సాంబయ్య, ఆయా గ్రామాల రైతులు, సర్పంచ్‌లు ఎంపీటీసీలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నులి పురుగులను నివారించి చిన్నారుల ఎదుగుదలకు సహకరించాలి

నర్సంపేట, ఆగస్టు 3, ప్రభాతవార్త

నులి పురుగులను నివారించి చిన్నారుల అభివృద్ధికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని ముగ్ధుంపురం గ్రామ సర్పంచ్ పెండ్యాల జ్యోతి అన్నారు. గురువారం నులి పురుగుల మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం మంజుల, అంగన్ వాడీ టీచర్ భాగ్యలక్ష్మి, అంగన్ వాడీ ఆయాలు, ఆశా వర్కర్లు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

**దుగ్గొండిలో..**

నట్టల మందు వేసుకుంటే ఆరోగ్యవంతంగా ఉంటారని ఎంపిపి కాట్ల కోమల భద్రయ్య అన్నారు. మండల కేంద్రం ప్రభుత్వ హైస్కూల్ లో జాతీయ నులిపురుగుల దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు నట్టల మందును వేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో కృష్ణప్ర



సాదర్, డాక్టర్ కిరణ్‌రాజ్, హెచ్ఎం ప్రవీణ్ కుమార్, హెచ్ఈవో సాంబయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

**చెన్నారావుపేటలో..**

విద్యార్థుల ఎదుగుదలకు నట్టలు ఆటంకం కలిగిస్తాయని నర్సంపేట డిప్యూటి డీఎంఅండ్‌హెచ్‌వో డాక్టర్ ప్రకాష్ అన్నారు. జాతీయ నులిపురుగు నివారణ దినోత్సవం సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో మండలంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, అంగన్‌వాడి కేంద్రాలలో 19 సంవత్సరాల వయసు కలిగిన పిల్లలకు ఆల్‌బెండజోల్ మాత్రలు వేశారన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు అంగన్‌వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

**నల్లబెల్లిలో..**

జాతీయ నట్టల నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకొని మండలంలోని మేడపల్లి ప్రాథమిక వైద్యశాల, నల్లబెల్లి ప్రభుత్వ ప్రాథమిక వైద్యశాల వైద్యాధికారి కే.శశికుమార్, పి.బి.ఆచార్యులు ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు నట్టల నివారణ మందులను పంపిణీ చేశారు. వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు వైద్య సిబ్బంది, పల్లె దావఖాన వైద్యులు, ఆశా వర్కర్లు, అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

## సార్‌పై అభిమానంతో నాటు



నల్లబెల్లి, ఆగస్టు 3, ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ రైతులకు లక్ష రూపాయల వరకు రుణమాఫీ చేయడాన్ని ప్రకటించడంతో వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలం కొండాయిల్‌పల్లి గ్రామానికి చెందిన ఓ రైతు, కేసీఆర్ వీరాభిమాని తన వ్యవసాయ పొలంలో కేసీఆర్ అని నాటు వేసి అభిమానాన్ని చాటుకున్నారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 24 గంటల విద్యుత్ అనేక ప్రాజెక్టుల రూపకల్పన ప్రతి వ్యవసాయ భూమి పంట పొలాలతో సస్యశ్యామలంగా ఉండేవిధంగా కూర్పు చేయడం సంతోషకరమన్నారు. తన అభిమానాన్ని పంట రూపంలో చాటిచెప్పారు.

## ఎఫ్ఎల్ఎన్ శిక్షణ తరగతులు సద్వినియోగం చేసుకోవాలి



దుగ్గొండి, ఆగస్టు 3, ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఎఫ్ఎల్ఎన్ కార్యక్రమం ద్వారా ప్రాథమికస్థాయి విద్యార్థులు, మెరుగైన అభ్యాసన సామర్థ్యాలను సాధించడం కోసం ఉపాధ్యాయులకు శిక్షణ తరగతులను నిర్వహిస్తోంది. ఈ సందర్భంగా దుగ్గొండి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గత రెండు రోజులుగా నిర్వహిస్తున్న తొలిమెట్టు 2.0 శిక్షణ తరగతులను రాష్ట్ర పరిశీలకులు డాక్టర్ కట్ల శ్రీనివాస్ ఆకస్మికంగా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిశీలకులు నాగేశ్వరరావు, మండల విద్యాధికారి చదువుల సత్యనారాణరావు, ఎఫ్ఎల్ఎన్ మండల నోడల్ అధికారి ఎస్. వెంకటేశ్వర్లు, ఆర్పీలు నర్సింహులు, కైలాసం, వివిధ పాఠశాలలు, ఉపాధ్యాయులు, ఎమ్మార్సీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆ బిజెపి కౌన్సిలర్ పూర్ణాచారి ఆపద్బాంధవుడు..!



పరకాల, ఆగస్టు 3, ప్రభాతవార్త

పరకాల పట్టణంలోని రాంనగర్ కాలనీకి చెందిన ఎల్కతుర్తి రాజు గత ఏడాది రోడ్డు ప్రమాదానికి గురై కదలలేని పరిస్థితికి చేరుకున్నాడు. ఈ క్రమంలో ఇంటింటికి జన సంపర్క్ యాత్ర కార్యక్రమంలో భాగంగా బిజెపి పార్టీ పట్టణ అధ్యక్షుడు మార్త భిక్షపతి ఆ ఇంటిని సందర్శించారు. ఈ సందర్భంగా బాధితుని పరిస్థితి తెలుసుకొని అన్ని వేళలా ఆపద్బాంధవుగా ఉండే బిజెపి పార్టీకి చెందిన 9వ వార్డు కౌన్సిలర్ పూర్ణాచారికి సమాచారం అందించారు. స్పందించిన పూర్ణాచారి ఒక క్వింటాల్ బియ్యం, నెల రోజులకు సరిపడా నిత్యవసర సరుకులు అందించారు. ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడంలో పూర్ణాచారి ముందుంటారని, ఆయన ఆపద్బాంధవుడని బాధుతుడు రాజు కుటుంబం కృతజ్ఞతలు తెలిపింది. ఇదిలా ఉండగా 10 రోజులపాటు అల్పపీడనంతో కురిసిన వర్షాలతో శ్రీనివాస కాలనీ వాసులు నిరాశ్రయులు కాగా వారికి నిత్యవసర సరుకులు అందించిన విషయం తెలిసిందే. అంతేకాకుండా అనేక సందర్భాలలో బాధుతులను ఆదుకోవడంలో తనకు తానే సాటి అని పలువురు అభినందిస్తున్నారు. ఆ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ మార్త రాజభద్రయ్య, బలభద్ర రాజు, బాలాజీ మురళీ, దాసరి రవి, శివ, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## రైతు పక్షపాతి ముఖ్యమంత్రి కేసీఆర్



ఏటూరునాగారం రూరల్ ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు రైతు బాంధవులు, రైతులకు రూ.లక్షలోపు రుణమాఫీ చేస్తున్న ఆదేశాలు జారీ చేసిన సందర్భంగా ఏటూరునాగారం మండల కేంద్రంలోని తెలంగాణ తల్లి విగ్రహం ముందు బిఆర్ఎస్ పార్టీ మండల కమిటీ అధ్యక్షుడు గడదాసు సునీల్‌కుమార్ మండల కమిటీ ఆధ్వర్యంలో కెసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా రైతుబంధు సమితి అధ్యక్షులు పల్లా బుచ్చయ్య, మండల పార్టీ అధ్యక్షులు గడదాసు సునీల్‌కుమార్ మాట్లాడుతూ.. భారతదేశంలో ఏ రాష్ట్రంలో కాంగ్రెస్, బీజేపీ పార్టీలు పరిపాలిస్తున్న రాష్ట్రాలలో ఏ ముఖ్యమంత్రి చేయని రైతు రుణమాఫీని తెలంగాణ రాష్ట్రంలో రైతు పక్షపాతి అన్నారు. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా రైతుబంధు సమితి అధ్యక్షులు పల్లా బుచ్చయ్య, ఏటూరునాగారం ఆత్మ చైర్మన్ దుర్గం రమణయ్య, జిల్లా కోఆప్షన్ సభ్యురాలు ఎండి వలియాబీ సలీం, సీనియర్ నాయకులు నూతి కృష్ణమూర్తి, తుమ్మమల్లారెడ్డి, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి సయ్యద్, సర్దార్ పాషా, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు కూనూరు మహేష్ గౌడ్, చల్పాక, ఎంపీటీసీ కోట నరసింహులు, అల్లి శ్రీనివాస్, కుమ్మరి చంద్రబాబు, మండల కోశాధికారి పల్ల రఘు, మేడారం ట్రస్ట్ బోర్ డైరెక్టర్ సప్పిడి రాంనర్సయ్య, పొడెం శోభన్, కావేరి చిన్ని కృష్ణ, దన్నపనేని కిరణ్, రాంనగర్ గ్రామ కమిటీ అధ్యక్షుడు గద్దె జయకృష్ణ, శంకరాజుపల్లి గ్రామకమిటీ అధ్యక్షుడు ఆత్కూరి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## వరద మృతుల కుటుంబానికి పదివేల ఆర్థిక సహాయం



గోవిందరావుపేట ప్రభాతవార్త:

భారీ వరదలు ముంచెత్తిన సంఘటనలో మండలంలోని ప్రాజెక్ట్ నగర్ గ్రామానికి చెందిన ఎస్.కె రెహమాన్ భార్య ఇద్దరు కుమారులను కోల్పోగా గురువారం రెహమాన్ కుటుంబానికి బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకుడు కాకులమర్రి లక్ష్మణరావు రూ.10,000 ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ సందర్భంగా లక్ష్మణరావు మాట్లాడుతూ, రెహమాన్ కుటుంబానికి ప్రభుత్వం ఎప్పుడు అండగా ఉంటుందని అన్నారు. కార్యక్రమంలో కో ఆప్షన్ సభ్యులు బాబర్, పార్టీ సీనియర్ నాయకులు తలసిల ప్రసాదరావు, ముద్య రామారావు, బొల్లం శివ, కీర్తి రవి, ఫక్రుద్దీన్, ఐలయ్య, కంచర్ల లక్ష్మీ నారాయణ, జనగం రాములు, ఇంద్రారెడ్డి, భాను, తదితరులు పాల్గొన్నారు.

## పసర నూతన ఎస్ఐగా ఎస్‌కే.మస్తాన్

గోవిందరావుపేట ప్రభాతవార్త:

పసర పోలీస్ స్టేషన్ నూతన ఎస్ఐగా ఎస్‌కె.మస్తాన్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఈ పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐగా విధులు నిర్వర్తించిన సిహెచ్.కరుణాకర్‌రావు పదోన్నతిపై సీఐగా బదిలీపై వెళ్లడంతో మస్తాన్ కొత్త ఎస్ఐగా బదిలీపై ఇక్కడకు వచ్చారు. ఈ సందర్భంగా ఎస్ఐ ఎస్‌కె.మస్తాన్ మీడియాతో మాట్లాడుతూ.. రామగుండం పోలీస్ కమీషన్ రేట్స్‌లో ఎస్ఐగా విధులు నిర్వర్తించి పసరకు బదిలీపై వచ్చి గురువారం బాధ్యతలు స్వీకరించారు. కొత్తగా బాధ్యతలు స్వీకరించిన ఎస్ఐ మస్తాన్‌కు స్వాగత శుభాకాంక్షలు, పదోన్నతిపై వెళ్తున్న సిఐ సిహెచ్.కరుణాకర్‌రావుకు వీడ్కోలు శుభాకాంక్షలు స్థానిక స్టేషన్ పోలీసులు తెలిపారు.

# నేరాలు-దారుణాలు



## సీఎం కేసీఆర్ చిత్ర పటానికి పాలాభిషేకం



ఏటూర్‌నాగారం, ఆగస్టు 03, ప్రభాతవార్త:

మండల బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో బస్టాండ్ వద్ద గల తెలంగాణా తల్లి విగ్రహం వద్ద సీఎం కేసీఆర్ చిత్ర పటానికి గురువారం బీఆర్ఎస్ నాయకులు, రైతులు, కార్యకర్తలు పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా ములుగు జిల్లా రైతు బంధు అధ్యక్షులు పల్లా బుచ్చయ్య, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గడదాసు సునీల్ కుమార్‌లు మాట్లాడుతూ రైతులకు ఇచ్చిన మాట ప్రకారం రైతు రుణ మాఫీ చేసి రైతుల కళ్లల్లో సీఎం కేసీఆర్ ఆనందం నింపారని కొనియాడారు. రైతులకు రుణమాఫీ పూర్తి చేయాలని ఆదేశించిన సీఎం కేసీఆర్ రైతు బాంధవుడని అన్నారు. రైతు సంక్షేమమే ధ్యేయమని వారు అన్నారు. దేశంలో ఆనందం ఏ రాష్ట్రంలో కూడా కాంగ్రెస్, బీజేపీ పార్టీల ముఖ్యమంత్రులు చేయని రుణమాఫీని తెలంగాణలో సీఎం కేసీఆర్ చేశారని, యావత్ తెలంగాణ రైతులందరూ సీఎం కేసీఆర్‌కు రుణపడి ఉంటారని ఈ సందర్భంగా వారు అన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పి కో ఆప్షన్ సభ్యురాలు వలియాబి సలీం, ఆత్మ చైర్మన్ దుర్గం రమయణ్య, సీనియర్ నాయకులు తుమ్మ మల్లారెడ్డి, నూతి కృష్ణమూర్తి, మాజీ మండల అధ్యక్షులు కూనూరు మహేష్‌గౌడ్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి సయ్యద్ సర్దార్ పాషా, ఎంపిటీసీలు అల్లి సుమలత శ్రీనివాస్, కుమ్మరి స్వప్న చంద్రబాబు, కోట నర్సింహులు, సప్పిడి రాంనర్సయ్య, చిన్ని కృష్ణ, పోడెం శోభన్, కిరణ్, జయ కృష్ణ, గండేపల్లి నర్సయ్య, భుట్టు రమేష్, రాంబాబు, తిరుపతి, రైతులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉనికి కోసమే బిజెపి కాంగ్రెస్ నాయకుల జిమ్మిక్కులు



నల్లబెల్లి, ఆగస్టు 3, ప్రభాతవార్త

రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి మరో మారు గెలువు ఖాయమని తెలుసుకొని జీర్ణించుకోలేక కాంగ్రెస్, బిజెపి నాయకులు కావాలనే పెద్దిపై అక్కసుతో తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని ఇవన్ని వారి ఉనికి కోసమే అని బిఆర్ఎస్ మండల కన్వీనర్ ఊడ్గుల ప్రవీణ్‌గౌడ్ పేర్కొన్నారు. మండల కేంద్రంలోని బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 300ల రూపాయల కోట్ల నిధులతో రంగాయ చెరువులో ప్రాజెక్టు నెలకొల్పుతామని సమీప గ్రామాల రైతుల వ్యవసాయ భూములు, గ్రామాలను ముంపునకు గురి చేసేందుకు ముందుకు వచ్చిన నర్సంపేట మాజీ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి రైతులపై కేసులు, లాఠీలు ఝులిపించ లేదా అని ఆయన గుర్తు చేశారు. అలాంటి ప్రాజెక్టును ఒక ఎకరం భూమి సైతం ముంపునకు గురికాకుండా రామప్ప నుండి రంగాయచెరువు, మాదన్నపేట చెరువు, పాఖాల చెరువులకు గోదావరి జలాలను రబరింగ్ సిస్టర్స్ సిస్టమ్ ద్వారా నూతన ఒరవడితో ప్రాజెక్టులు నిర్మించిన ఘనత ఎమ్మెల్యే పెద్దికే దక్కుతుందన్నారు. మరో పక్క ఈ ప్రాంత గిరిజన రైతులకు పారదర్శకతతో పట్టాలు ఇప్పించిన ఘనత సైతం పెద్దికే దక్కుతుందని ఈ మహోత్తర కార్యక్రమాలు కాంగ్రెస్ నాయకులకు కనబడటం లేదా అని ఆయన సూటి ప్రశ్న వేశారు. మరో పక్క ప్రస్తుత బిజెపి నాయకులు నాటి తెలుగుదేశం నాయకులు, నర్సంపేట మాజీ ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి 610 జీవో పేరుతో చైర్మన్‌గా ఉండి నాటి కపటినాటక సూత్రదారి చంద్రబాబునాయుడుకు తొత్తుగా వ్యవహరించి ఇక్కడి తెలంగాణ యువతను మోసం చేసిన విషయం నిజం కాదా అని అన్నారు. ఓ పక్క తెలంగాణ ఉద్యమంలో నాయకులు తమ పదవులకు రాజీనామా చేయించుకొని ఆమోదించుకుంటే రేవూరి మాత్రం తన రాజీనామా చేసినట్లు చేసి స్పీకర్‌కు అందజేయకపోవడం ప్రజలు గమనించాలన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి గంద్యె శ్రీలత శ్రీనివాస్‌గుప్తా, పిఎసిఎస్ చైర్మన్ చెట్టుపెల్లి మురళీధర్‌రావు, క్లస్టర్ ఇంచార్జిలు కోటిలింగాచారి మోహన్‌రెడ్డి, ప్రతాప్‌సింగ్, వివిధ గ్రామాల సర్పంచ్‌లు ఎంపిటీసిలు, ఆర్ఎస్ఎస్ కోఆర్డినేటర్లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మావోయిస్టుల మాయలో పడవద్దు



-మహముత్తారం ఎస్ఐ సుధాకర్ దాసరి

-గుత్తికోయ ప్రజలకు నిత్యావసర సరుకుల పంపిణీ

**మహముత్తారం, ఆగస్టు 3, ప్రభాతవార్త**

మావోయిస్టుల మాయలో పడవద్దని మహముత్తారం(అడవిముత్తారం) ఎస్ఐ సుధాకర్ దాసరి అన్నారు. గురువారం మహముత్తారం మండలం సింగారం గ్రామ పంచాయతీ పరిది లోని దండేపల్లి గుత్తికోయ గూడెంలో ఎస్ఐ సుధాకర్ స్పెషల్ పార్టీ బృందాలచే కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమాన్ని నిర్వహించారు. గూడెం వాసుల యొక్క మంచి చెడులను అడిగి తెలుసుకున్నారు. గూడెం ప్రజలకు నిత్యావసర సరుకులు, చిన్నారులకు బిస్కెట్‌లతో పాటు తినుబండరాలను అందజేశారు. అనంతరం గుత్తికోయలతో సమావేశం నిర్వహించి ఎస్ఐ సుధాకర్ మాట్లాడారు. మావోయిస్టులకు సహకరించి తమ జీవితాలను నాశనం చేసుకోవద్దని అన్నారు. ఎవరైనా అనుమానిత వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని, వారి పేర్లను తాము గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు. మావోయిస్టులు అభివృద్ధికి ఆటంకాలు కల్గిస్తుంటారని, వారి భావజ్వాలాలకు ఎవ్వరూ కూడా ఆకర్షితులు కావద్దని అన్నారు. మావోయిస్టుల వారోత్సవాల నేపథ్యంలో అసాంఘీక కార్యకలాపాలకు పాల్పడుతుంటారని వాటిని నియంత్రించేందుకు పోలీసు యంత్రాంగం కట్టుదిట్టమైన చర్యలు చేపడుతుందన్నారు. బడిఈడు పిల్లలను బడికి పంపించి వారిని మంచి విద్యావంతులుగా తీర్చిదిద్దాలని అన్నారు. ఈకార్యక్రమంలో వారితో పాటు స్పెషల్ పార్టీ పోలీసులు, గుత్తికోయ గూడెం ప్రజలు పాల్గొన్నారు.

## డిఎంఅండ్‌హెచ్‌ఓను సన్మానించి ప్రధానోపాధ్యాయులు



**వెంకటాపూర్, జూలై 3, ప్రభాతవార్త :**

ములుగు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. అల్లెం అప్ప య్యను వెంకటాపూర్ జడ్పీ హెచ్ఎస్ ప్రధానోపాధ్యాయులు జనగాం బాబురావు, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు పెండ్యాల సలేంద్రం, ఉపా ధ్యాయ బృందం శాలువాతో సన్మానించారు. నులిపురుగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని పాఠశాలకు విచ్చేసిన సందర భంగా వారు ఆయనను మర్యాదపూర్వకంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పీహెచ్‌సి డా. శ్రీకాంత్, వైద్య ఆరోగ్య సిబ్బంది, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాల్లో తెలంగాణ నంబర్ వన్

-మల్హార్‌లో రుణమాఫీపై బిఆర్ఎస్ శ్రేణుల సంబరాలు

**మల్హార్‌రావు, ఆగష్టు 3, ప్రభాతవార్త**



ప్రభుత్వ సంక్షేమ పథకాల్లో తెలంగాణ ప్రభుత్వం నంబర్ వన్ అని బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు అన్నారు. జడ్పీ ఛైర్మన్ పుట్ట మధు, జయశంకర్ భూపాలపల్లి జడ్పీ ఛైర్‌ఫర్సన్ జక్కు శ్రీహర్షిణీ-రాకేష్‌ల ఆదేశాల మేరకు గురువారం మండలకేంద్రమైన తాడిచర్ల, మల్లారం, కొయ్యూరు తదితర గ్రామాల్లో రైతు రుణమాఫీ పథకం అమలుపై టపాకాయలు కాల్చి సంబరాలు జరిపి కేసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈకార్యక్రమంలో రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షుడు గోనె శ్రీనివాస్ రావు, ఫాక్స్ ఛైర్మన్ మల్కా ప్రకాష్ రావు, ఎంపిటీసీ రావుల కల్పన-మొగిలి, సర్పంచ్‌లు, ఫాక్స్ డైరెక్టర్‌లు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎస్ఐలను కలిసిన కాంగ్రెస్ నాయకులు



**కాటారం, ఆగష్టు 3, ప్రభాతవార్త**

ఇటీవల నూతనంగా కాటారం ఎస్ఐలుగా బాధ్యతలు చేపట్టిన ఎం.అభినవ్, కె.ప్రసాద్‌లను గురువారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వేమునూరి ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఎస్ఐలను కాంగ్రెస్ నాయకులు శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈకార్యక్రమంలో వారితో పాటు సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు, గంగారం సర్పంచ్ తెప్పెల దేవేందర్ రెడ్డి, మహిళా కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు జాడీ మహేశ్వరి-రమేష్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చీమల సందీప్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మహిళా కార్యదర్శి, మాజీ జడ్పీటీసీ అంగోత్ సుగుణ, విలాసాగర్, ఆదివారంపేట మాజీ సర్పంచ్‌లు అందె సత్యనారాయణ, చీర్ల తిరుపతి రెడ్డి, కాంగ్రెస్ నాయకులు ఓంసింగ్, కంకణాల రఘునందన్ రెడ్డి, మేడిపల్లి కిరణ్, చంద్రయ్య, తదితరులు పాల్గొన్నారు.

## తల్లి పాలే పిల్లలకు శ్రీరామ రక్ష..

-అంగన్‌వాడీ సూపర్‌వైజర్ వీణా

-దేవరాంపల్లి అంగన్‌వాడీలో తల్లిపాల వారోత్సవాలు

**కాటారం, ఆగష్టు 3, ప్రభాతవార్త**



తల్లి పాలే పిల్లలకు శ్రీరామ రక్ష అని అంగన్‌వాడీ సూపర్‌వైజర్ వీణా అన్నారు. గురువారం కాటారం మండలంలోని దేవరాంపల్లిలో తల్లి పాల వారోత్సవాలను పురస్కరించుకొని గ్రామంలో ర్యాలీ నిర్వహించి అవగాహన కల్పించారు. అదేవిధంగా దేవరాంపల్లిలోని అంగన్‌వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాల కార్యక్రమాన్ని నిర్వహించి తల్లిపాల ప్రాముఖ్యతపై మాట్లాడారు. ఇబడ్డ పుట్టిన వెంటనే ముర్రుపాలు పట్టించాలని, బిడ్డకు ఆరె నెలలు వచ్చే వరకు తల్లిపాలు పట్టించాలని, తల్లి పాలతోనే పిల్లలు ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. కిశోర బాలికలకు కిశోరామృతంను పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి క్రిష్ణవేణి, వార్డు సభ్యురాలు చింతల శ్రీదేవి, అంగన్‌వాడీ టీచర్లు ఎల్.కమలాదేవి, డి.అన్నపూర్ణ, అంగన్‌వాడీ హెల్పర్ డి.రజిత, తల్లులు, కిశోర బాలికలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## మద్యం తాగి వాహనాలు నిడిపితే చర్యలు తప్పవు

**కాటారం, ఆగష్టు 3, ప్రభాతవార్త**



మద్యం తాగి వాహనాలు నడిపితే చర్యలు తప్పవని కాటారం ఎస్ఐ ఎం.అభినవ్ అన్నారు. గురువారం సాయంత్రం కాటారం మండల కేంద్రంలో ఎస్ఐ అభినవ్ ఆధ్వర్యంలో వాహన తనిఖీలను నిర్వ హించారు. వాహనాలను నిలువరించి డ్రంక్ డ్రైవ్ టెస్టు చేయగా ఇద్దరు మద్యం తాగి వాహనాలు నడుపుతున్నారని వారిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ అభినవ్ తెలిపారు. ఈతనిఖీల్లో స్థానిక పోలీసులు, సిఆర్‌పిఎఫ్ జవాన్‌లు పాల్గొన్నారు.

## ములుగుపల్లిలో కిశోరామృతం పంపిణీ

**మహముత్తారం, ఆగష్టు 3**

**ప్రభాతవార్త**



మండలంలోని ములుగుపల్లి అంగన్‌వాడీ కేంద్రంలో గురువారం 14సంవత్సరాలు నిండిన కిషోర బాలికలకు సర్పంచ్ దూలం మల్లయ్య గౌడ్ ఆధ్వర్యంలో కిశోరామృతంను పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు స్వప్న, ప్రమీల, రాజ సమ్మక్క, లక్ష్మీ, కిషోర బాలికలు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నులిపురుగు నివారణ మాత్రల పంపిణీ

**మహముత్తారం, ఆగష్టు 3, ప్రభాతవార్త**



జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవంలో భాగంగా పాఠశాల విద్యార్థులకు ఆల్‌బెండజోల్ మాత్రలను వేసినట్లు మండల వైద్యాధికారి డాక్టర్ సందీప్ గురువారం తెలిపారు. ఈకార్యక్రమంలో ఎంపిడిఓ పెద్ది ఆంజనేయులు, ప్రధానోపాధ్యాయులు అనిల్, పుణ్యవతి, ఏఎన్‌ఎంలు సరోజన, భారతి, ఆశావర్కర్లు సరిత, విజయ, రాజేశ్వరి పాల్గొన్నారు.





## విద్యార్థులకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలి

**కాటారం, ఆగష్టు 3, ప్రభాతవార్త**



విద్యార్థులకు నాణ్యమైన, రుచికరమైన ఆహారాన్ని నిర్దేశించిన మెనూ ప్రకారం అందించాలని కాటారం ఎంపిడిఓ మాలోత్ శంకర్ నాయక్ అన్నారు. గురువారం కాటారం మండలంలోని మేడిపల్లిలో గల గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేశారు. ఆశ్రమ పాఠశాలలో ఉన్న సరుకులను, మౌళిక వసతులను, బోధన, బోధనేతర సిబ్బంది వివరాలను అడిగి తెలుసుకున్నారు. పాఠశాల యొక్క రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. విద్యార్థుల హాజరు శాతం వివరాలను సేకరించారు. తరగతి గదిలోకి వెళ్లి ఏమైనా సమస్యలు ఉన్నయా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎంపిడిఓ శంకర్ నాయక్ సిబ్బందికి తగు సూచనలు చేశారు. సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, వేడివేడి ఆహారాన్ని విద్యార్థులకు అందించాలన్నారు. అదేవిధంగా పాఠశాలలో ఏమైనా సమస్యలుంటే దృష్టికి తీసుకు రావాలని, వాటి పరిష్కారం కోసం ఉన్నతాధికారులతో మాట్లాడుతామని అన్నారు. విద్యార్థుల ఆరోగ్యం, చదువు పట్ల ప్రత్యేక శ్రద్ధ కనబరిచి ఉన్నతులుగా వారిని తీర్చిదిద్దాలని సూచించారు. ఈకార్యక్రమంలో వారితో పాటు మండల పంచాయతీ అధికారి ఆర్.ఉపేంద్రయ్య, ఆశ్రమ పాఠశాల ప్రిన్సిపాల్ రవిశంకర్, పాఠశాల సిబ్బంది తదితరులు ఉన్నారు.

## ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి న్యాయం జరిగేలా కృషి చేస్తా..

**మల్హార్‌రావు, ఆగష్టు 3, ప్రభాతవార్త**



గత వారం కురిసిన భారీ వర్షాల వల్ల మండలంలోని మానేరు పరివాహక ప్రాంతాలైన తాడిచర్ల, పీవీనగర్, వల్లెంకుంట, కుంభంపల్లి తదితర గ్రామాల్లో పంట నష్టపోయిన రైతుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి న్యాయం జరిగేలా కృషి చేస్తామని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, కాటారం ఫాక్స్ ఛైర్మన్ చల్ల నారాయణ రెడ్డి రైతులకు ధైర్యం చెప్పారు. గురువారం మండలకేంద్రమైన తాడిచర్ల గ్రామంలోని మానేరు పరివాహక పొలాల్లో మేటలు వేసిన పంట పొలాలను స్థానిక రైతులు, బిఆర్ఎస్ పార్టీ శ్రేణులతో కలిసి పరిశీలించారు. నష్టపోయిన రైతులు ఎవరూ కూడా అధైర్యపడొద్దని రైతులకు ముఖ్యమంత్రి కేసిఆర్ అండగా ఉంటారని భరోసా కల్పించారు. వరదల వల్ల రైతులు నష్టపోకుండా మానేరు పరివాహక ప్రాంతాల్లో కరకట్టలు నిర్మించి రైతులకు న్యాయం జరిగేలా కృషి చేయాలని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. ఈసందర్భంగా పలువురు రైతులు ఓసిపి నుండి వెలువడే కలుషిత నీటిని ఊర చెరువులోకి మళ్ళించడం వల్ల చెరువులో నీరు కలుషితమై చేప పిల్లలు, ఆయకట్టు కింద ఉన్న పంట పొలాల్లో దిగుబడి తగ్గి తీవ్రంగా నష్టపోతున్నామని తెలిపారు. అన్ని సమస్యలను జిల్లా ఉన్నతాధికారులు, ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. ఈకార్యక్రమంలో వారివెంట రైతులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మావోల వారోత్సవాల నేపథ్యంలో పోలీసుల తనిఖీలు

**కాటారం, ఆగష్టు 3, ప్రభాతవార్త**

మావోయిస్టు అమరవీరుల సంస్మరణ వారోత్సవాల నేపథ్యంలో కాటారం ఎస్ఐ ఎం.అభినవ్ గురువారం చింతకాని మూలమలుపు వద్ద వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. రహదారి వెంబడి వచ్చిపోయే వాహనాలను సిబ్బందిచే నిలువరింప జేసి ప్రతి ఒక్క వాహనదారుని నుండి పూర్తి వివరాలను సేకరించారు. ఎవరెవరూ ఎక్కడి నుండి వస్తున్నారో ఆరా తీశారు. అదేవిధంగా వాహనాలకు సంబంధించిన వాహన పత్రాలను, డ్రైవింగ్ లైసెన్స్‌లను పరిశీలించారు. ప్రశాంత జీవనం గడపాలని ఎస్ఐ అభినవ్ పిలుపునిచ్చారు. వాహన తనిఖీల్లో సివిల్ పోలీసులు, సిఆర్‌పిఎఫ్ జవాన్‌లు పాల్గొన్నారు.

# నిత్యవసర సరుకులు పంపిణీ చేసిన బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి

ప్రభాతవార్త- హన్మకొండ:
వరంగల్ వరదల్లో తీవ్రంగా నష్టపోయిన దీన్ దయాల్‌నగర్, తెట్టెకుంట నగరంలో బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి ఏనుగుల రాకేష్‌రెడ్డి, నిత్యవసర వసుత్వలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక వైపు వరదల్లో మునిగిన సర్వం కోల్పోతే కనీసం పరామర్శకైనా రాని నీకు ఎమ్మెల్యేగా కొనసాగే హక్కు లేదని నువ్వు ప్రజలు ఎన్నుకున్న నాయకుడివి అన్న విషయం మార్చిపోయి కేసిఆర్ నియమించి పాలేగాడిలాగ ఫీలవతున్నావ న్నారు. ఇంత తీవ్రంగా వరదలొస్తే కనీసం వర్ల ముఖ్యమంత్రి కానీ ముఖ్యమైన మంత్రి కానీ రాలేదని అది వరంగల్ మీద వాళ్లకున్న ప్రేమ అని విమర్శించారు. వాళ్ల రాకపోగా కేంద్రం నుండి కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి వస్తే కనీసం వరికి ఎక్కడెక్కడ ఎంత దెబ్బతింది, ప్రజల పరిస్థితి వివరించలేదన్నారు. ఆకరికి నిన్న రాష్ట్ర గవర్నర్ గారు వచ్చిన రాలేదని ఇంతకంటే దౌర్భాగ్యం ఇజకొకటి ఉంటుందా అన్నారు. అంటే దాస్యం వినయ్ భాస్కర్ కేవలం రాజకీయాలే ప్రథమ ప్రాధాన్యం కానీ వరంగల్ ప్రజలు కాలని మరోసారి నిరూపితం అయ్యిం దన్నారు. ఈ వరదల్లో ప్రజల వస్తువులు కొట్టుకుపోయినట్లు నీ ఎమ్మెల్యే పదవి కూడా అదే వరదల్లో కొట్టుకుపోతుందని హెచ్చరించారు.


ఈ కార్యక్రమంలో 31వ డివిజన్ అధ్యక్షులు వల్లెపు వేణు, వల్లెపు రాజు, శివరాత్రి వెంకటేష్, గణేష్, వల్లెపు రాజు, సతీష్, సురేష్, దేవేందర్, లక్ష్మణ్, అభిషేక్, భాస్కర్, అనిల్, నాగరాజులు పాల్గొన్నారు.

# రైతుబాంధవుడు సీఎం కేసీఆర్

పరకాల, ఆగస్టు 3, ప్రభాతవార్త
రైతన్నకు కడుపులో పెట్టుకొని చూసే నేత, రైతుబాంధవుడు ముఖ్యమంత్రి కేసీఆర్ అని పరకాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బండి సారంగపాణి తెలిపారు. రైతు రుణమాఫీ చేయాలని సీఎం కేసీఆర్ ఆదేశించడంతో హర్షం వ్యక్తం చేస్తూ పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులోని రైతువేదిక వద్ద కేసీఆర్ చిత్రపటానికి బిఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా బండి సారంగపాణి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని రైతులకు బిఆర్ఎస్ ప్రభుత్వం అందించిన సహాయం దేశంలోని మరే రాష్ట్రంలో అందించలేదని తెలిపారు. రైతులకు గతంలో ఇచ్చిన మాట ప్రకారం రుణమాఫీ చేస్తానని చెప్పడం హర్షించదగ్గ విషయమన్నారు. రైతులకు 19వేల



కోట్ల రూపాయలు రుణమాఫీ చేస్తున్నట్లు ప్రకటించడం ఇచ్చిన మాటకు కట్టుబడి కేసీఆర్ ఉన్నాడని, రైతులకు రైతుబంధు రైతు బీమా ఉచిత విద్యుత్తు సాగునీరు రుణమాఫీ పథకాల ద్వారా వ్యవసాయ రంగ అభివృద్ధికి పాటుపడుతున్న కేసీఆర్ రైతుబాంధవుడు అని కొనియాడారు. రైతుబంధు, రైతు బీమాతో పాటు రుణమాఫీని అమలు చేసిన సీఎంకు అందరు అండగా ఉండాలని కోరారు. ప్రతిపక్షాలకు రుణమాఫీ, చెంపపెట్టులా మారిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైతు సమన్వయ కమిటీ కోఆర్డినేటర్ బొల్లే భిక్షపతి, మాదారం పిఎసిఎస్ చైర్మన్ నల్లెల్ల లింగమూర్తి, ఆలయ కమిటీ చైర్మన్ గంది వెంకటేశ్వర్లు, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు నర్ర చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

**పట్టణ కమిటీ ఆధ్వర్యంలో..**
ముఖ్యమంత్రి కేసీఆర్ రూ. 19 వేల కోట్లతో రుణమాఫీ అమలు పట్ల ప్రకటన చేయడంతో హర్షం వ్యక్తం చేస్తూ గురువారం స్థానిక బస్టాండ్ చౌరస్తాలో సీఎం కేసీఆర్ ఫ్లెక్సీకి బీఆర్ఎస్ శ్రేణులు రైతులతో కలిసి పాలభిషేకం నిర్వహించారు. రాబోయే ఎన్నికల్లో రైతులు రైతు సంక్షేమానికి కట్టుబడిన సీఎం కేసీఆర్‌ను హ్యాట్రిక్ సీఎంగా గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు డాక్టర్ మడికొండ శ్రీను, వైస్ చైర్మన్ రేగూరి విజయపాల్‌రెడ్డి, కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కండ్ల కలక వ్యాదులపై అప్రమత్తంగా ఉండాలి- పి.శ్రీదేవి

రాయపర్తి, ఆగస్టు 3, ప్రభాతవార్త



కల వ్యాదులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఆయుర్వేద వైద్యశాల డాక్టర్ పి.శ్రీదేవి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని మార్కెట్ ఆవరణలో నన్నారు ఆయుర్వేద వైద్యశాల ఆధ్వర్యంలో ఉచిత ఉయుర్వే వైద్యశిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా డా.పి.శ్రీదేవి మాట్లాడుతూ వర్షాకాలంలో సీజనల్ వ్యాదుల పట్ల అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ప్రజలు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని వ్యాదుల భారిన పడకుండా ఉండాలని అన్నారు. కండ్ల కలక గురించి తీసుకోవలసిన జాగ్రత్తలను పేషెంట్లకు వివరించారు. అనంతరం పేషెంట్లకు మందుల పంపిణీ చేయడంతో పాటు ఆరోగ్య దీపికలను పేషెంట్లకు అందజేశారు. ఈ కార్యక్రమంలో డా.రవి, ఫార్మసిస్టు కందకట్ల కిరణ్‌కుమార్ పాల్గొన్నారు.

# కార్మికుల హక్కుల గర్జన సభను విజయవంతం చేయాలి

– రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఏర్పుల వెంకట సాయిలు



రాయపర్తి, ఆగస్టు 3, ప్రభాతవార్త
ఈ నెల 27న వర్ధన్న పేటలోని ఫంక్షన్ "హాల్"లో నిర్వహించే కార్మికుల హక్కుల గర్జన సభకు వివిధ రంగాలలో పనిచేసే కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని తెలంగాణ కార్మిక సమైఖ్య రాష్ట్ర ఉపాధ్యక్షులు తీర్పుల వెంకటసాయిలు అన్నారు. గురువారం మండలంలోని అంబేద్కర్ సెంటర్‌లో కార్మికుల కార్మికుల హక్కుల గర్జన సభ కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు చిలుముల్ల సుజాత, వరంగల్ జిల్లా అధ్యక్షులు కొండ్ర వెంకన్న, జిల్లా ప్రధాన కార్యదర్శి చిలుముల సుధాకర్, రాయపర్తి మండల అధ్యక్షుడు జలగం రవి, వర్ధన్నపేట మండల అధ్యక్షుడు చెడుపాక ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# పింగిళి కళాశాలలో చంద్రయాన్‌పై సదస్సు

– ప్రొఫేసర్ చంద్రమౌళి

ప్రభాతవార్త- హన్మకొండ:



హన్మకొండ వడ్డేపల్లి పింగిలి ప్రభుత్వ మహిళా కళాశాల (స్వయం ప్రతిపత్తి)లో భౌతికశాస్త్ర విభాగం, ఐక్యూఎసీ సంయుక్త ఆధ్వర్యంలో చంద్రునిపైకి భారతదేశ యాత్ర చంద్రయాన్ గురించి ఒక రోజు సదస్సును నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫేసర్ చంద్రమౌళి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సదస్సుకు ఇస్రో మాజీ సీనియర్, సైంటిస్టు డాక్టర్ అపూర్వ కంజిలాల్ ముఖ్య వక్తగా విచ్చేశారు. ఈ సదస్సుకు అధ్యక్షతన వహించిన కళాశాల ప్రధానాచార్యులు ఆచార్య బి.చంద్రమౌళి మాట్లాడుతూ ప్రపంచంలో చంద్రయానం చేసిన దేశాలలో భారతదేశం నాలుగవ దేశంగా ఘన సాధించుకున్నదని చెబుతూ సాంకేతిక పరిజ్ఞానం ఒక్క సైన్స్ విద్యార్థులకే అన్ని సబ్జెక్టుల విద్యార్థులకు అవసరమన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డా. రామకృష్ణరెడ్డి, అకాడమిక్ కోఆర్డినేటర్ డా.డి. పార్వతి, భౌతికశాస్త్ర విభాగాధిపతి . డా.సిహెచ్ స్నేహలత, విభాగ అధ్యాపకురాలు ఎన్.కిరణ్మయి, ఇతర అధ్యపక బృందం విద్యార్థినులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు నోట్ బుక్స్ పంపణి

రాయపర్తి, ఆగస్టు 3, ప్రభాతవార్త



మండలంలోని మహా బూమ్మగర్ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో గురువారం లయన్స్ 320ఎఫ్ పూర్వ జిల్లా గవర్నర్ కే.సి జాన్‌బన్నీ పుట్టిన రోజు సందర్భంగా లయన్స్ క్లబ్ వర్ధన్నపేట ఆధ్వర్యంలో విద్యార్థులకు నోట్ బుక్కులు, పెన్నులను లైన్స్‌క్లబ్ ప్రతినిధులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్ సెక్రటరీ బుద్ధ సునీల్, పూర్వ జిల్లా కార్యదర్శి కొమురవెల్లి లింగమూర్తి, జోన్ చైర్మన్ మందాటి సుదర్శన్‌రెడ్డి, క్లబ్ కార్యదర్శి తేరాల మధు, పూరవన అధ్యక్షులు బిల్లా సుభాష్‌రెడ్డి, సీనియర్ నాయకులు లయన్ మల్లెల రంగారావు, పాఠశాల ఉపాధ్యాయులు గుమడవెల్లి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.




# ఇది రైతు ప్రభుత్వం- రైతు సంక్షేమం కోసం పనిచేస్తున్న ప్రభుత్వం

– ఎమ్మెల్యే ఆరూరి

ప్రభాతవార్త- హన్మకొండ:



రైతుబంధు తరహాలో విడతల వారీగా కొనసాగిస్తూ నెల 15 రోజుల్లో 19 వేల కోట్లు రైతు రుణమాఫీ పూర్తి చేయాలని ముఖ్యమంత్రి వర్యులు కేసీఆర్ ఆదేశించిన నేపథ్యంలో గురువారం మడికొండచౌరస్తా వద్ద పెద్ద ఎత్తున రైతులతో, ప్రజాప్రతినిధులతో, పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటానికి ఎమ్మెల్యే పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రైతాంగ సంక్షేమం కోసం ముఖ్యమంత్రి అనేక సంక్షేమ కార్యక్రమాలు తీసుకొచ్చి ఎన్ని అడ్డంకులు వచ్చినా రైతన్నలకు ఇచ్చిన హామీ మేరకు రుణమాఫీ పూర్తి చేయాలని ముఖ్యమంత్రి కేసీఆర్ నిర్ణయించడం అత్యంత సంతోషకరమైన విషయమన్నారు. ఇప్పటికే 17 వేల 351 కోట్ల రుణాలు మాఫీ చేయగా ఇప్పుడు తెలంగాణ రాష్ట్రంలో ఉన్న 29.61 లక్షల రైతుల కుటుంబాలకు 19 వేల కోట్ల రుణాలు మాఫీ నెలన్నరలోగా పూర్తి చేయాలని చెప్పడం గర్వించదగ్గ విషయమన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు, స్థానిక ప్రజాప్రతినిధులు, డివిజన్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి కేసీఆర్‌ను కలిసిన చీఫ్‌విప్

ప్రభాతవార్త- హన్మకొండ:



ఆర్టీసిని ప్రభుత్వంలో విలీనం, రైతు రుణమాఫీ కార్యక్రమం నేటి నుండి ప్రారంభం అవుతున్న నేపథ్యంలో ముఖ్యమంత్రి కేసీఆర్‌ని ప్రభుత్వ చీఫ్‌విప్ పశ్చిమ ఎమ్మెల్యే దాస్యం వినయ్‌భాస్కర్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి కేసీఆర్‌కు రైతుల పక్షాన చీఫ్‌విప్ కృతజ్ఞతలు తెలిపారు.

# రైతన్నల పాలిట పక్షపాతి సీఎం కేసీఆర్

పర్వతగిరి, ఆగస్టు 3, ప్రభాతవార్త



రైతన్నలకు ఎన్నో సంక్షేమ పథ కాలు ప్రవేశపెడుతూ రైతన్నల పాలిట పక్షపాతిలా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ వ్యవహరిస్తున్నాడని పర్వతగిరి గ్రామ సర్పంచ్ చింతపట్ల మాలతి సోమేశ్వరరావు అన్నారు. గురువారం వరంగల్ జిల్లా అధ్యక్షులు వర్ధన్నపేట ఎమ్మెల్యే ఆరూరి రమేష్ ఆదేశాల మేరకు రైతుబంధు తరహాలో విడుతల వారిగా కొసాగిస్తూ నెల 15 రోజుల్లో 19వేల కోట్లు రైతు రుణమాఫీ చేయాలని ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశించిన నేపథ్యంలో పర్వతగిరి మండల కేంద్రంలో స్థానిక రైతు వేదిక వద్ద పెద్ద ఎత్తున రైతులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాలాభిషేకం నిర్వహించారు.

# కేసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం

రాయపర్తి, ఆగస్టు 3, ప్రభాతవార్త



మండల కేంద్రం లోని బస్టాండు సెంటర్‌లో రాష్ట్ర పంచాయతీరాజ్ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సమక్షంలో సీఎం కేసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఎర్రబెల్లి సీఎం కేసిఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాయపర్తి మండల రైతు బంధు అధ్యక్షుడు ఆకుల సురేందర్‌రావు, ఎంపిపి జినుగు అనిమిరెడ్డి, జడ్పిటిసి రంగుకుమార్‌గౌడ్, పిఎసిఎస్ చైర్మన్ కుందూరు రామ్‌చంద్రారెడ్డి, కొలన్‌పల్లి పిఎసిఎస్ చైర్మన్ జక్కుల వెంకట్‌రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మచ్చ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# రైతు రుణమాఫీ పట్ల కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం

## -సంబరాలు చేసుకున్న రైతాంగం

**నర్సంపేట, ఆగస్టు 3, ప్రభాతవార్త**

రైతు రుణమాఫీ పట్ల కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో రైతన్నకి లక్ష రూపాయల లోపు రుణమాఫీని ప్రకటించడాన్ని స్వాగతిస్తూ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి ఆదేశాల మేరకు గురువారం నర్సంపేట పట్టణంలో రైతాంగం మరియు బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు మరియు శాసనసభ్యులు ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి చిత్రపటాలకు నర్సంపేట సొసైటీ కార్యాలయం ముందు బాణాసంచా పేల్చి ఘనంగా సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సుమారు 30 లక్షల మంది రైతులకు 19 వేల కోట్ల రూపాయల మేరా రుణమాఫీ జరగడం ఆనందనీయమని దేశంలో ఎక్కడా లేనివిధంగా తెలంగాణలో తెలంగాణ ప్రభుత్వం రైతు భీమా ,రైతు బంధు రుణమాఫీ లాంటి కార్యక్రమాలు అమలు చేస్తుందని తెలంగాణ రైతాంగం మొత్తం చంద్రశేఖర్ రావు వెంట ఉంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు నామాల సత్యనారాయణ, పట్టణ అధ్యక్షులు నాగేల్లి వెంకటనారాయణ, మున్సిపల్ చైర్ పర్సన్ గుంటి రజనీకిషన్, సొసైటీ చైర్మన్ మురాల మోహన్ రెడ్డి, మండల రైతు కో ఆర్డినేటర్ మోతే జయపాల్ రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు డాక్టర్ లెక్కల విద్యాసాగర్ రెడ్డి, బిఆర్టియు జిల్లా అధ్యక్షులు గోనె యువరాజు, పట్టణ కార్యదర్శి వెన్ను ముద్దల శ్రీధర్ రెడ్డి, ప్రచార కార్యదర్శి మండల శ్రీనివాస్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ మినుముల రాజు, కౌన్సిలర్లు దార్ల రమాదేవి, ఎండి పాషా, నాగిశెట్టి పద్మ ప్రసాద్, రాయుడి కీర్తి దుశాంత్ రెడ్డి, దేవోజు తిరుమల సదానందన, రుద్ర ఓంప్రకాస్, గంప రాజేశ్వర్, బానోతు వీరన్న, వార్డు అధ్యక్షులు బండి రమేష్, రాయరాకుల సారంగం, సంపంగి సాలయ్య, రావుల సతీష్, పెరమండ్ల రవి, గుండెబోయిన శివకోటి, ఆబోతు రాజు, ఉపాధ్యక్షులు పెండ్యాల యాదగిరి, యువజన సంఘం పట్టణ అధ్యక్షుడు రాయుడి దుష్యంత్ రెడ్డి, మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎస్కే ఇర్ఫాన్, కార్మిక విభాగం అధ్యక్షులు కొల్లూరి లక్ష్మినారాయణ తదితరులు పాల్గొన్నారు.

### రామారంలో....

రామవరం గ్రామంలో నర్సంపేట శాసన సభ్యులు ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ఆదేశాల మేరకు కోడారి రవి రామవరం సర్పంచ్ అండ్ సర్పంచ్‌ల ఫ్లోరం ప్రెసిడెంట్ అధ్యక్షతన మరియు పార్టీ అధ్యక్షులు జినుకల విజేందర్ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ రుణమాఫీ చేసిన సందర్భంగా గురువారం ముఖ్యమంత్రి కేసీఆర్‌కి, మంత్రి కేటీఆర్‌కి, నర్సంపేట శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో రైతులు, కార్యకర్తలు, కోటేశ్వర్, సర్వర్ మియా, కృష్ణస్వామి, రాములు, సాంబయ్య, మహేష్, సురేష్, ఈరెల్లి సాంబయ్య మొగిళి తదితరులు పాల్గొన్నారు.

### దుగ్గొండిలో...

రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ రైతుల కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి ప్రతి రైతును ఆదుకుంటున్నాడని జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ఆకుల శ్రీనివాస్ అన్నారు. మండల కేంద్రంలో రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కాట్ల కోమల భద్రయ్య, మండల పార్టీ అధ్యక్షుడు సుకినె రాజేశ్వర్‌రావు, ఉపసర్పంచ్ యాదగిరి సుధాకర్, ఇమ్మడి యుగేందర్, శంకేసి కమలాకర్, నీలం పైడయ్య, బట్టు పైడయ్య, మేర్గు రాంబాబు, ముప్పారపు ఎల్లయ్య, కామిశెట్టి ప్రశాంత్ లాండ్య రమేష్, గుండెకారి రంగారావు తదితరులు పాల్గొన్నారు.

### చెన్నారావుపేటలో...

రైతులకు లక్ష రుణమాఫి చేస్తున్నామంటూ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రకటించడం పట్ల టిఆర్ఎస్ పార్టీ శ్రేణులు, రైతుల్లో హర్షాతిరేకం వ్యక్తమవుతుంది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ కన్వీనర్ కంది కృష్ణారెడ్డి, జడ్పిటిసి బానోతు పత్తినాయక్, రైతుబందు మండల కన్వీనర్ బుర్రి తిరుపతి, మాజీ మండల పార్టీ అద్యక్షులు బాల్నె వెంకన్న సొసైటి వైస్ చైర్మన్లు చింతకింది వంశీ, పెండ్లి మల్లయ్య, డైరెక్టర్లు, సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

### అక్కల్‌చెడలో...



మండలంలోని అక్కల్‌చెడ గ్రామంలో రైతుబందు జిల్లా డైరెక్టర్ తూటి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి కేసీఆర్ నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు దోని రామచంద్రు, మండల కోఆప్షన్ సభ్యులు ఎంఎ. గఫర్, కిష్టు, వీరు, సారయ్య, ఎల్లయ్య, సరస్వతి, సుగుణ, వసంత, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

### నల్లబెల్లిలో...

రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ లక్ష రూపాయల లోపు ఏక కాలంలో రుణమాఫీ చేయడాన్ని స్వాగతిస్తూ మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఆ పార్టీ మండల కన్వీనర్ ఊడ్గుల ప్రవీణ్ అధ్యక్షతన ముఖ్యమంత్రి కేసిఆర్ నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి చిత్రపటాలకు ఘనంగా పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపిపి కక్కెర్ల శ్రీనివాస్‌గౌడ్, వైస్ ఎంపిపి గందె శ్రీలత శ్రీనివాస్‌గుప్తా, ఆర్ఎస్ఎస్ మండల కోఆర్డినేటర్ గోనెల పద్మ నరహరి క్లస్టర్ ఇంచార్జిలు కోటిలింగాచారి, మోహన్‌రెడ్డి, ప్రతాప్‌సింగ్, వివిధ గ్రామాల సర్పంచ్‌లు ఎంపిటిసిలు గ్రామ పార్టీ అధ్యక్షులు సొసైటి డైరెక్టర్లు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### నెక్కొండలో...

రైతు పంట 19 వేల కోట్ల రుణాలు పూర్తి మాఫికి సీఎం ఆదేశించిన సందర్భంగా నర్సంపేట అభివృద్ధి ప్రధాత శాసన సభ్యులు పెద్ది సుదర్శన్‌రెడ్డి ఆదేశానుసారంగా నెక్కొండ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆవరణంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు చిత్రపటానికి క్షీరాభిషేకం చేసిన పిఎసిఎస్ చైర్మన్ మారం రాము మాట్లాడుతూ ఇచ్చిన మాట ప్రకారం రైతు రుణమాఫీ కొనసాగించిన కరోనా వంటి అనుకోని ఉపద్రవాలకు తోడు కేంద్ర ప్రభుత్వ కక్షపూరిత చర్యల వల్ల రుణమాఫీలో కొంత ఆలస్యం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో చెన్నకేశవ రెడ్డి, రవీందర్‌రెడ్డి, రమేష్‌యాదవ్, శివకుమార్, కిషన్‌రెడ్డి, కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.




## ఏసిపిని కలిసిన తెలంగాణ స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు

**నర్సంపేట, ఆగస్టు 3, ప్రభాతవార్త**



నర్సంపేట పట్టణంలోని ఏసిపి కార్యాలయంలో నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఏసిపి తిరుమల్‌ని తెలంగాణా స్వచ్ఛంధ సంస్థల సమాఖ్య ఆధ్వర్యంలో స్వచ్ఛంధ సంస్థల బాధ్యులు కలిసి పూల మొక్కను బహుకరించి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా స్వచ్ఛంధ సంస్థల ప్రతినిధులు ఏసిపిని స్వచ్ఛంధ సేవా కార్యక్రమాలకు తమవంతు సహాయ సహకారాలు అందిచాల్సిందిగా కోరారు. ఈ సందర్భంగా ఏసిపి తిరుమల్ మాట్లాడుతూ నర్సంపేట డివిజన్ వ్యాప్తంగా స్వచ్ఛంధ సంస్థలు నిర్వహించే పలు రకాల ప్రజా సేవా కార్యక్రమాలకు తనవంతు పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛంధ సమాఖ్య అధ్యక్షులు, ప్రతిభ సంస్థ నిర్వాహకులు గిరగాని సుదర్శన్ గౌడ్, స్వయంకృషి సంస్థ నిర్వాహకులు బెజ్జంకి ప్రభాకర్, సేవా సంస్థ ప్రతినిధి బోయిని వెంటస్వామి, ఛాయా సంస్థ నిర్వహకులు కోట డేవిడ్, ఏఎస్ఆర్ సంస్థ నిర్వాహకులు ఎరబ్రోయిన రాజశేఖర్, స్వేచ్ఛ శ్రీ సంస్థ నిర్వాహకులు మైస వసంత, లీడ్ సంస్థ నిర్వాహకులు కాసుల రవికుమార్, స్వచ్ఛంధ సంస్థల ప్రతినిధులు పిట్టల సరేందర్, కాసుల వెంకటాచారి తదితరులు పాల్గొన్నారు.

## సొంత ఖర్చులతో కౌన్సిలర్ మరమ్మత్తులు

**నర్సంపేట, ఆగస్టు 3, ప్రభాతవార్త**



11వ వార్డులోని శివనగర్ మేద ఇంటర్నెట్ పక్కన మిషన్ భగీరథ పైప్లైన్ పనులు జరిగినప్పుడు కాల్వ పై ఉన్న స్లాప్ డ్యామేజ్ అయ్యి వెహికల్స్ రాకపోకలకు చాలా ఇబ్బందిగా తయారైనది. కమిషనర్‌కి అక్కడ పరిస్థితి గురించి చెప్పడం జరిగింది కానీ వారు పట్టించుకోకపోవడంతో వార్డ్ కౌన్సిలర్ గంప సునీత రఘునాథ్ వారి సొంత ఖర్చులతో కాల్వ పైన డ్యామేజ్‌ని సిమెంట్ కాంక్రీట్ వేచించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా గ్రంథాలయ శాఖ డైరెక్టర్ గంప రాజేశ్వర్ గౌడ్, సంగెపు శ్రీధర్, భూపతి లక్ష్మినారాయణ, గంప రామకృష్ణ గౌడ్, ఫ్లవర్ డెకరేషన్ మహేష్ పాల్గొన్నారు. భూపతి ,చంద్రశేఖర్, నరేష్ టైలర్, వార్డు కౌన్సిలర్‌కి కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఏసీపీ,సిఐని ఘనంగా సన్మానించిన మున్నూరు కాపు సంఘం

**నర్సంపేట ఆగస్టు 3, ప్రభాతవార్త**

నర్సంపేట నియోజకవర్గంలోని మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో గురువారం ఏసీపీ తిరుమల్ రావు, టౌన్ సిఐ సుంకరి రవి కుమార్‌లను ఘనంగా సన్మానించారు. నియోజకవర్గ కో ఆర్డీనేటర్ నాగిశెట్టి ప్రసాద్, జడ్పివైస్ చైర్మన్ ఆకుల శ్రీనివాస్, జిల్లా అధ్యక్షులు దామర శెట్టి ఉత్తరయ్య, పట్టణ కౌన్సిలర్స్, మండల అధ్యక్షులు, కార్యదర్శులు, ముఖ్య నాయకులు పట్టణ మున్నూరు కాపు సంఘం నాయకులు పాల్గొని నూతన ఏసీపీగా బాధ్యతలు చేపట్టిన మున్నూరు కాపు ముద్దుబిడ్డలకు బోకే ఇచ్చి శాలువాలతో సన్మానించారు. ప్రతి ఒక్క మున్నూరు కాపు సంఘం నాయకులు పోలీస్ శాఖకు సహకరించాలని వారు అన్నారు. నియోజకవర్గంలోని మున్నూరు కాపు కుల బంధువులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన నాయకులు

**నెక్కొండ, ఆగస్టు 3, ప్రభాతవార్త**



మండలంలోని పెద్దకోర్పోలు గ్రామపంచాయతీకి చెందిన మల్టీపర్పస్ వర్కర్ పాము చంద్రయ్య రెండు నెలల క్రితం విధి నిర్వాహణలో ప్రమాధంలో గాయపడగా చంద్రయ్య బుదవారం రాత్రి మృతిచెందారు. మృతునికి కుటుంబాన్ని మాజీ ఎంపిపి గటిక అజయ్‌కుమార్ పరామర్శించి నివాళ్లర్పించారు. ఈ కార్యక్రమంలో అంబాల రామ్‌గోపాల్‌గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి సొంటిరెడ్డి వేణుగోపాల్‌రెడ్డి, దయ్యాల వెంకన్న, సీనియర్ నాయకులు కాసు మల్లికార్జున్‌రెడ్డి, మండే సతీష్, ఇతర నాయకులు ఉన్నారు.

## జల్లిలో నారుమడి ధ్వంసం

**చెన్నారావుపేట, ఆగస్టు 3, ప్రభాతవార్త**



నారు మడి ద్వంసమైన సంఘటన మండలంలోని జల్లి గ్రామంలో నెలకొంది. బాధితుడు జక్క అశోక్ పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదు మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. నర్సంపేట- నెక్కొండ ప్రధాన రహదారి గ్రామ సమీపంలో తనకు 8 ఎకరాల వరి పొలం పట్టా పొలం ఉందన్నారు. ఈ పొలంలో నాటు వేసేందుకు వరి నారు ఏపుగా పెరిగిందన్నారు. నాటు వేసే క్రమంలో ఈ వరి నారు పూర్తిగా పాడై పోయిందన్నారు. ఎవరో కొంత మంది గుర్తు తెలియని వ్యక్తులు నారు మడిపై గడ్డి మందు పిచికారి చేయడం వల్ల పాడై నష్టపోవడం జరిగిందన్నారు. దీనిపై అధికారులు విచారణ చేపట్టి తగిన చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో పేర్కొన్నాడు.

## బాధిత కుటుంబానికి బియ్యం పంపిణి

**చెన్నారావుపేట, ఆగస్టు 3, ప్రభాతవార్త**



మండలంలోని జల్లి గ్రామంలో బాదిత కుటుంబానికి బిఆర్ఎస్ నాయకులు గురువారం బియ్యం పంపిణి చేశారు. గ్రామానికి చెందిన ఎండి. యాకుబ్ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందారు. ఈ మేరకు బిఆర్ఎస్ మండల యువ నాయకులు కంది కృష్ణచైతన్య ఆయన మృతిపట్ల విచారం వ్యక్తం చేశారు. అలాగే తనవంతు సహాయంగా ఇచ్చిన 50కిలోల బియ్యాన్ని స్థానిక బిఆర్ఎస్ నాయకులు వారి కుటుంబానికి అందించారు. అలాగే ఇదే గ్రామానికి చెందిన యువకుడు తొగరు విజయపాల్‌రెడ్డి తనవంతు సహాయంగా వారి కుటుంబానికి రూ.2500 అందించారు.

## మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన బిజెపి జిల్లా అధ్యక్షులు

**వరంగల్‌ప్రభాతవార్త ప్రతినిధి:**



ఇటీవల సంగెం మండలం గాంధీనగర్ సర్పంచ్, ఆర్‌విఆర్ గ్రానైట్ అధినేత రావిపాటి వెంకటేశ్వరరావు మాతృమూర్తి రావిపాటి నాగేంద్రమ్మ కుటుంబ సభ్యులను బిజెపి జిల్లా అధ్యక్షుడు కొండేటి శ్రీధర్ పరామర్శించారు. ఆయనతో పాటు బిజెపి ఇంచార్జి ఎర్రబెల్లి ప్రదీప్‌రావు, పరకాల బిజెపి ఇంచార్జి పెసరు విజయచంద్రరెడ్డి, బిజెపి రాష్ట్ర నాయకులు గంట రవికుమార్, ఓబీసీ సెల్ బిజెపి జిల్లా నాయకులు కందిమల్ల మహేష్, మంద శ్రీనివాస్, అజయ్‌గౌడ్, సంగెం మండలం బిజెపి అధ్యక్షులు బి.కుమారస్వామి, ఇతర నాయకులు పాల్గొన్నారు.

# ఊరవాగు బ్రిడ్జికిరువైపుల తెగిపోయిన రోడ్డు

**స్తంభించిన రవాణ సౌకర్యం**

**ఇబ్బందుల్లో ప్రజలు, రైతులు**

**ములుగు, ఆగస్టు 3, ప్రభాతవార్త :** ములుగు జిల్లా వెం కటాపూర్ మండలంలోని లక్ష్మీదేవిపేట శివారులో ఉన్న ఊరవాగు బ్రిడ్జికి ఇరువైపుల రోడ్డు పూర్తి తెగిపోవడంతో రవాణ స్తంభించింది. దీనితో ఆయా గ్రామాల ప్రజలు మారేడుగొండ రైతులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. వివరాలలోకి వెళితే.., గత వారం రోజుల క్రితం కురిసిన భారీ వర్షాలకు మారేడు గొండ చెరువు (బూర్గుపేట చెరువు) కు రాత్రికి రాత్రే మూడు చోట్ల గండ్లు పడి కట్టతెగిపోయింది. దీనితో వరద నీరు ఉధృతికి చెరువు పక్కనే ఉన్న బూర్గుపేట గ్రామాని చెందిన ముగ్గురు గల్లంతయ్యారు.



మారేడు గొండ వరద నీరు మొత్తం ఊరవాగు వద్దను మోరంచకు వెళ్లిపోతుంది. ఈ క్రమంలో వరద నీటి ఉధృతికి ఊరవాగు బ్రిడ్జికి ఆనుకొని ఉన్న రోడ్డుకు రెండు వైపుల భారీ ఎత్తున రెండు గండ్లు పడి రోడ్డు పూర్తిగా ధ్వంసమైంది. ఈ మార్గం గుండా వెంకటాపూర్-గణపురం మండలాల ప్రజలకు రాకపోకలకు సౌకర్యంగా ఉండేది అలాగే మారేడుగొండ చెరువు, రామప్ప చెరువు అయకట్టు రైతులు తమ పొలాల వద్దకెళ్లడానికి ఈ రోడ్డు ఉపయోగపడుతుంది. రోడ్డు మరమ్మతులు చేపట్టకపోవడంతో రైతులతో పాటు రెండు మండలాల ప్రజలు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు.

# ములుగు వార్త

## ఊరవాగు రోడ్డు పనులు ప్రారంభం

**పనులు ప్రారంభించిన లింగాల రమణారెడ్డి**

**వెంకటాపూర్, ఆగస్టు 3, ప్రభాతవార్త :** ఇటీవల కురిసిన భారీ వరా లకు వెంకటాపూర్ మండలంలోని మారేడు గొండ చెరువు తెగిపోగా వచ్చిన వరద ఉధృతికి లక్ష్మీదేవిపేట శివారులోని ఊరవాగు రోడ్డు తెగిపోయి పూర్తిగా ధ్వంసమైంది. గత వారం రోజులుగా లక్ష్మీదేవిపేట-కొండాపూర్ తదితర గ్రామాలకు రవాణ స్తంభించింది. ఈ క్రమంలో గ్రామస్తుల అభ్యర్ధన మేరకు జిల్లా కలెక్టర్ ఆదేశం మేరకు పీఆర్ ఏఈ పూర్ణచందర్ పర్యవేక్షణలో గురువారం సాయంత్రం రోడ్డు మరమ్మతు పనులు పారంభమయ్యాయి. బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు లింగాల రమణారెడ్డి కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మేడారం ట్రస్టుబోర్డు డైరెక్టర్ తండ రమేష్, సర్పంచ్ గట్టు కుమారస్వామి, మండల అధికార ప్రతినిది ముడిగె రాజ్ కుమార్, పీఏసీఎస్ చైర్మన్ గోపాల్ రావు, జాగృతి జిల్లా నాయకులు అంతటి రాము, బిఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షులు గట్టు కుమార స్వామి, పీఏసీఎస్ డైరెక్టర్లు చంద్రగిరి రాజయ్య, అంతటి పెద్ద మొగిలి, చిర్ర వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.



## ఆర్యవైశ్యుల ఔదార్యం

**50 గిరిజన కుటుంబాలకు రూ.1 లక్ష నిత్యవసర వస్తువుల పంపిణీ బూర్గుపేట వరద బాధితులకు సహాయం**

**ములుగు, ఆగస్టు 3, ప్రభాతవార్త :** ఇటీవల కురిసిన భారీ వర్షాలకు వెంకటాపూర్ మండలంలోని బుర్గుపేట చెరువు తెగి ముగ్గురు ఒకే కుటుంబానికి చెందిన వ్యక్తులు గల్లంతుకాగా, గ్రామస్తులు వరద బీభత్సానికి ఇబ్బందులు పడ్డారు. చెరువు కట్ట తెగి దాదాపుగా వారం రోజులుగా రాకపోకలు స్తంభించి తినడానికి తిండిలేక ఇబ్బందులు పడుతున్నారు. ఇది గమనించిన ఆర్యవైశ్య సంఘం ఆధ ర్యంలో ములుగు, వెంకటాపూర్ మండలాల ఆర్యవైశ్యులు విరాళాలు సేకరించి వాటితో 50 కుటుంబాలకు రూ. 2 వేల విలువ చేసే నిత్యావసర సరుకులను గురువారం బూర్గుపేట గ్రామానికి వెళ్లి గిరిజనులకు అందజేశారు. ఒక్కొక్క కుటుంబానికి 25 కిలోల బియ్యం, 2 కిలోల ఉల్లిగడ్డలు, 1 కిలో కందిపప్పు, 2 కిలోల అలుగడ్డలు, 2 లీటర్ల మంచి నూనె, పావుకిలో చింతపండు, 200 గ్రా. పసుపు, 200 గ్రా. కారం, 2 బట్టల సబ్బులు, 2 సంతూర్ సబ్బులు, 1 కిలో ఉప్పు, అరకిలో అల్లం మొత్తం 13 వస్తువులు అందజేశారు. ఈ కార్యక్రమంలో వాసవీ క్లబ్ మాజీ అధ్యక్షులు రేపాల సత్యనారాయణ,



అధ్యక్షులు కొమురవెల్లి కోటిలింగం, జిల్లా అధ్యక్షులు సిద్ధంశెట్టి శ్రీనివాస్ రావు, కార్యదర్శి కొమురవెల్లి రమేష్, కోశాధికారి అడ్డగుడి రాజేందర్, గంప రాజీవీర్, కొమురవెల్లి సతీష్, కొమురవెల్లి హరినాథ్, బాదం ప్రవీణ్, నూక శివుడు, గంగిశెట్టి శ్రీను, కటకం సతీష్, తదితరులు పాల్గొన్నారు.

# దొరకని బూర్గుపేట గల్లంతైన వ్యక్తుల ఆచూకి

**గత వారం రోజులుగా పోలీసుల గాలింపు**

**తీవ్ర మనోవేదనలో కుటుంబ సభ్యులు**

**ములుగు, ఆగస్టు 3, ప్రభాతవార్త :** ఇటీవల కురిసిన భారీ వర్షాలకు ఈ నెల 27న మారేడుగొండ చెరువు తెగిపోగా ఒకే కుటుంబానికి ముగ్గురు వ్యక్తులు వరదలో కొట్టుకుపోయారు. ముగ్గురు వ్యక్తుల్లో ఇంటి యజమాని బంద సారయ్య శవం అదేరోజు గ్రామ సమీపాన లభ్యం కాగా మిగతా ఇద్దరు వరదల్లో కొట్టుకుపోయి గల్లంతయ్యారు. అప్పటి నుండి వెంకటాపూర్ ఎస్సై ఎస్.కె తాజోద్దీన్ ఆధ్వర్యంలో గాలింపు చర్యలు చేపడుతున్నారు. వారితో పాటు ఆటు బంధువులు, గ్రామస్థులు, సామాజిక కార్యకర్తలు ఆ ఇద్దరు వ్యక్తులు బంద సారమ్మ, బంద రాజమ్మల కోసం గాలిస్తున్న ఫలితం లేకుండా పోయింది. పోలీసులు మోరంచల చుట్టూ పొదలు, ఇసుక దిబ్బల్లో కూరుకుపోయారేమోననే అనుమానంతో ఎంతగానో శ్రమిస్తున్నారు. అయినప్పటికీ ఇప్పటి వరకు వారు సజీవంగా గాని నిర్జీవంగా దొరక కపోవడంతో కుటుంబ సభ్యులు ఆవేదన చెందుతున్నారు. వెంకటాపూర్ ఎస్సై ఇప్పటికే అన్ని పోలీస్ స్టేషన్లకు వారి పోటోలను పంపించి వారి ఆచూకి దొరికితే సమాచారం ఇవ్వాలని కోరారు.





## శిక్షణ మెళకువలను తరగతిలో అన్వయించాలి

**రాష్ట్ర పరిశీలకులు సముద్రాల శ్రీనివాసాచార్యులు**

**తొలిమెట్టు కోర్సు డైరెక్టర్ సామల శ్రీనివాసులు**

**ములుగు, జూలై 3, ప్రభాతవార్త :** తొలిమెట్టు శిక్షణా కార్య క్రమంలో భాగంగా నేర్చు కున్న మెళకువలను తరగతి గదిలో అన్వయించాలని రాష్ట్ర పరిశీలకులు సముద్రాల శ్రీనివాసాచార్యులు అన్నారు. ములుగు జిల్లా కేంద్రంలో కోర్సు డైరెక్టర్ సామల శ్రీనివాసులు ఆధ్వర్యంలో గురువారం జరిగిన తొలిమెట్టు కార్యక్రమంలో శ్రీనివాసాచార్యులు పాల్గొని మాట్లాడారు. శ్రీనివాస్, చంద్రం లు పాల్గొని విద్యార్థుల్లో కనీస సామర్థ్యాలు సాధించడం కోసం ఈ శిక్షణలో ఎంతగానో ఉపయోగపడుతుంది. రాష్ట్ర పరిశీలకులు చంద్రు గేయాల రూపంలో పాడుతూ ఉపాధ్యాయులను మరింత ఉత్సాహపరుస్తూ అనేక రకాల విషయాలను క్లుప్తంగా వివరించారు. కోర్స్ డైరెక్టర్ శ్రీనివాసులు మాట్లాడుతూ రెండు రోజుల శిక్షణ కార్యక్రమంలో నేర్చుకున్న విషయాల ఆధారంగా విద్యార్థులకు బోధన చేయాలని ఆయన ఉపాధ్యాయులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్పీ లు కృష్ణమోహన్, కొత్తపల్లి పోషన్న, కొండపర్తి సదయ్య, గుగులోతు రాందేవ్ ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాల్గొనగా, శిక్షణ ద్వారా సాధించవలసిన సామార్థ్యాలు, అభ్యసన ఫలితాలకు సంబంధించిన ప్రతిజ్ఞ చేసి కార్యక్రమం ముగించడం జరిగింది.



## వరద బాధితులకు కాళోజీ వాకర్స్ అసోసియేషన్, విశ్రాంత ఉద్యోగులు వితరణ



ఏటూర్‌నాగారం, ఆగస్టు 03,ప్రభాతవార్త: ఇటీవల వచ్చిన భారీవరదలకు ముంపుకు గురైన భాధిత కుటుంబాల వారికి మహబూబాబాద్‌కు చెందిన కాళోజీ వాకర్స్ అసోసియేషన్ మరియు విశ్రాంత ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో రూ. 2 లక్షల విలువగల వంట పాత్రలు, చీరలు, దుప్పట్లు గురువారం వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో వాకర్స్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు డా. సత్యనారాయణ, నాగయ్య, శ్రీనివాస్, నామిరెడ్డి వెంకట రెడ్డి, పెద్ది వెంకన్న, పట్టాభి లక్ష్మయ్య, విష్ణు వర్ధన్, సుధాకర్, వెంకన్న, మల్లారెడ్డి, శ్రీనివాసరెడ్డి, రాజేశ్వరరావు, మణిరెడ్డి, పరమేశ్వర్, విశ్రాంత ఉద్యోగుల సంఘం నాయకులు రూపిరెడ్డి వెంకటరెడ్డి, మోహన్‌రావు, టిపిటిఎఫ్ మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు ఆర్థిక సాయం అందజేసిన బీజేపీ

**ఏటూర్‌నాగారం, ఆగస్టు 03,ప్రభాతవార్త:** భారీ వర్షాలు, వరదల కారణంగా కొండాయి గ్రామంలో మృతి చెందిన 9 మంది కుటుంబ సభ్యులను మండల కేంద్రంలో పునరావాస కేంద్రంలో ఉంటున్న వారిని బీజేపీ నాయకులు గురువారం పరామర్శించి వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ సందర్భంగా మృతుల కుటుంబాల వారికి ఒక్కొక్కరికి రూ..5 వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. అనంతరం వరద బాధితులకు పండ్లు, బ్రెడ్‌లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బీజేపీ జిల్లా అధ్యక్షులు చింతలపూడి భాస్కర్‌రెడ్డి మాట్లాడుతూ వరద ముంపు గ్రామాల బాధితులకు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మించి ఇవ్వాలని, ఆర్థిక సాయం అందజేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా అసెంబ్లీ కన్వీనర్ సిరి కొండ బలరాం, ఏటూర్‌నాగారం మండల అధ్యక్షులు గండేపల్లి సత్యం, బీజేపీ గిరిజన మోర్చా అధికార ప్రతినిధి తాటి కృష్ణ, భూక్యా రాజు నాయక్, భూక్యా జోహార్, కిషాన్ మోర్చా రాజ్యలక్ష్మి, జాడి రామరాజు నేత, ఓబీసి జిల్లా ఉపాధ్యక్షులు గద్దం సత్యం, యువ మోర్చ మండల అధ్యక్షులు వినుకోల్ల చక్రవర్తి, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## వరద బాధితులకు పోలీసుల అన్నదానం

**వెంకటాపూర్, ఆగస్టు 3, ప్రభాతవార్త :** జిల్లా ఎస్పీ ఆదేశం మేరకు బూర్గుపేట గ్రామంలోని వరద బాధితులకు వెంకటాపూర్ ఎస్సై తాజోద్దీన్ గురువారం అన్నదానం నిర్వహించారు. అలాగే వంట సామాగ్రితో పాటు దుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆపదలో ఉన్నవారికి పోలీసులు అండగా ఉంటారని తెలిపారు. పోలీసులు ప్రజలకు తోబుట్టువులని, అది ప్రజలు గ్రహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బూర్గుపేట గ్రామస్థులు, పోలీసులు తదితరులు పాల్గొన్నారు.



## మండల సమాఖ్య కార్యాలయానికి తాళాలు

### బిల్లుల కోసం పూర్వ పాలకవర్గ సభ్యుల నిరసన



**గూడూరు, ఆగస్టు 3, ప్రభాతవార్త**

సంవత్సరాల తరబడిగా తమ బిల్లు బకాయిల క్లియరెన్స్ జరగడం లేదని ఆరోపిస్తూ గూడూరు ఉదయశ్రీ మండల సమాఖ్య పూర్వ పాలకవర్గ సభ్యులు సమాఖ్య కార్యాలయానికి తాళాలు వేసి నిరసన తెలిపిన సంఘటన గురువారం జరిగింది. ఇరవైయేళ్ల క్రితం మండల సమాఖ్య భవనం, గిడ్డంగి నిర్మాణం పనులు చేపట్టిన బిల్లుల చెల్లింపు వ్యవహారం పెండింగ్‌లో ఉన్న క్రమంలో అధికారులు స్పందించడం లేదంటూ అప్పటి పాలకవర్గ కార్యదర్శి వడ్లకొండ భద్రమ్మ, కోషాధికారి బండ భవానిలు గురువారం సమాఖ్య కార్యాలయానికి చేరుకొని అక్కడున్న అధికారులతో వాగ్వివాదానికి దిగారు. వారిని కార్యాలయం నుండి బయటకు పంపించి కార్యలయ భవనానికి, మీటింగ్ హాల్‌కు తాళాలు వేసారు. తమ వ్యవహారం తేల్చేంతవరకు ఇక్కడి నుండి కదిలేది లేదంటూ కార్యాలయం ముందు బైఠాయించారు. మండల సమాఖ్య ఏర్పడిన తొలినాళ్లలో 2004లో ఎన్నికైన పాలకవర్గ కమిటీకి సమాఖ్య భవన సముదాయ నిర్మాణ పనులను అప్పగించారని, సెర్ప్ నిధులతో పాటు మండల సమాఖ్య నిధులు వెచ్చించి రూ.18 లక్షలతో నిర్మాణాలు పూర్తి చేయడం జరిగిందన్నారు. అయితే నిర్మాణ సమయంలో గిరి ప్రగతి మార్కెటింగ్ జరుగుతున్నందున దానికి సంబంధించిన నిధులు గూడూరు విఓ నుండి రూ. లక్ష, బొద్దుగొండ విఓ నుండి రూ.80వేలు అప్పుగా తీసుకొని నిర్మాణానికి పెట్టడం జరిగిందని, ఆ మొత్తాన్ని భవన నిర్మాణ వ్యయం కింద సర్దుబాటు చేయాల్సి ఉండగా తామే అప్పు తీసుకున్నట్లుగా తమ పేర విఓలలో బకాయిలు పెట్టారని, ఈ డబ్బుల కోసం ఆయా విఓల సభ్యులు తమను నిలదీస్తున్నారని తెలిపారు. ఇంకోవైపు ఐకెపి అధికారులేమో తమ సమస్య గురించి పట్టించుకోవడం లేదని ఆరోపించారు. బకాయి మొత్తాలను సర్దుబాటు కింద చూపాలని ఎన్ని మార్లు సమాఖ్య పాలకవర్గాలు తీర్మానాలు చేసినా అది అమలుకు నోచుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేసారు. కాగా గురువారం పాలకవర్గ నూతన కార్యవర్గ ఎన్నిక ప్రక్రియ ఉండడంతో తమ పరిస్థితిపై నిలదీయడానికి వచ్చినట్లు తెలిపారు. ఇదిలా ఉండగా సమాఖ్య కార్యాలయానికి తాళాలు వేసిన విశయం తెలుసుకున్న తహసిల్దార్ అశోక్‌కుమార్ అక్కడికి చేరుకొని వారితో మాట్లాడారు. సమస్య పరిష్కారం అయ్యే దిశగా చర్యలు చేపడతామని హామీ ఇవ్వడంతో భద్రమ్మ, భవానిలు తమ ఆందోళన విరమించుకొని వెళ్లిపోయారు. ఈ సందర్భంగా ఎపిఎం రవీందర్ మాట్లాడుతూ ఈ సమస్య సిఇఓ స్థాయిలో పరిష్కారం కావాల్సి ఉందని, తమ చేతుల్లో ఏమీ లేదని స్పష్టం చేసారు.

## జీటీఏలో ఉపాధ్యాయుల సభ్యత్వ నమోదు కార్యక్రమం

### జిల్లా అధ్యక్షులు తాళ్లపెల్లి ప్రకాష్‌గౌడ్



**ప్రభాతవార్త- పోచమ్మమైదాన్:**

ప్రభుత్వ ఉపాధ్యాయ అసోసియేషన్ వరంగల్ జిల్లా అధ్యక్షులు తాళ్లపెల్లి ప్రకాష్‌గౌడ్ నేతృత్వంలో కరీమాబాద్ ఉర్సు ప్రాంత పరిధిలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీటీఏలో సభ్యత్వం పొందడం ద్వారా ఉపాధ్యాయులు ఐక్యమత్యం బలపడి తద్వారా ప్రభుత్వ మేనేజ్మెంట్ ఉపాధ్యాయులకు రావలసిన ప్రమోషన్లను వారి హక్కులను గౌరవప్రదంగా సాధించుకునే వీలవుతుందని పేర్కొన్నారు. ముఖ్యంగా ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులందరు జీటీఏ గవర్నమెంట్ టీచర్స్ అసోసియేషన్‌లో తప్పనిసరిగా సభ్యత్వాన్ని పొందాలని ఆయన సూచించారు. ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి వీరాచారి, రాష్ట్ర బాధ్యులు దుర్గం రవి, జిల్లా బాధ్యులు బుచ్చిరెడ్డి, గంగాధర్, కోటేశ్వర్, కిరణ్, నవీన్, రాములు తదితరులు పాల్గొన్నారు.

## కేసిఆర్, ఎమ్మెల్యే అరూరి చిత్ర పటాలకు పాలభిషేకం

**మామునూర్ ఆగష్టు3 ప్రభాతవార్త:**

ఖిలా వరంగల్ మండలం నాయుడు పెట్రోల్ పంపు కూడలిలో ఘనంగా ముఖ్యమంత్రి కేసిఆర్, వర్ధన్నపేట శాసనసభ్యులు వరంగల్ జిల్లా బీ.అర్.ఎస్ అధ్యక్షులు అరూరిల ఫ్లెక్సీ లకు 43వ డివిజన్ అధ్యక్షుబు అక్కపెల్లి స్పందన్ గౌడ్ అధ్వర్యంలో బిఆర్ఎస్ నాయకులు పాలాభిషేకం చేశారు. ఆనంతరం వారు ముట్లడుతూ రైతు బంధు తరహాలో విడతల వారీగా కోనసాగిస్తూ నెల పదిహేను రోజుల్లో 19000 వేల కోట్లు రైతు రుణమాఫీ పూర్తి చేమాలని ముఖ్య మంత్రి కేసిఆర్ ఆదేశంచిన నేపథ్యంలో రైతు పక్షపాతి అయిన ముఖ్యమంత్రి, వర్ధన్నపేట శాసనసభ్యులు వరంగల్ జిల్లా బీ.అర్.అస్ పార్టీ అధ్యక్షులు అరూరి రమేష్ చిత్ర పటాలకు రైతులతో కలిసి పాలాభిషేకం చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఖిలా వరంగల్ పాక్స్ డైరెక్టన్ నోముల షణ్ముఖరెడ్డి, డివిజన్ కార్యదర్శి నోముల హనుమాన్ రెడ్డి, డివిజన్ యూత్ అధ్యక్షులు జన్న భరత్, డివిజన్ ఉపాధ్యక్షులు మైదం బాబు, డివిజన్ మైనార్టీ ప్రధాన కార్యదర్శి షాన్, జిల్లా నాయకులు కలకోట్ల క్రాంతి, నల్లతీగల కోటేశ్వర్, జక్కలొద్ది గ్రామ అధ్యక్షుడు మైదం శేఖర్, నక్కలపల్లి యూత్ అధ్యక్షులు ఉసిల్ల కిరణ్, ఎర్ర మధు, యూత్ నాయకులు ఈదురు అఖిల్, మైదం సురేష్ గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.



## మంత్రితో కలిసి సీఎం కేసిఆర్‌ఖు కృతజ్ఞతలు తెలిపిన ఎమ్మెల్యే నరేందర్



**ప్రభాతవార్త- పోచమ్మమైదాన్:**

తెలంగాణ రాష్ట్రాన్ని దేశానికే ఆదర్శంగా నిలిపి, గుణాత్మక మార్పులతో భవిష్యత్తు ప్రగతి కార్చచరణను అమలు చేస్తున్న ముఖ్యమంత్రి కే.చంద్రశేఖర్‌రావు కృతజ్ఞతలు వెల్లువెత్తాయి. గురువారం ప్రారంభమైన అసెంబ్లీ సమావేశాల సందర్భంగా హాజరైన శాసన సభ్యులు సీఎం కేసిఆర్ ఛాంబర్‌లో కలిసి, రైతు సంక్షేమం, ప్రజా సంక్షేమం దిశగా మరోసారి పలు ప్రగతి నిరర్ణయాలు తీసుకున్నందుకు ధన్యవాదాలు తెలిపారు. ఇటీవల కేబినేట్ తీసుకున్న పలు నిర్ణయాలతో పాటు, రైతు రుణమాఫీ, ఆర్టీసి ప్రభుత్వంలో విలీనం చేసినందుకు గాను మంత్రులు, సమాచార ఎమ్మెల్యేలతో కలిసి కృతజ్ఞతాభివిందనలు తెలిపిన వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్.

## రైతు రుణమాఫీ వేదికలో సంబరాలు



**ఎల్కతుర్తి ఆగష్టు3 ప్రబాతవార్త:**

మండల కేంద్రంలోని బస్టాండ్ కూడలి వద్ద మండల అధ్యక్షులు సమ్మయ్య గౌడ్ ఎంపిపి మేకల స్వప్న కెసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేసి స్వీట్లు పంచి సంబరాలు జరుపుకున్నారు. రైతు వేదిక వద్ద పోరెడ్డి రవీందర్ రెడ్డి సొసైటీ ఆవరణలో శ్రీపతి రవీందర్ గౌడ్ ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ పేదల పక్షపాతి రైతుల కోసం అహర్నిశలు కృషి చేస్తున్నారని రైతాంగం కోసం రైతుబంధు రైతు బీమా రైతు రుణమాఫీ పథకాలు అమలు చేస్తూ రైతులకు బాసటగా నిలుస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి తంగెడ నగేష్ రైల్వే బోర్డు సభ్యులు యేల్లూరి సర్పంచుల ఫోరం అధ్యక్షులు బూరుగుల రామారావు ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు కడారి రాజు సింగిల్ విండో వైస్ చైర్మన్ శేషగిరి మార్కెట్ కమిటీ డైరెక్టర్ తంగెడ మహేందర్ రాష్ట్ర నాయకులు గోల్లే మాహేందర్ మీడియా అధ్యక్షులు గుండేటి సతీష్ పిట్టల మహేందర్ వోడితల యవసేన అధ్యక్షులు చిట్టి గౌడ్ సర్పంచులు ఎంపిటిసిలు మహిళా సర్పంచులు మహిళా ఎంపిటిసిలు వివిధ గ్రామాల గ్రామ శాఖ అధ్యక్షులు డైరెక్టర్లు ప్రజా ప్రతినిధులు మాజీ ప్రతినిధులు తెలంగాణ నాయకులు రైతులు పాల్గొన్నారు.

## కెసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం

**హసన్‌పర్తి ఆగష్టు3 ప్రబాతవార్త:**


తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రైతుల సంక్షేమాన్ని కోరుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ రైతు రుణమాఫీ ప్రకటించి రైతు పక్షపాతిగా మరోసారి నిరూపించుకున్న సందర్భాన్ని పురస్కరించుకోని హసన్‌పర్తి మండల కేంద్రంలోని రైతులు బి.ఆర్.ఎస్ నాయకులు కేసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా బి.ఆర్.ఎస్ 66వ డివిజన్ అధ్యక్షుడు పావుశెట్టి శ్రీధర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో నడుపుతూ సంక్షేమాన్ని సైతం మరువకుండా ఆర్టీసీ కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా ప్రకటించడమే కాకుండా రైతుల కష్టాలను తీర్చడానికి రైతు రుణమాఫీని ప్రకటించిన కేసీఆర్ రైతులకు దేవుడితో సమానమని అన్నారు. రాష్ట్రంలోని రైతులందరూ కేసీఆర్ పక్షాన నిలబడి కొట్లాడుటకు సిద్ధంగా ఉన్నారుని అన్నారు. అదేవిధంగా రానున్న ఎన్నికల్లో మరోసారి కెసిఆర్ విజయంలో తాము కీలకపాత్ర పోషించబోతున్నా మని రైతు దాడి సాంబయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు బండి రజని కుమార్ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు మీసం సురేందర్ రెడ్డి చకిలం రాజేశ్వరరావు లతోపాటు టిఆర్ఎస్ నాయకులు పిట్టల కుమారస్వామి నాగరాజు భగవాన్ రెడ్డి డివిజన్ రైతులు పాల్గోన్నారు.



## స్వర్ణనంది అవార్డు అందుకున్న రాజ్‌కుమార్ శాస్త్రి

**ప్రభాతవార్త, జఫర్‌గడ్:**

ఓబులాపూర్ గ్రామానికి చెందిన రాజ్‌కుమార్ శాస్త్రి వాస్తు జ్యోతిష్య పురోహితరత్న స్వర్ణనంది అవార్డు పంచాయితిరాజ్‌శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు చేతుల మీదుగా అందుకున్నారు. మండలంలోని ఓబులా పురం రామానుజన్ బ్రహ్మశ్రీ నంచర్ల రాజ్‌కుమార్ శాస్త్రి తెలంగాణ రాష్ట్ర బాషా సాంస్కృతిక శాఖ వారి సౌజన్యంతో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ ఉత్సవాలలో భాగంగా రవీంధ్ర భారతిలో నిర్వహించిన వాస్తు జ్యోతిష్య పురోహిత రత్న స్వర్ణ నంది అవార్డులని బహుమతి ప్రధానం చేయడం జరిగింది.



# నా ఇంటిని నాకు ఇప్పించండి

## కోడలుతో ప్రాణ భయంగా ఉంది

## ఇంటిని లాక్కుని రోడ్డున పడేసింది

## పోలీసులను ఆశ్రయించిన బాధితురాలు

**వరంగల్ క్రైం ఆగష్టు3 ప్రభాతవార్త:**
కన్నకోడుకు కాలం చెల్లడంతో ఓ కోడలు తల్లిలా చూసుకోవాల్సిన అత్తను ఓ ఇంటి కోడలు ఇంట్లోంచి గెంటేసిన ఘటన ఏనుమాముల పోలీస్ స్టేషన్ పరిదిలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెల్లితే ఏనుమాముల గ్రామంలో బ్రాహ్మణ కులానికి చెందిన దామెర లక్ష్మి(75) కూలిపని, బీడీల పని చేసుకుంటూ తన కొడుకును ప్రభుత్వ టీచర్‌ను చేసింది. వివాహం అనంతరం కొడుకు కోడలు పట్టించుకోక పోతే చేతిలో ఉన్న బంగారం వెండి విక్రయించి తనకు ఉన్న సుమారు వంద గజాల స్థలంలో రేకుల షెడ్డు వేసుకుని 11సంవత్సరాలుగా జీవనం కోనసాగిస్తుంది. దురదృష్టావత్తు 2018లో తన కుమారుడు అనారోగ్యంతో మరణించగా తన కోడలు ప్రభుత్వ టీచర్ నాగవెల్లి పద్మ రెండురోజుల క్రితం వచ్చి తనపై దౌర్జన్యంతో ఇంట్లోంచి వెల్లగొట్టి తాళ వేసుకుందని కన్నీరు పర్యంతం అయ్యింది. వర్షాకాలం దృష్ట్యా గత రెండు రోజులుగా చుట్టు ప్రక్కల వారు ఆశ్రయం ఇచ్చి బుక్కెడు అన్నం పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తోంది. నా ఆలన పాలన చూడడంపోయి నా ఇంటిని లాక్కోవడం భాదాకరంగా ఉందని కన్నకొడుకు ప్రభుత్వ ఉద్యోగి కావడంతో పెన్షన్ కూడా రావడం లేదని ఏం చేయాలో అర్థంకావడం లేదని చెబుతోంది. దయచేసి వాచారణ జరిపి తన ఇంటిని తనకు ఇప్పించి ప్రభుత్వం ద్వారా సహాయం అందించాలని పోలీసులను సంభందిత ప్రభుత్వ అధికారులను వేడుకుంటుంది.






# గ్రేటర్ అభివృద్ధిపై నిర్లక్ష్యం తగదు

## నాళాల నిర్మాణం జాప్యంతోనే నగరం మునిగింది

## కేంద్రం నిధులు విడుదల చేసినా ఆలశ్యమేల

## కార్పోరేషన్ పాలక వర్గం తప్పిదంతోను ప్రజలకు తిప్పలు

## బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుసుమ సతీష్ బాబు



**వరంగల్ ఆగష్టు3 ప్రబాతవార్త:**
గ్రేటర్ వరంగల్ కార్పోరేషన్ అధికారులు పాలక వర్గం నిర్లక్ష్యంతోనే ఇటీవల కురిసని వర్షాలకు వరంగల్ మహానగరం జలమయం అయ్యిందిని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, వరంగల్ తూర్పు కాంటెస్టెడ్ ఎమ్మెల్యే కుసుమ సతీష్ బాబు అన్నారు. గురువారం వరంగల్ ఉర్సు గుట్ట, భట్టుపల్లి హంటర్ రోడ్డు ప్రాంతాల్లో వరదలతో నగరం నీటమునిగిన కారణాలపై కుదించుకు పోయిన నాళాలపై స్థానిక నాయకులతో కలిసి పర్యటించారు. ఈ సంధర్భంగా కుసుమ సతీష్ బాబు మాట్లాడుతూ వర్షాల రీత్యా నగరంలోని రోడ్లు నాళాలు ధ్వంశం అయ్యాయని ఆలశ్యంగా చేపడుతున్న అభివృద్ధి పనులు ఆలశ్యం కావడం ఒక కారణం అయితే నాళాలు అంతర్గత రోడ్లు కబ్జాలకు గురి కావడం మరో కారణం అన్నారు.

**తక్షణ చర్యలు చేపట్టాలి:**
ఇప్పటికే నగరం నీటమునిగి వారంరోజులు గడుస్తున్నా కార్పోరేషన్ అదికారులకు పాలక వర్గానికి చీమ కుట్టినట్లు కావడం లేదని అందుకే నీట మునిగిన కాలనీలు ఇంకా వరద బురదతో ఉన్నాయని అన్నారు. వాహనాలకు రాకపోకల్లో ప్రమాదాలు జరిగే ప్రమాదం జరిగే అవకాశం ఉందని తక్షణ చర్యలు చేపట్టాలని ప్రబుత్వాన్ని డిమాండ్ చేశారు. ఫోటోలకు ఫోజులు ఇవ్వడం కాదని విపత్తులు సంభవించినప్పుడు ప్రజలతో ఉంటూ సహాయక చర్యలు తీసుకోవాలని నిత్యవసర సరుకులు కాకుండా శాశ్వత పరిష్కారానికి ప్రణాళికలు చేయాలని అన్నారు. అధికారం శాశ్వతం కాదని ఎన్నికల ముందే ప్రజలను మాయమాటలతో ఉన్నది లేనట్లు లేనిది ఉన్నట్టు చూపించడం సరైన పద్దతి కాదని అన్నారు.

**3800 కోట్ల అభివృద్ధి ఎక్కడా:**
వరంగల్ తూర్పులో 3800 కోట్లతో అభివృద్ధి చేశామని గొప్పలు చెప్పుకునే ఎమ్మెల్యే అభివృద్ధి అంటే నగరాన్ని నీట ముంచడమా అని ప్రశ్నించారు. నువ్వు వేయించిన రోడ్లు ఏవి నిర్మించిన నాళాలు ఏవి నీ అభివృద్ధి ఏదో వరంగల్ తూర్పు ప్రజలకు సమాదానం చెప్పాలని అన్నారు. నగరంలో చితికి పోని రోడ్డు కూలిపోని నాళా ఏక్కడైనా ఉందాఅని వారం దాటినా ఇంక నగరం జలమయంలో ఉందని మళ్లీ వర్షం పడితే తమ పరిస్థితి ఏంటని నీట మునిగిన నగర వాసులు ఆపోహ పోతున్నారని అన్నారు. ఇప్పటికే కొన్నికాలనీల ప్రజలు ధాన్యం వస్తువులు బట్టలు సర్వం వర్షంలో కోల్పోయామని ఆపన్న హస్తం కోసం ఎదురు చూస్తున్నారని అన్నారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుని స్వల్పంగా అధికంగా కోల్పోయిన కాలనీల కుటుంబాలను గర్తించి నష్ట పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. లేకుంటే భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు చేపట్టాల్సి వస్తుందని హెచ్చరించారు.

# సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిశేకం



**నడికూడ, ప్రభాతవార్త:**
సీఎం కేసీఆర్ రైతు రుణ మాఫీ చేస్తున్న సందర్బంగా నడికూడ మండలంలోని పుల్లిగిల్ల గ్రామంలో సీఎం కేసీఆర్ చిత్ర పటానికి పాలాభిశేకం చేశారు. బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రసిడెంట్ పిలుపు మేరకు ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ఆదేశాల మేరకు గ్రామంలో గ్రామ రైతు కోఆర్డినేటర్ నల్ల రాజిరెడ్డి, నడికూడ మండల రైతు సమన్వయ సమితి మెంబర్ రాసమల్ల మల్లికార్జునల ఆద్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో స్థానిక గ్రామ సర్పంచ్ పాలకుర్తి సదానందం, జిల్లా రైతు బందు అద్యక్షుడు బొల్లె బిక్షపతి హాజరయి సీఎం కేసీఆర్ చిత్ర పటానికి పాలాభిశేకం చేశారు. రైతుల సంక్షేమం కోసం సీఎం కేసీఆర్ అనేక పథకాలు అమలు చేస్తున్నారని ఇపుడు రైతుల కోసం ఏకకాలంగా లక్ష రూపాయలు రైతు రుణమాఫీ చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామ కమిటి అద్యక్షుడు ఇనుగాల ఐలయ్య, ప్రదానకార్యదర్శి అల్లె మహేందర్, బీఆర్ఎస్ గ్రామ నాయకులు, కార్యకర్తలు, రైతులు పాల్గొని సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిశేకం చేశారు.

# పోలింగ్ కేంద్రాల్లో మౌలిక వసతులు కల్పన తప్పనిసరి

## ఈఆర్‌వో బల్దియా కమీషనర్ షేక్ రిజ్వాన్‌బాషా

## వరంగల్ తూర్పులో పలు పోలింగ్ కేంద్రాల పరిశీలన





**ప్రభాతవార్త- పోచమ్మమైదాన్:**
నగరంలోని పోలింగ్ కేంద్రాల్లో మౌలిక వసతులు కల్పించాలని ఈఆర్‌వో బల్దియా కమీషనర్ షేక్ రిజ్వాన్‌బాషా పేర్కొన్నారు. పోలింగ్ కేంద్రాల రేషనలైజేషన్‌లో భాగంగా వరంగల్ తూర్పు నియోజకవర్గ పరిధిలోని 1400 ఓట్ల పైచిలుకు గల పోలింగ్ కేంద్రాలైన సీకేఎం కళాశాల, నెహ్రూ మెమోరియల్ ప్రభుత్వ పాఠశాల, దేశాయ్‌పేట, ప్రభుత్వ పాఠశాల ఎల్‌బి నగర్‌లోని మౌలాలి ప్రభుత్వ పాఠశాల సాధన స్కూల్స్ ఆర్చిడ్ పాఠశాల పోలింగ్ కేంద్రాలను ఈఆర్‌వోతో కలసి బల్దియా కమీషనర్ గురువారం క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలింగ్ కేంద్రాల్లో కనీస వసతులైన మంచినీరు, దివ్యాంగుల కోసం ర్యాంప్ ఏర్పాటు, లైటింగ్ వంటి సౌకర్యాలు తప్పక ఉండాలని, ఎన్నికల సంఘం సూచన మేరకు 14000 కంటే ఎక్కువగా ఓటర్లు ఉన్న కేంద్రాలకు అదనంగా గుర్తించిన పోలింగ్ కేంద్రాలలో పరిశీలించిన ఆయన మౌళిక సదుపాయాలు కల్పించి సిద్దంగా ఉంచుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ కావటి కవిత, తహసీల్దార్ ఫణీకుమార్, సీకేఎం కళాశాల ప్రిన్సిపాల్ శశిధర్‌రావు, ఎన్నికల డీటీ రవి, పాల్గొన్నారు.

# వరద బాధితులకు కాంగ్రెస్ శ్రేణుల సహాయం

**వరంగల్ ఆగష్టు3 ప్రభాతవార్త:**
వర్షానికి నష్టపోయన బాదితులకు వరంగల్ జిల్లా కాంగ్రెస్ నాయకులు బత్తుల కుమార్ మిత్రబృందం ఆద్వర్యంలో మాజీ మత్రి కొండా సురేఖ మురళీధర్ రావు మాజీ ఎమ్మెల్సీ ఆధేశాల మేరకు నిత్యవసర వస్తువులు అందజేశారు. ఈ సంధర్బంగా వారు మాట్లాడుతూ వరంగల్ నగరంలో కురిసిన బారీ వర్షాల వలన పూర్తిగా మునిగిపోయిన బిఆర్ నగర్, రాజీవ్ నగర్, రాజీవ్ గృహకల్ప కాలనీ ముంపుకి గురైన కుటుంబాలకు నిత్యవసర వస్తువులు అందజేశాం. ప్రకృతి ప్రళయ ప్రభావం వలన ఉమ్మడి వరంగల్ జిల్లా లోని ప్రజలు అతలాకుతలమై తల్లడిల్లుతున్నారు. ఇల్లు కూలి పోయి, బియ్యం, బట్టలు, ఫ్రిడ్జ్ గ్యాస్ పోయ్యిలు, విలువైన సామాగ్రిని కోల్పోయి లక్షల్లో నష్టం వాటిల్లి నిర్వాసితులై ప్రజలు బిక్కుబిక్కు మని ప్రభుత్వ సహాయం కోసం ఎదురు చూస్తున్నారు. వర్ష ప్రభావం వలన నష్ట పోయిన ప్రతి కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం 30 వేల రూపాయల చొప్పున తక్షణ సహాయం అందించాలని, కూలిపోయిన ఇళ్ల స్థలంలో ప్రభుత్వం డబుబల్ బెడ్ రూమ్ కట్టించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. విపత్కర పరిస్థితులు ఎదుర్కోనేందుకు శాశ్వత పరిష్కారం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో అందుగుల శ్రీనివాస్, చెన్నూరి రవిందర్, బండి రాజమణి, సాంబరాజు సతీష్, అందుగుల మధు, వేల్పుల కిరణ్, అంజయ్య, ఐలయ్య, తిరుపతి, వంశీ, రేతు జింబావ్వే, చిలుక సూరమ్మ, ఎండి నజీర్, కాకర్ల యాదగిరి, బండారి మధుకర్ తదితరులు పాల్గొన్నారు.



# తల్లిపాల వారోత్సవాల్లో పాల్గొన్న కార్పొరేట్



**ప్రభాతవార్త- పోచమ్మమైదన్:**
వరంగల్ నగరం 22వ డివిజన్‌లో అంగన్వాడీ సెంటర్‌లో గురువారం తల్లిపాల వారోత్సవాలు ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక కార్పొరేటర్ బస్వరాజు కుమారస్వామి హాజరయ్యారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ గర్భిణీలు, బాలింతలకు ముర్రుపాలు, తల్లిపాల ప్రాధాన్యత గురించి వివరిస్తూ వ్యక్తిగత పరిశుభ్రతపై కూడా అవగాహన కల్పించి ముఖ్యంగా చిన్న పిల్లలకు ఆరు నెలల వయస్సు వరకు తప్పనిసరిగా తల్లి పాలు పట్టించాలని గర్భిణీ స్త్రీల, పిల్లలకు పౌష్టికాహారం ఆవశ్యత గురించి వారికి వివరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ అరుణ, ఆయాలు , బాలింతలు, గర్భిణీలు, పిల్లలు పాల్గొన్నారు.

జనగామ వార్త



# నులి పురుగుల నివారణకు పరిశుభ్రత పాటించాలి

## జిల్లా కలెక్టర్ సీహెచ్ శివలింగయ్య



ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ:
నులి పురుగుల నివారణకు ప్రతి ఒక్కరు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని జిల్లా కలెక్టర్ సీహెచ్ శివలింగయ్య అన్నారు. గురువారం పట్టణంలోని ధర్మకంచలోగల జిల్లా పరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు నులిపురుగు నివారణ మందు పంపిణి కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ హాజరై మాట్లాడుతూ నులి పురుగు నివారణకు కృషి చేయాలని అందుకు వ్యక్తిగత పరిశుభ్రత ముఖ్యమన్నారు. ఇపుడు మాత్రలు వేసుకోని వారికి మళ్లీ పదవ తేదీన ఇవ్వడం జరుగుతుందన్నారు. జిల్లా, డివిజన్, మండల, గ్రామ స్థాయిలో ప్రజాప్రతినిధులను, సంబంధిత శాఖల అధికారులను, తదితరులను భాగస్వాములను చేస్తూ కార్యక్రమాలను నిర్వహించాలని ఆయన తెలిపారు. ఖాళీ కడుపుతో ఉన్న వారికి మాత్రలు ఇవ్వకూడదని, పాఠశాలలు, కాలేజీలలోని పిల్లలకు సంబంధిత ఉపాధ్యాయునీ, ఉపాధ్యాయులు మాత్రలు మింగించాలని, అంగన్వాడి కేంద్రంలో పిల్లలకు అంగన్వాడి టీచర్ మాత్రలు మింగించాలన్నారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ప్రశాంత్, జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారులు డాక్టర్ భాస్కర్, రవీందర్ గౌడ్, శ్రీతేజ, జైపాల్‌రెడ్డి, రెహమాన్, ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ నులిపురుగుల దినోత్సవం

ప్రభాతవార్త, ఆగస్టు 03, కొడకండ్ల :



మండల కేంద్రంలోని టీఆర్‌జేసీ కాలనీలోని ప్రాథమిక పాఠశాలల్లో జాతీయ నులి పురుగుల నిర్మూలన దినోత్సవ సందర్భంగా గురువారం పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు ఆల్బెండజోల్ టాబ్లెట్‌లను పంపిణి చేశారు. ఈ సందర్భంగా టీఆర్‌జేసీ ప్రిన్సిపల్ తమ్మి దిలీప్, ప్రధానోపాధ్యాయులు దోర్నం ప్రభాకర్‌లు మాట్లాడుతూ నులిపురుగులు ఉన్న పిల్లలు పోషకాహార లోపం, రక్తహీనతలతో ఎపుడు అలసటగా ఉంటారని, శారీరక పెరుగుదల, మానసిక అభివద్ధిలో మందకొడిగా ఉంటారన్నారు. పిల్లలకు నులిపురుగులు రాకుండా ఉండాలంటే చేతులు శుభ్రంగా కడుక్కోవాలని, బహిరంగ ప్రదేశాలలో మలవిసర్జన చేయకూడదని, పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ హరి కృష్ణ, డాక్టర్ వర్షిణి, హెల్త్ అసిస్టెంట్ రమేష్ బాబు, ఉపాధ్యాయులు కుసుమ రాజు, ఆశా వర్కర్స్,వైద్య సిబ్బంది, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్‌స్టేషన్‌ను సందర్శించిన ఏసీపీ సురేష్

ప్రభాతవార్త, ఆగస్టు 03, పాలకుర్తి :




మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌ను వర్ధన్నపేట నూతన ఏసీపీ వి సురేష్ గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా పాలకుర్తి సీఐ విశ్వేశ్వర్, పాలకుర్తి, కొడకండ్ల ఎస్ఐలు తాళ్ల శ్రీకాంత్, శ్రవణ్‌కుమార్, ఎంపీపీ నల్ల నాగిరెడ్డి, సర్పంచ్ వి యాకాంతరావు, వెంకటయ్యలు ఏసీపీ సురేష్‌ను సన్మానించారు.

## రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీలకు 30 మంది ఎంపిక

ప్రభాతవార్త, ఆగస్టు 03, జనగామ :
రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు జనగామ జిల్లా నుండి 30 మంది క్రీడాకారులు ఎంపికయ్యారని జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు పెద్ది వెంకట నారాయణ గౌడ్, గంగిశెట్టి మనోజ్ కుమార్‌లు తెలిపారు. జిల్లా కేంద్రంలోని మినీ స్టేడియం అథ్లెటిక్స్ ఎంపికలు జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరుగగా ఈ ఎంపికలలో 14, 16, 18, 20, 20 సంవత్సరాల పైబడిన బాలబాలికలకు జావెలిన్ త్రో, 100 మీటర్ల , 400 మీటర్ల పరుగు పోటీలలో ఎంపికలు జరిగాయి. అనంతరం వారు మాట్లాడుతూ ఈ పోటీలకు ఎంపికైన వారు ఈనెల 7వ తేదీన హన్మకొండలోని జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియంలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొంటారని తెలిపారు. విజయం సాధించిన వారికి మంచి బహుమతులు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ కోశాధికారి ఆవుల అశోక్, జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ కార్యదర్శి హన్మంతరావు, వ్యాయామ విద్య ఉపాధ్యాయులు శ్రీనివాస్, రంజిత్, రవీంద్ర ప్రసాద్, అశోక్, శ్రీదేవి, సురేష్, వినోద్, విజయభాస్కర్, రాజు, తదితరులు పాల్గొన్నారు.



## రైతుల సంక్షేమం కోసం కృషి చేస్తున్న సీఎం కేసీఆర్

ప్రభాతవార్త, ఆగస్టు 03, పాలకుర్తి :
రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ రైతుల సంక్షేమం కోసం కృషి చేస్తున్నారని ఎంపీపీ నల్ల నాగిరెడ్డి, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు పి నవీన్‌లు అన్నారు. రైతులకు రుణమాఫి చేసేందుకు సీఎం కేసీఆర్ నిధులు మంజూరు చేస్తామని ప్రకటించడంతో బుధవారం మండల కేంద్రంలోని రాజీవ్‌చౌరస్తాలో సీఎం కేసీఆర్, పంచాయితిరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావుల చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రైతాంగ సంక్షేమం, వ్యవసాయాభివృద్దే ప్రభుత్వ ప్రధాన లక్ష్యంగా గత ఎన్నికల సమయంలో పంట రుణాలను మాఫీ చేస్తానని సీఎం ఇచ్చిన మాట ప్రకారం ఇప్పటికే రెండు విడుతలుగా మాఫీ చేశారన్నారు. తాజాగా రూ.1లక్షలోపు రుణ మాఫీ చేయాలని రూ.19వేల కోట్లు విడుదల చేసి 30లక్షల రైతు కుటుంబాలకు రుణమాఫీ చేస్తామని ప్రకటించడం హర్షనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచ్‌లు వి యాకాంతరావు, భాస్కర్ రెడ్డి, యాకయ్య, డి బాలు నాయక్, వాలు నాయక్, పాలకుర్తి గ్రామ రైతు కో ఆర్డినేటర్ కత్తుల యాకయ్య, నాయకులు కటారి పాపారావు, వెంకటేష్, రాఘవరావు, సోమయ్య, నాగన్న, కిరణ్, సారంగపాణి, దిండిగాల వెంకన్న, ఎండీ సలాం, సాయి, తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలల్లో మౌళిక వసతులు కల్పించడం హర్షనీయం

ప్రభాతవార్త, ఆగస్టు 03, జనగామ :



ప్రభుత్వం మన ఊరు మన బడి పథకం ద్వారా పాఠశాలల్లో మౌళిక వసతులు కల్పించడం హర్షనీయమని, మరింత అంకితభావంతో పనిచేసి మెరుగైన ఫలితాలు వచ్చేలా కృషి చేయాలని పీఆర్‌టీయూటీఎస్ జిల్లా అధ్యక్షుడు కొల్ల మహిపాల్‌రెడ్డి అన్నారు. గురువారం పీఆర్‌టీయూటీఎస్ మండల అధ్యక్షుడు బొగ్గారపు శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన సభ్యత్వ నమోదు కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మహిపాల్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి నూకల ఎల్లారెడ్డిలు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కస్తూర్బా బాలికల పాఠశాలల్లో, అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాలల్లో పనిచేస్తున్న బోధన, బోధనేతర సిబ్బందికి కనీస వేతనం ఇవ్వాలని, 1వ తేదీన జీతాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి ఎండీ జలీల్, రాష్ట్ర బాధ్యులు నర్సింహారెడ్డి, గోపాలకృష్ణ, నర్సిరెడ్డి, ఆంజనేయులు, నరేందర్, అంజిరెడ్డి, యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

## బచ్చన్నపేట నూతన తహాశిల్దార్‌గా విశాలాక్షి

ప్రభాతవార్త, ఆగస్టు 03, బచ్చన్నపేట:



మండల నూతన తహాశిల్దార్‌గా సీహెచ్ విశాలాక్షి గురువారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో బచ్చన్నపేటలో పనిచేసిన గంగాభవాని బదిలీపై వెళ్లగా నల్గొండ జిల్లా చింతపల్లి మండలంలో పనిచేసిన విశాలాక్షి బదిలీపై బచ్చన్నపేటకు వచ్చారు. అనంతరం ఆమె విలేకరులతో మాట్లాడుతూ మండల పరిధిలో ఉన్నటువంటి సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తానన్నారు.

## మద్యం దుకాణాలకు లక్కీడ్రా తీసిన జిల్లా కలెక్టర్

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ:



2023-24 సంవత్సరానికి గాను నూతన మద్యం దుకాణాల కెటాయింపు కోసం రిజర్వేషన్లను ఖరారు చేయడానికి ఆబ్కారి శాఖ ఆద్వర్యంలో గురువారం జిల్లా కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ సీహెచ్ శివలింగయ్య లక్కీ డ్రా చేపట్టారు. జిల్లాలో 47 మద్యం షాపులకు గాను 19 మద్యం దుకాణాల రిజర్వేషన్లను ఖరారు చేశారు. ఇందులో గౌడ కులానికి 15శాతం (13), ఎస్సీలకు 10శాతం (5), ఎస్టీలకు 5శాతం (1) మద్యం దుకాణాలకు లక్కీ డ్రా ద్వారా ఎంపిక చేశారు. 70 శాతం (28) మద్యం దుకాణాలకు జనరల్ కింద కెటాయించారు. లక్కీ డ్రా ద్వారా మద్యం దుకాణాల కెటాయింపులు ఈ విధంగా జరిగాయి. గౌడ కులస్థులకు 6, 8, 12, 13, 16, 18, 29, 31, 32, 34, 36, 45, 47 దుకాణాలు కాగా, ఎస్సీలకు 17, 28, 37, 42, 46 దుకాణాలు కెటాయించగా, ఎస్టీలకు 20 నెంబర్ దుకాణాలు కెటాయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ఎక్సైజ్ అధికారి కృష్ణప్రియ, ఎస్సీ, ఎస్టీ, బీసీ సంక్షేమ అధికారులు కొర్నేలియేస్, రవీందర్, తదితరులు పాల్గొన్నారు.

## రుణమాఫీతో రైతుల ముఖాలలో ఆనందోత్సవం

ప్రభాతవార్త, ఆగస్టు 03, స్టేషన్‌ఘనపూర్:
సీఎం కేసీఆర్ చేసిన రైతు రుణమాఫీతో రైతుల ముఖాలలో ఆనందం చూస్తున్నామని జిల్లా స్టాండింగ్ కమిటి చైర్మన్ మారపాక రవి, మాచర్ల గణేష్‌లు అన్నారు. సీఎం కేసీఆర్ రైతు రుణమాఫీ చేసినందుకుగాను బీఆర్ఎస్ మండల పార్టి అధ్యక్షుడు మాచర్ల గణేష్ అధ్యక్షతన స్థానిక గ్రామ పంచాయితి కార్యాలయం వద్ద సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేసి స్వీట్లు పంపిణి చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతును రాజును చేసిన రైతు పక్షపాతి సీఎం కేసీఆర్ అన్నారు. రైతు రుణమాఫీ కోసం కేసీఆర్ ప్రభుత్వం రూ.27,718 కోట్లు ఖర్చు చేసిందని మరో రూ.19వేల కోట్ల రుణాలను మాఫీ చేయనుందన్నారు. రుణమాఫీ చేయడంతో అన్ని గ్రామాలలో రైతులు సంబరాలు చేసుకుంటున్నారన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తాటికొండ సురేష్ కుమార్, మార్కెట్ వైస్ చైర్మన్ చల్ల చందర్‌రెడ్డి, పీఏసీఎస్ డైరక్టర్ తోట సత్యం, ఎంపీటీసీలు గన్ను నరసింహులు, గుర్రం రాజు, ఉప సర్పంచ్ నీల ఐలయ్య, టౌన్ అధ్యక్షులు రాజు, నాయకులు బాబు, మల్లేశం, శంకర్, అశోక్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా అధిక శ్రావణమాస పూజలు

*ప్రభాతవార్త, ఆగస్టు 03, జనగామ కల్చరల్:*



అధిక శ్రావణ మాసం సందర్భంగా జిల్లా కేంద్రంలోని గుండ్లగడ్డ శ్రీ ఉమామహేశ్వర దేవాలయంలో గురువారం నాడు మహాగౌరి అష్టోత్తర శతనామవళి పూజలను ఘనంగా నిర్వహించారు. అర్చకుడు మిర్యాల రాజేష్ భార్గవ ఆధ్వర్యంలో మొదటగా గణపతి పూజ, పార్వతి పరమేశ్వరుల పూజలు నిర్వహించగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం భక్తులు సాముహికంగా విష్ణు సహస్రనామావళి, లలితా సహస్ర పారాయణాలను పఠించారు. అధిక శ్రావణమాసం అనగా పురుషోత్తమాసమని భక్తులు పిలుస్తారు. ఈ మాసంలో అమ్మవారికి అలాగే అయ్యగారికి పురుషోత్తమాసం సందర్భంగా రకానికి 33 చొప్పున 33 వస్తువులను ఇవ్వడం అనేది ఆనవాయితీ. ఇది చాలా పుణ్యమని భక్తులు భావిస్తారు. దేవాలయ కార్యవర్గ సభ్యుడు శ్రీకాంత్, భక్తులు వనజారెడ్డి, రజిత, పారిజాత, స్వర్ణ, పూజిత, శ్రీకాంత్, తదితులు పాల్గొన్నారు.

## పంచాయతి కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి

*ప్రభాతవార్త, ఆగస్టు 03, రఘునాథపల్లి :*



పంచాయతి కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని ఎంఆర్‌పీఎస్ మండల ఇంచార్జి దర్శనాల రవి మాదిగ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ముందు ఉమ్మగోని రాజేష్ ఆధ్వర్యంలో 39వ రోజు నిరవధిక సమ్మెను కొనసాగించడం జరిగింది. సమ్మెకు మద్దతుగా ఎంఆర్‌పీఎస్ నాయకులు తహాశిల్దార్ ఆఫీస్‌ను ముట్టడిచేసి తహాశిల్దార్‌కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పంచాయితి కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, మరణించిన కార్మికులకు రూ.10లక్షల ఎక్స్‌గ్రేసియా చెల్లించాలని, ఇతర సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు కె కుమార్, జిల్లా నాయకులు మచ్చ అబ్బయ్య, శ్రీనివాస్‌గౌడ్, వీర నాయక్, ఎల్లయ్య, నాగేష్, శ్రీనివాస్, రాజు, తదితరులు పాల్గొన్నారు.

## జీపీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

*ప్రభాతవార్త, ఆగస్టు 03, స్టేషన్‌ఘనపూర్ :*

జీపీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు పోగుల సారంగపాణి అన్నారు. గురువారం డివిజన్ కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం వద్ద గ్రామ పంచాయితి ఉద్యోగ కార్మికులు చేపట్టిన నిరవధిక సమ్మె 29వ రోజుకు చేరుకోగా సారంగపాణి సమ్మెకు సంఘీభావం తెలిపి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి వారి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జేఏసీ మండల అధ్యక్షులు కందాలోజు రాజు చారి, కార్యదర్శి రావుల జగన్నాథం, బండ బాలనర్సు, ఇస్లావత్ రాజశేఖర్,సూత్రపు కుమార్, కుంభం రాజు, ఎడ్ల రాజు, బోసు రాజు, కొత్తపల్లి కుమార్, వెంకన్న, చిక్కుడు నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.





## మాతృబాషపై విద్యార్థులకు పట్టు పెరిగేలా కృషి చేయాలి

*ప్రభాతవార్త, ఆగస్టు 03, జఫర్‌గడ్:*

విద్యార్థులకు ప్రాథమిక తరగతులకు మాతృభాషపై పట్టు పెరిగేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని మండల నోడల్ అధికారి ఎండీ పర్వేజ్ పిలుపునిచ్చారు. గురువారం మండల కేంద్రంలోని స్థానిక హైస్కూల్‌లో జరిగిన తెలుగు సబ్జెక్ట్ శిక్షణ కార్యక్రమం ముగింపు సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ తెలుగులో విద్యార్థులు చదవడం, రాయడం వంటి అంశాలపై విద్యార్థులు పట్టు సాధించేలా ఉపాధ్యాయులు అంకితభావంతో కృషి చేయాలన్నారు. ఈ శిక్షణలో ఉపాధ్యాయులు నేర్చుకున్న, ఆకలింపు చేసుకున్న అంశాలను తరగతి గదిలో అమలుచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కోర్సు డైరక్టర్, తిమ్మంపేట హెచ్ఎం శోభారాణి, జఫర్‌గడ్ కాంప్లెక్స్ హెచ్ఎం గణేష్‌రెడ్డి, జిల్లా పరిశీలకులు శంకర లింగం, రిసోర్స్ పర్సన్స్ కుందూరు సుధాకర్, దయాసాగర్, పిట్టల మహేందర్, బోగెల్లి మధుకర్, మండల స్థాయి ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సైకిల్ యాత్రికుడు రాజుకు ఘనసన్మానం

*ప్రభాతవార్త, ఆగస్టు 03, జనగామ:*



గత నెల 13న రిటైర్డ్ కల్నల్ మాచర్ల బిక్షపతి జెండా ఊపి ప్రారంభించిన సైకిల్ యాత్ర 2వేలకుపైగా పూర్తిచేసి అనేక రాష్ట్రాలు దాటుకుంటూ ఆగష్టు 30న పగిడిపల్లి రాజు కేదార్నాథ్ చేరుకున్నారు. అనంతరం ఆయన కేదార్నాథ్ టెంపుల్ దర్శనం చేసుకుని రాజు డిల్లీకి వచ్చి రైలు ద్వారా వరంగల్ చేరుకున్నారు. జనగామకు చేరుకున్న ఆయనకు యువజన సంఘాలు ఘన స్వాగతం పలికాయి. జనగామ డీసీపీ, కల్నల్ బిక్షపతిలు, జిల్లా పూసల సంఘం ఆద్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పలు సంఘాల నాయకులు సత్యం, బాల నారాయణ, చంద్రమౌళి, శ్రీనివాస్, భానుచందర్, రాములు, తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి దివ్యాంగుల చేయూత

*ప్రభాతవార్త, ఆగస్టు 03,పాలకుర్తి:*

మండలంలోని మల్లంపల్లి గ్రామానికి చెందిన కొండయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో గురువారం టీఆర్‌వీఎస్ దయన్న దివ్యాంగుల సేవా సమితి ఆధ్వర్యంలో ఆ కుటుంబానికి 25 కేజీల బియ్యం నిత్యావసర సరుకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు రావుల సత్యనారాయణ, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి మంద ఎల్లయ్య, జిల్లా ఉపాధ్యక్షుడు దిండిగాల వెంకన్న, మండల శాఖ అధ్యక్షుడు మద్దికుంట్ల స్వామి, రాజు, మధు, శ్రీనివాస్, తిరుమల్, తదితరులు పాల్గొన్నారు.

## రైతులను రాజును చేయడమే సీఎం కేసీఆర్ లక్ష్యం

*ప్రభాతవార్త, ఆగస్టు 03, రఘునాథపల్లి:*



రైతులను రాజును చేయడమే సీఎం కేసీఆర్ లక్ష్యమని జిల్లా జెడ్పీటీసీల ఫోరం అధ్యక్షులు బొల్లం అజయ్ కుమార్, మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ ముసిపట్ల విజయ్‌లు అన్నారు. రైతులకు రుణమాఫీ చేసినందుకు సీఎం కేసీఆర్ నిధులు మంజూరు చేస్తామని ప్రకటించడంతో గురువారం మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం ముందు సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతును రాజుగా చేసేందుకు సీఎం కేసీఆర్ అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలుచేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు బానోతు వెంకట్ నాయక్, ధరావత్ రమేష్, మార్కెట్ కమిటి డైరక్టర్ శివరాత్రి రాజు, తిప్పారపు రమ్య, మడ్లపల్లి సునీత, బాలరాజు, హరీష్, మధు, తదితరులు పాల్గొన్నారు.

## పాలకుర్తి వార్త

## ఆరోగ్యమే మహాభాగ్యం

*ప్రభాతవార్త, ఆగస్టు 03, జనగామ :*



ఆరోగ్యమే మహాభాగ్యం అనే సూత్రం విద్యార్థులు తప్పకుండా పాటించాలని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల కో ఎడ్యుకేషన్ ఇంచార్జి ప్రిన్సిపల్ డాక్టర్ వస్కుల శ్రీనివాస్ అన్నారు. గురువారం ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ నులి పురుగులు పిల్లల పోషణ, పెరుగుదలను తీవ్రంగా ప్రభావితం చేస్తాయని కావున అవి ఆల్బెండజోల్ మాత్రల ద్వారా నశిస్తాయన్నారు. నులి పురుగుల వల్ల పిల్లలు అనేక ఆరోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నారని కావున వాటి నిరోధానికి కృషి చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు రజిత, ప్రియదర్శిని, రేఖ, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా తల్లిపాల వారోత్సవాలు

*ప్రభాతవార్త, ఆగస్టు 03, జనగామ :*



తల్లిపాల వారోత్సవాలు పురస్కరించుకొని గురువారం జిల్లా కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డీడబ్ల్యూవో జయంతి ముఖ్య అతిథిగా పాల్గొని వారోత్సవాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి తల్లిపాల విశేషాలపై అవగాహన కలిగి ఉండాలని పుట్టిన వెంటనే బిడ్డకు ముర్రు పాలను తాగించాలని ముర్రు పాలలో బిడ్డకు అధిక పోషకాలు లభిస్తాయని సూచించారు. అదేవిధంగా ప్రతి ఒక్కరు తల్లిపాల ప్రోత్సాహకానికి కృషి చేయాలని సూచించారు. 20వ వార్డు కౌన్సిలర్ కంటి లక్ష్మి, అంగన్వాడి సూపర్‌వైజర్ బి పూర్ణిమ, టీచర్ వి స్వర్ణలత, ఏఎన్ఎం, ఆశ వర్కర్లు, తదితరులు పాల్గొన్నారు.

## నూతన తహాశిల్దార్‌గా బాధ్యతలు చేపట్టిన వెంకటేశ్వర్లు

*ప్రభాతవార్త, ఆగస్టు 03, స్టేషన్‌ఘనపూర్ :*

డివిజన్ కేంద్రంలోని తహాశిల్దార్ కార్యాలయంలో విధులు నిర్వహించిన తహాశిల్దార్ పూల్‌సింగ్ చౌహాన్ మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లాలోని బాచ్పల్లి మండలానికి బదిలీపై వెళ్లారు. దీంతో స్టేషన్‌ఘనపూర్ మండలానికి నూతన తహాశిల్దార్‌గా డి వెంకటేశ్వర్లు గురువారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా నాయబ్ తహాశిల్దార్ విజయ్‌కుమార్, ఆర్ఐలు అర్జున్, రవీందర్, కార్యాలయ సిబ్బంది నూతన తహాశిల్దార్‌ను మర్యాదపూర్వకంగా కలిసి పూలబొకే అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా తహాశిల్దార్ మాట్లాడుతూ అందరి సహకారంతో రైతుల భూముల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు.



జయశంకర్ వార్త
భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

# లాటరీ ద్వారా వైన్‌షాపుల కేటాయింపు

**-జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా**

*ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి*

జిల్లాలో వైన్‌షాపు రిజర్వేషన్‌లను లాటరీ పద్ధతి ద్వారా కేటాయింపు ఖరారు చేస్తామని జిల్లా కలెక్టర్ భవేష్‌మిశ్రా అన్నారు. ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల మేరకు వైన్‌షాపుల రిజర్వేషన్ ఖరారు చేసే ప్రక్రియను గురువారం కలెక్టర్ చాంబర్‌లో నిర్వహించారు. జిల్లాలో ఉన్న 60 వైన్‌షాపుల్లో ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వులు, కమిషనర్ ఆబ్కారీ శాఖ ఆదేశాల మేరకు గౌడ కులస్తులకు 9, ఎస్సీలకు 7, రిజర్వ్ చేసి సదరు షాపులను లాటరీ ద్వారా ములుగు జిల్లాలో ఎస్టీలకు 11 షాపులు కేటాయిస్తామని తెలిపారు. ఇట్టి మొత్తం ప్రక్రియ వీడియో గ్రఫీ చేయడం జరిగిందని తెలిపారు.



అలాగే ములుగు జిల్లా ఏజెన్సీ ప్రాంతం కావడంతో ఎస్టీలకు 11 షాపులు (50నుండి 60), గౌడలకు 9 షాపులు, (11, 13,14, 16,18, 21, 26,37, 49) ఎస్సీలకు 7 షాపులు (19, 23, 29,32, 35, 46,47) లాటరీ ద్వారా పారదర్శకంటా కేటాయించామని తెలిపారు. మిగిలిన 33 షాపులకు అన్ని వర్గాల వారు దరఖాస్తు చేసుకోవచ్చునని తెలిపారు. డిసెంబర్ 1 నుంచి నవంబర్ 30, 2025 వరకు ప్రస్తుతం కేటాయించే షాపుల లైసెన్స్ ఉంటుందన్నారు.

## మోరంచపల్లి వాసులను ఆదుకోండి.!

**- ధర్మసమాజ్ పార్టీ ఆధ్వర్యంలో భారీ ధర్నా..**

**- ఐదు కిలో మీటర్ల మేరా నిలిచిన వాహనాలు**

*భూపాలపల్లి రూరల్, జూలై 3 ప్రభాత వార్త:*



వరదల వల్ల నష్టపోయిన మోరంచపల్లి వాసులను ఆదుకోవాలని ధర్మసమాజ్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం భారీ ధర్నా నిర్వహించారు. మోరంచపల్లి జాతీయ రహదారిపై బైఠాయించి ప్రభుత్వానికి వ్యతిరేఖంగా నినాదాలు చేశారు. వరదలతో ప్రతీ కుటుంబానికి తీరని నష్టం వాటిల్లిందన్నారు. రూ.10వేలు ఇస్తే వారికేం సరిపోతుందని ప్రశ్నించారు. రోడ్డుపై బైఠాయించి ఆందోళన చేయడం మూలంగా సుమారు ఐదు కిలో మీటర్ల మేరా భారీగా వాహనాలు నిలిచిపోయాయి. రాకపోకలకు తీవ్ర అంతరాయం కలిగింది. దీంతో విషయం తెలుసుకున్న పోలీసులు వారిని సముదాయించి ధర్నా విరమింపజేశారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు కొత్తూరి రవిందర్ మహారాజ్, వరంగల్ ఉమ్మడి జిల్లా ఇన్‌చార్జీ మేకల సుమన్, జిల్లా ప్రచార కమిటి నాయకులు కండె రవి, మంద రమేష్, రాజ్‌కుమార్, దొమ్మాటి రవిందర్, సతీష్, అశోక్, శ్రీనివాస్, శివ, రాజు, విష్ణు తదితరులు పాల్గొన్నారు.

## సీపీఎం నాయకుల విరాళాల సేకరణ

*భూపాలపల్లి, ఆగస్టు 3 ప్రభాతవార్త:*




జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో సీపీఎం నాయకులు గురువారం విరాళాల సేకరించారు. మోరంచపల్లి గ్రామ ప్రజలను ఆదుకునేందుకు గాను సీపీఎం జిల్లా కార్యదర్శి బందు సాయిలు నేతృత్వంలో విరాళాలు సేకరించారు. ఇట్టి విరాళాలను వరదల బాధితులకు అందజేస్తామని ఆయన తెలిపారు. ఇటీవల కురిసిన వర్షాల కారణంగా గతంలో ఎన్నడూలేని విధంగా తీవ్ర నష్టం జరిగిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎ. రమేష్, జి. శేఖర్, క్రాంతి, మహేందర్, రాజయ్య, సుజాత, కోమల, రజిని, రోజా, శారద, స్వరూప, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్పీని కలిసిన హోంగార్డులు

*చిట్యాల, ఆగస్టు 3 ప్రభాతవార్త:*



జిల్లాలోని వివిధ పోలీస్‌స్టేషన్‌లలో పని చేస్తున్న హోంగార్డులు జిల్లా ఎస్పీ కరుణాకర్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎస్పీకి పుష్పగుచ్ఛం అందించారు. శాఖాపరమైన ఏమైన సమస్యలుంటే నేరుగా వచ్చి తన దృష్టికి తీసుకరావాలని సూచించారు. అనంతరం హోంగార్డులు ఎదుర్కొంటున్న సమస్యలపై వినతి పత్రాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో బొజ్జపల్లి శంకర్, పైనాల కుమార్, ముత్యాల మొగిళి, బానోతు సీతారాం నాయక్, రావుల మొగిళి, కందుల రమేష్, గోవర్ధన్, కోటి, సుధాకర్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## రైతు బాంధవుడు సీఎం కేసీఆర్

*చిట్యాల, ఆగస్టు 3 ప్రభాతవార్త:*



రైతులను ఆర్థికంగా ఆదుకోవడానికి సీఎం కేసీఆర్ రుణ మాఫీ చేసి రైతు బాంధవుడుగా నిలివారని ఎంపీపీ దావు వినోద వీరారెడ్డి, జెడ్పీటీసీ గొర్రె సాగర్, పీఏసీఎస్ చైర్మన్ కుంభం క్రాంతికుమార్‌లు అన్నారు. గురువారం మండల కేంద్రంలో సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేసీఆర్ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను పూర్తిగా నెరవేర్చారని కొనియాడారు. బ్యాంకుల్లో రైతులు తీసుకున్న రూ. లక్ష రుణాన్ని మాఫీ చేస్తామని చెప్పి ఇచ్చిన మాట ప్రకారం చేశారని గుర్తు చేశారు. రాబోయే రోజుల్లో రైతులతో పాటు అన్ని వర్గాల ప్రజలు బీఆర్ఎస్‌కు, సీఎం కేసీఆర్‌కు అండగా నిలవాలని పిలుపునిచ్చారు. సర్పంచ్‌లు పూర్ణచందర్ రావు, పుట్టపాక మహేందర్, దామరబోయిన నారాయణరావు, చింతల శేశ్వతా సుమన్, నందికొండ కవితా పాపిరెడ్డి, ఎంపీటీసీల ఫోరంమండల అధ్యక్షులు జంబుల తిరుపతి, ఎంపీటీసీలు కట్కూరి పద్మ నరేందర్‌రెడ్డి, చేరాల సౌభాగ్య సదానందం, రాజేందర్, రాజిరెడ్డి, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట

**- పెద్ద మనస్సుతో కేసీఆర్ లక్ష రుణమాఫీ చేశారు**

**- మునిసిపల్ చైర్ పర్సన్ సెగ్గం వెంకటరాణి**

*భూపాలపల్లి, ఆగస్టు 3 ప్రభాతవార్త:*

రైతులకు రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని.. రైతులను రాజుగా చూడాలన్నదే సీఎం లక్ష్యమని మునిసిపల్ చైర్ పర్సన్ సెగ్గం వెంకటరాణి అన్నారు. గురువారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని అంబేద్కర్‌సెంటర్‌లో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు కటకం జనార్ధన్ ఆధ్వర్యంలో సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. ఇచ్చిన మాట ప్రకారం రూ.లక్ష రూపాయల రుణమాఫీ చేశారని కొనియాడారు. రైతులకు రైతుబంధు, రైతుబీమా, 24 గంటల విద్యుత్ సరఫరా, అందుబాటులో ఎరువులు ఇస్తున్నారన్నారు. దేశంలోనే ఏ రాష్ట్రంలో అమలు కానీ అనేక సంక్షేమ పథకాలు తెలంగాణలో అమలవుతున్నాయని, అదీ ఒక సీఎం కేసీఆర్‌తోనే సాధ్యమవుతుందన్నారు. రైతులతో పాటు అన్ని వర్గాల ప్రజలకు ప్రభుత్వ సహకారం అందుతుందని, రాబోయే రోజుల్లో సర్కారుకు అండగా నిలవాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జంగేడు పీఏసీఎస్ చైర్మన్ మేకల సంపత్‌యాదవ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బుర్ర రమేష్‌గౌడ్, రూరల్ పార్టీ అధ్యక్షుడు పిన్‌రెడ్డి రాజిరెడ్డి, కౌన్సిలర్లు, నాయకులు, కార్యకర్తలు యూత్ నాయకులు పాల్గొన్నారు.



# బాధిత కుటుంబాలకు లక్ష పరిహారం ఇవ్వాలి

**- జిల్లా అధికార యంత్రాంగం వల్లే అస్థి, ప్రాణ నష్టం**

**- టీపీసీసీ సభ్యులు, కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌ఛార్జీ గండ్ర సత్యనారాయణరావు**

*భూపాలపల్లి, ఆగస్టు 3 ప్రభాతవార్త*

వరదలతో సర్వం కోల్పోయిన బాధిత కుటుంబాలకు తక్షణమే రూ. లక్ష రూపాయలు ఇవ్వాలని టీపీసీసీ సభ్యులు, కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌ఛార్జీ గండ్ర సత్యనారాయణరావు డిమాండ్ చేశారు. గురువారం భూపాలపల్లి పట్టణంలోని తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల



సమావేశంలో మాట్లాడారు. జిల్లా అధికార యంత్రాంగం తప్పిదం వల్లే నియోజకవర్గంలో భారీగా ఆస్థి, ప్రాణ నష్టం వాటిల్లిందని ఆరోపించారు. వరదలతోరైతుల పొలాలు కోతకు గురై భారీగా ఇసుక మేటలు వేశాయన్నారు. ఇళ్లు కోల్పోయిన బాధితులకు ప్రభుత్వమే వెంటనే ఇళ్లు నిర్మించి ఇవ్వాలన్నారు. దెబ్బతిన్న రోడ్లను యుద్ధ ప్రాతిపాదికన మరమ్మత్తులు చేయాలని, విరిగి విద్యుత్ స్థంభాలు, ట్రాన్స్ ఫార్మర్లను రిపేరు చేయాలన్నారు. వరదల వల్ల ప్రధానంగా మోరంచపల్లి, వెంకటేశ్వర్లపల్లి, కుందనపల్లి, సుబ్బక్కపల్లి, పెద్దపల్లి, కురుమపల్లి, వెంచరామి, అంకుషాపూర్, చైన్‌పాక, రామకృష్ణాపూర్ (వి) తదితర గ్రామాలపై దృష్టి పెట్టి వారి బాగోగులు చూడాలన్నారు. ఇప్పటి వరకు ప్రభుత్వం బాధితులకు చేసిందే ఏమీ లేదని, రూ. 10వేలు ఇచ్చి చేతులు దులుపుకునే ప్రయత్నం చేస్తుందని మండిపడ్డారు. బాధితుల సమస్యలపై స్పందించకుంటే ఆందోళన చేపడుతామని ఆయన హెచ్చరించారు. ఈ సమావేశంలో నాయకులు చల్లూరి మధు, బుర్ర కొమురయ్య, దాట్ల శ్రీనివాస్, పిప్పాల రాజేందర్, అంబాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## అన్నమాట తప్పని సిఎం కేసీఆర్



*కురవి, ఆగస్టు03, ప్రభాతవార్త*

రాష్ట్ర ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావు అన్నమాట తప్పడని బిఆర్‌ఎస్ నాయకులు అన్నారు. రైతురుణమాఫీ చేస్తున్నట్లు సిఎం కేసీఆర్ ప్రకటించడంతో గురువారం బిఆర్‌ఎస్ మండల కమిటీ ఆధ్వర్యంలో సిఎం కేసీఆర్, ఎమ్మెల్యే రెడ్యానాయక్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సిఎం కేసీఆర్ రైతుపక్షపాతి అని నిరంతరం రైతుల అభివృద్దే ధ్యేయంగా పనిచేస్తున్నారన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణలో అనేక రైతుసంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు బజ్జూరి పిచ్చిరెడ్డి, మండల అధ్యక్షుడు తోట లాలయ్య, యూత్ రాష్ట్ర నాయకులు గుగులోతు రవినాయక్, మండల రైతుసమితి కన్వీనర్ ముండ్ల రమేష్, సొసైటి చైర్మన్ దొడ్డ గోవర్ధన్‌రెడ్డి, గుడిబోయిన రాంచంద్రయ్య, బాదావత్ రాజునాయక్, రాము, సూర్య, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, నాయకులు, కార్యకర్తలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## డోర్నకల్‌లో రైతు రుణమాఫీ సంబరాలు



*డోర్నకల్, ఆగస్టు03, ప్రభాతవార్త*

రైతులకు రూ.లక్ష రుణమాఫీ చేస్తున్నట్లు ప్రకటించడంతో డోర్నకల్ మండల కేంద్రంతోపాటు మండలంలోని అమ్మపాలెం, అందనాలపాడు, తొడెళ్లగూడెం, కన్నతండా, గొల్లచర్ల, బొడ్రాయితండా, వెన్నారం, ముల్కలపల్లి తదితర గ్రామాల్లో బిఆర్‌ఎస్ నాయకులు, రైతులు సిఎం కేసీఆర్, ఎమ్మెల్యే రెడ్యానాయక్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. టపాసులు పెల్చి మిఠాయిలు పంచుకున్నారు. ఈసందర్భంగా మండలపార్టీ అధ్యక్షుడు నున్న రమణ మాట్లాడుతూ.. తమ ప్రభుత్వం రైతుసంక్షేమ ప్రభుత్వం అన్నారు. రాబోయే ఎన్నికల్లో రైతులందరు బిఆర్‌ఎస్ పార్టీ గెలుపులో భాగస్వాములు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమంలో చైర్మన్ వాంకుడోతు వీరన్న, మార్కెట చైర్మన్ కత్తెరసాల విద్యాసాగర్, వైస్‌చైర్మన్ కోటిలింగం, జనార్ధన్, అశోక్, శరత్, వెంకటమ్మ, రాంబద్రం, మియా, లాలుమియా, గౌస్, వెంకన్న, రాంబాయిశంకర్, మోహన్, అంజయ్య, సమ్మిరెడ్డి, మన్మదరావు, రాజునాయక్, రాంప్రసాద్, పాండు, బాలాజీ, లెనిన్, నాగమణిమధు, నీలారమేష్, రామనాథం, వీరన్న, సతీష్, లచ్చు తదితరులు పాల్గొన్నారు.

## నిత్యావసర వస్తువుల ధరలు తగ్గించాలి

*మహబూబాబాద్ నెహ్రూసెంటర్, ఆగస్టు03, ప్రభాతవార్త*

పెరిగిన నిత్యవసర వస్తువుల ధరలను వెంటనే తగ్గించాలని ఎన్‌ఎఫ్ఐడబ్ల్యూ జిల్లా ప్రధాన కార్యదర్శి మామిండ్ల సాంబలక్ష్మి డిమాండ్ చేశారు. గురువారం జిల్లాకేంద్రంలోని కూరగాయల మార్కెట్ వద్ద మహిళలతో కలసి ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. దేశవ్యాప్తంగా కూరగాయల రేట్లు, నిత్యవసర వస్తువుల ధరలు భగ్గుమంటున్నా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకోకుండా రాబోయే న్నికలపై దృష్టిపెట్టారని విమర్శించారు. ప్రజల బాధలు అర్థంచేసుకోవడంలో వారు పూర్తిగా విఫలమయ్యారన్నారు. రైతులు పండించిన కూరగాయలను శీతల గిడ్డంగులున ఏర్పాటు చేయడంలో ముందుచూపు లేకపోవడం వల్ల దళారుల వల్ల ప్రజలు మోసపోతున్నారని మరొక్కపక్క రైతులకు విత్తనాలు, రుణాలు, మార్కెటింగ్ సౌకర్యం రవాణ కల్పించాల్సిన బాధ్యత కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలదే అన్నారు. ఆకాశాన్నంటుతున్న నిత్యవసర సరుకుల ధరలు పెదవానికి రెండుపూటలా భోజనానికి కరువైందన్నారు. వెంటనే కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి పెరిగిన కూరగాయాల ధరలను తగ్గించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎర్రోజు పద్మ, సమ్మక్క, సైదా, మంగ్తు, లలిత తదితరులు పాల్గొన్నారు.

## తల్లిపాలు బిడ్డకు ఎంతో శ్రేయస్కరం



*మరిపెడ, ఆగస్టు03,ప్రభాతవార్త*

తల్లిపాలు పిల్లలకు ఎంతో శ్రేయస్కరం అని మరిపెడ ఐసిడిఎస్ సూపర్‌వైజర్ రాజలక్ష్మి అన్నారు. గురువారం మున్సిపాలిటి పరిధిలోని బక్కరూప్లాతండా అంగన్వాడీ కేంద్రంలో అంగన్వాడి టీచర్ లునావత్ ఇరాని ఆధ్వర్యంలో నిర్వహించిన తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా పిల్లలకు రోగనిరోధకశక్తి మాత్రలు, అన్నప్రసాన, అక్షరభ్యాసం చేయించారు. గర్భిణీలకు, బాలింతలకు తల్లిపాల ప్రాముఖ్యతపై క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. తల్లిపాలు బిడ్డకు ఆరు నెలల వరకు తప్పనిసరిగా ఇవ్వాలన్నారు. తల్లిపాలలో అనేక పోషక పదార్థాలు, వ్యాదినిరోదకశక్తి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు రాధ, శివకుమారి, పద్మ, జయ తదితరులు పాల్గొన్నారు.

## మరిపెడ నూతన తహశీల్దారుగా సైదులు

*మరిపెడ, ఆగస్టు03, ప్రభాతవార్త*



మరిపెడ మండలకేంద్రంలోని తహశీల్దారు కార్యాలయంలో విధులు నిర్వహించిన పిల్లి రాంప్రసాద్ ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం తహశీల్దారుగా బదిలీ కాగా ఖమ్మం జిల్లాలోని వివిధ మండలాల్లో తహశీల్దారుగా విధులు నిర్వహించిన సైదులు గురువారం మరిపెడ తహశీల్దారుగా బాధ్యతలు స్వీకరించాడు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. రైతులు భూములకు సంబంధించిన విషయాలపై నేరుగా తనను కార్యాలయ వేళల్లో సంప్రదించవచ్చన్నారు. రైతులు దళారుల మాటలు నమ్మి మోసపోవద్దన్నారు. ఎల్లవేళలా మండల ప్రజలకు అందుబాటులో ఉండి సేవ చేస్తానన్నారు. ఆయన వెంట డిప్యూటి తహశీల్దారు రాజు ఉన్నారు.

## నూతన విద్యావిధానాన్ని రద్దు చేయాలి



*మహబూబాబాద్ రూరల్, ఆగస్టు03, ప్రభాతవార్త*

నూతన విద్యావిధానాన్ని వెంటనే రద్దుచేయాలని పిడిఎస్‌యు మహబూబాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ దేవెందర్ డిమాండ్ చేశాడు. గురువారం జిల్లాకేంద్రంలోని స్థానిక వికాస్ జూనియర్ కళాశాలలో పిడిఎస్‌యు ఆధ్వర్యంలో విద్యార్థులకు శాస్త్రీయ విద్యావిధానం గురించి అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేంద్రప్రభుత్వం విద్యను కాషాయికరణ చేస్తూ విద్యావస్థను నిర్వీర్యం చేస్తుందన్నారు. అంతేగాకుండా శాస్త్రీయ విద్యావిధానాన్ని అమలు చేసి అన్నివర్గాల ప్రజలకు సమాన విద్యను అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు మనోజ్, రాంబాబు, కృష్ణ, వంశీ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

---




# మహబూబాబాద్ వార్త



మహబూబాబాద్, తొర్రూరు

## గుట్టుచప్పుడు కాకుండా మద్యం టెండర్లు

*బయ్యారం, ఆగస్టు03, ప్రభాతవార్త*



రాష్ట్రప్రభుత్వం మద్యం టెండర్లకు తెరలేపడం వలన అత్యుత్సాహంతో అబ్కారిశాఖ వారు బినామి కాంట్రాక్టర్లతో గుట్టుచప్పుడు కాకుండా మద్యం టెండర్లు వేశారని ఇది అత్యంత దారణమని తుడుందెబ్బ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వీసం వెంకటేశ్వర్లు విమర్శించారు. గురువారం మండలకేంద్రంలోని కొమురంభీం సెంటర్ వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన హాజరై మాట్లాడుతూ.. గ్రామపంచాయతీ కార్యదర్శులను, సర్పంచ్‌లను ప్రలోభాలకు గురిచేసి ఎలాంటి ముందస్తు చాటింపు లేకుండా పెసా నిబందనలకు వ్యతిరేఖంగా రాత్రికి రాత్రే గ్రామసభలు నిర్వహించి తప్పుడు తీర్మాణాలు చేశారని దీనిని తుడుందెబ్బ తీవ్రంగా ఖండిస్తుందన్నారు. సరిగా గ్రామసభలు నిర్వహించకుండా ఈ కంప్యూటర్ యుగంలో గిరిజనులను దద్దమ్మలుగా భావించి ఎలాంటి అభిప్రాయ సేకరణ చేయకుండా ఒంటెద్దు పొకడలతో ఎక్సైజ్ అధికారులు వ్యవహరించారని తీవ్రంగా మండిపడ్డారు. ఈ సమావేశంలో నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆల్బెండజోల్ మాత్రలతో నులిపురుగుల నివారణ

*మహబూబాబాద్, ఆగస్టు03, ప్రభాతవార్త*



పిల్లలందరు 1 నుండి 18సంవత్సరాల లోపు వారు తప్పనిసరిగా ఆల్బెండజోల్ మాత్రలు వేసుకొవాలని తద్వారా నులిపురుగలను నివారించవచ్చని వార్డు కౌన్సిలర్ మార్నేని వెంకన్న అన్నారు. గురువారం లెనిన్‌నగర్‌లోని అంగన్వాడి కేంద్రంలో పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలను వేశాడు. పిల్లలు ఎలాంటి అనార్యోగం భారిన పడుకుండా ఉండాలంటే ఇవి తప్పనిసరి అన్నారు. ఇప్పుడు వేసుకొని వారికి ఈ నెల 10వ తేదీన వేయడం జరుగుతుందని తెలిపారు. ఆల్బెండజోల్ మాత్రలు వేసుకోకపోవడం వలన రక్తహీనత, పోషకలోపం, ఆకలి మందగించడం, బలహీనత, వాంతులు, విరోచనాలు, కడుపునోప్పి తదితర వ్యాదులు సంభవించే అవకాశం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ స్నేహబిందు, ఆయా, పిల్లలు, తల్లులు తదితరులు పాల్గొన్నారు.

## రైతు బాంధవుడు సిఎం కేసీఆర్

*మరిపెడ, ఆగస్టు03, ప్రభాతవార్త*

రైతులను రాజు చేసేందుకు అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి రైతుల పక్షపాతిగా, రైతుబాంధవునిగా సిఎం కేసీఆర్ నిలిచారని ఎంపిపి అరుణ రాంబాబు, సొసైటి చైర్మన్ చాపల యాదగిరిరెడ్డి అన్నారు. గురువారం





మండలకేంద్రంలోని ఆర్ అండ్ బి అతిథిగృహం ఎదుట ఎంపిపి అరుణ, ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం కార్యాలయంలో సొసైటి చైర్మన్ చాపల యాదగిరిరెడ్డి సిఎం కేసీఆర్ రైతుల రుణమాఫికి రూ.19కోట్ల నిధులు కేటాయించి 45రోజుల్లోగా తీసుకున్న రుణాలను మాఫీ చేయాలని అధికారులను ఆదేశించినందుకు సిఎం చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. దేశంలో ఏ రాష్ట్రంలో రైతులకు ప్రవేశపెట్టని రైతుబంధు, రైతుభీమా, 24గంటల విద్యుత్, రైతుల రుణమాఫీ, రైతు వేధికలు ప్రవేశపెట్టారన్నారు. రాష్ట్రంలో 29.61లక్షల కుటుంబాలకు రుణమాఫీ వర్తిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి శారధరవీందర్, చైర్‌పర్సన్ సిందూరకుమారి, గాదె అశోక్‌రెడ్డి, ముదిరెడ్డి బుచ్చిరెడ్డి, మహేందర్‌రెడ్డి, నాయకులు శ్రీనివాస్, రఘు, వెంకన్న, భద్రయ్య, పరుశురాములు, లలిత వెంకటేశ్వర్లు, బిక్షం, హుస్సెన్, మైపాల్‌రెడ్డి, లతీఫ్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# కేసిఆర్ చిత్ర పటానికి క్షీరాభిషేకం

నెల్లికుదురు, ఆగష్టు 3, (ప్రభాతవార్త)

తెలంగాణ రైతులకు రుణమాఫీపై ఇచ్చినమాట నిలబెట్టుకున్న ముఖ్యమంత్రి కేసిఆర్‌కు బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో క్షీరాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు బిఆర్ఎస్ నాయకులు నాయకులు మాట్లాడుతూ.... ముఖ్యమంత్రి కేసిఆర్ రైతులకోసం దేశంలో ఎక్కడలేని విధంగా అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నారన్నారు. రైతులకు పంటపెట్టుబడి, రైతు భీమ, 24గంటల ఉచిత విద్యుత్, రైతులు పండించిన పంటలను ప్రభుత్వమే గిట్టుబాటు ధరలకు కొనుగోలు వంటి పథకాలను ప్రవేశపెట్టడమే కాకుండా నేడు రైతులకు రుణమాఫీని ప్రకటించిన ముఖ్యమంత్రి కేసిఆర్‌కు ప్రతి రైతు రుణపడి ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు వరిపాటి వెంకట్‌రెడ్డి, వర్కింగ్ అధ్యక్షులు యాసం రమేష్, ఆర్ఎస్ఎస్ జిల్లా, మండల కోఆర్డీనేటర్లు బాలాజీ, కాసం వెంకటేశ్వర్‌రెడ్డి, స్థానిక సర్పంచ్ యాదగిరిరెడ్డి, తొర్రూరు ఏఎంసి వైస్ చైర్మెన్ విజయ్



యాదవ్, పార్టీ సీనియర్ నాయకులు ఎర్రబెల్లి నవీన్‌రావు, బిక్కు నాయక్, భీముడు, నల్లాని నవీన్‌రావు, రామచంద్రు, మంద అశోక్, ఎల్ల మహేష్, అశ్విన్, ఎచ్ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

**నర్సింహులపేట :** రైతుల కండ్లలో ఆనందం చూడడమే సిఎం కేసిఆర్ లక్ష్యమని బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు మైదం దేవేందర్, ఎంపిపి టేకుల సుశీలయాదగిరిరెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్లో ముఖ్యమంత్రి రైతులకు ఇచ్చిన హామీ రూ.1లక్ష రుణమాఫీని ప్రకటించడం పట్ల కేసిఆర్‌కు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ జిల్లా కమిటీ సభ్యులు తోట సురేష్, మండల కన్వీనర్ మదుసూదన్‌రెడ్డి, సర్పంచ్, ఎంపిటిసి ఫోరం అధ్యక్షులు మేర్గు శంకర్, రవినాయక్ మండల పార్టీ అధ్యక్షులు దేవేందర్‌తోపాటు పలువురు పాల్గొన్నారు.

**ఇనుగుర్తి :** మండల కేంద్రంలో స్థానిక ఎమ్మెల్యే బానోతు శంకర్‌నాయక్ ఆదేశాల మేరకు ముఖ్యమంత్రి కేసిఆర్ రైతులకు రూ.1లక్ష రుణమాఫీ ప్రకటించడం పట్ల బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో కేసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మెన్ దీకొండ వెంకన్న, వర్కింగ్ మండల అధ్యక్షులు మహేందర్‌రెడ్డి, గ్రామశాఖ అధ్యక్షులు చంద్రయ్య, సర్పంచ్‌లు దార్ల రాంమూర్తి, జయపాల్‌రెడ్డి, శోభన్, ఎంపిటిసి పింగిలి రజితశ్రీనివాస్‌లతోపాటు పలువురు పాల్గొన్నారు.

# తొర్రూరు వార్త

## పండ్ల తోటలకు ధరఖాస్తుల స్వీకరణ

నర్సింహులపేట, ఆగష్టు 3, (ప్రభాతవార్త)



ఎంఎన్ఆర్ ఈజిఎస్ పథకం కింద 2023..24 సంవత్సరానికి గాను ఆసక్తి కలిగిన రైతులు పండ్ల తోటల పెంపకానికి ధరఖాస్తు చేసుకోవచ్చునని మండల వ్యవసాయ అధికారి రామకృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....ధరఖాస్తుకోసం రైతు పాసుపుస్తకం జిరాక్సు, బ్యాంక్ అకౌంట్, జాబ్ కార్డు, మూడు పాసుపోటోలు, గ్రామపంచాయతీ తీర్మాణంలతో కూడిన ధృవీకరణలు ధరఖాస్తుతోపాటు అందచేయాలని సూచించారు.

## ఎరుకుల కులానికి రిజర్వేషన్ కల్పించాలి

నర్సింహులపేట, ఆగష్టు 3, (ప్రభాతవార్త)



ఎరుకుల కులానికి ప్రత్యేక రిజర్వేషన్ కల్పించాలని జిల్లా అధ్యక్షురాలు నడిగడ్డ శైలజ అన్నారు. గురువారం నూతన మండల కమిటీ ఎన్నిక కార్యక్రమానికి విచ్చేసి కమిటీ మండల అధ్యక్షురాలుగా దాసరి త్రివేణి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. స్వరూప, సమత, బుచ్చమ్మ, వెంకటలక్ష్మీ, వెంకటమ్మ, మండల అధ్యక్షులు దాసరి సాంబయ్య, వెంకటయ్య, రాములు, ఉపేందర్, బిక్షం తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు క్రీడా దుస్తుల పంపిణీ

తొర్రూరు రూరల్, ఆగష్టు 03, (ప్రభాతవార్త)

మండలంలోని హరిపిరాల ప్రభుత్వ పాఠశాలలో 2021-22 సంవత్సరంలో పదొవ తరగతి చదివిన విద్యార్థులు రూ.10వేల విలువ చేసే క్రీడాదుస్తులను అందజేసి వారి దాతృత్వాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా గురువారం పాఠశాల హెచ్.ఎం రవి, ఉపాధ్యాయ బృందం విద్యార్థులకు దుస్తులను అందజేశారు. అనంతరం హెచ్.ఎం. రవి మాట్లాడుతూ.. విద్యార్థులు దాతలు అందించిన సహాయ సహకారాన్ని సద్వినియోగం చేసుకొని చదువుతోపాటు క్రీడల్లో రాణించాలన్నారు. క్రీడల్లో రాణిస్తే మంచి భవిష్యత్తుతోపాటు ఉన్నత ఉద్యోగ అవకాశాలు, మంచి పేరు ప్రతిష్టలు లభిస్తాయన్నారు. ఈ సందర్భంగా స్పోర్ట్స్ దుస్తులు అందించిన పూర్వ విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సుధాకరాచారి, శ్రీనివాస్, రమేష్, రాజేశ్వర్, సంపత్‌కుమార్, సంపత్, చంద్రప్రకాష్, మహేందర్, పి.ఈ.టి శ్రీనివాస్, రవి, విజయలక్ష్మి, తస్లీమా తదితరులు పాల్గొన్నారు.



## బాధిత కుటుంబాలకు సర్పంచ్ చేయూత

తొర్రూరు రూరల్, ఆగష్టు03, (ప్రభాతవార్త)

మండలంలోని వెంకటాపురం గ్రామంలో బాధిత కుటుంబాలను అన్నివిధాల ఆదుకుంటామని సర్పంచ్ శీలం లింగన్నగౌడ్ అన్నారు. గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మృతిచెందిన వంగ భిక్షమయ్య, బానోత్ బీమ్లనాయక్ కుటుంబాలను పరామర్శించి కుంటుంబానికి 50కేజీల బియ్యం చొప్పున ఒక క్వింటా బియ్యాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. మంత్రి దయాకర్‌రావు ఆదేశాల మేరకు గ్రామ ప్రజలకు అన్నివిధాలుగా అండగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో లక్ష్మణరావు, శీలం వెంకన్న, వీరారెడ్డి, జెట్టి శ్రీనివాస్, లలిత, మల్లేష్, సోమనర్సమ్మ, భాస్కర్, రాంబాబు, భద్రు, వీరన్న, హుస్సెన్ తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలు భౌతికాయానికి నివాళ్ళు

నెల్లికుదురు, ఆగష్టు 3, (ప్రభాతవార్త)

మండలంలోని ఎర్రబెల్లిగూడెం గ్రామానికి చెందిన పనికర పున్నమ్మ మృతిచెందగా జిల్లా కాంగ్రేస్ పార్టీ నాయకులు డాక్టర్ మురళినాయక్ గురువారం మృతురాలు భౌతికాయానికి నివాళ్ళర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతితోపాటు పార్టీ ఎల్లవేళల అండగా ఉంటుందని భరోసా కల్పించారు. నాయకులు పొనుగోటి కిషన్‌రావు, బండారి మల్లయ్య, సొంటిరెడ్డి అశోక్‌రెడ్డి, జిలుకర కరుణాకర్, యశోద, మధు, అంకూస్, వెంకన్న, సురేష్, వెంకటేష్, సాయి పాల్గొన్నారు.

## వరద బాధిత కుటుంబాలకు నిత్యవసర సరుకుల పంపిణీ



గణపురం, ఆగష్టు 3 (ప్రభాతవార్త)

మండలంలో ఇటీవల కురిసిన భారీ వర్షాలతో గ్రామంలో పూర్తిగా నీటిమయం అయిన కుటుంబాలకు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి అండగా నిలిచారు. తన సొంత ఖర్చులతో 25 కిలోల బియ్యం, నిత్యవసర సరుకులు అందించగా స్థానిక సర్పంచ్ నారగాని దేవేందర్‌గౌడ్ ఆధ్వర్యంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పొల్సాని లక్ష్మీనరసింహారావు, చైర్మన్ పోరెడ్డి పూర్ణచంద్రాఎడ్డి, మండల అధికార ప్రతినిధి మోతె కరుణాకర్‌రెడ్డి, ఎంపీటీసీ మోటపోతుల శివశంకర్ గౌడ్, ఉప సర్పంచ్ అశోక్ యాదవ్, గుర్రం తిరుపతి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# తొలిమెట్టు కార్యక్రమంతో అద్భుత ఫలితాలు

నెల్లికుదురు, ఆగష్టు 3, (ప్రభాతవార్త)

విద్యార్థుల్లో ప్రాథమిక నైపుణ్యాలను రాయడం, చదువడం, లెక్కలు చేయడం వంటి పలు అంశాలపై నైపుణ్యాలను పెంచాలనే లక్ష్యంతో ప్రభుత్వం నిర్వహిస్తున్న తొలిమెట్టు కార్యక్రమం అద్భుతమైన ఫలితాలను ఇస్తుందని తొలిమెట్టు కార్యక్రమ రాష్ట్ర పర్యవేక్షకులు చక్రవర్తుల శ్రీనివాస్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ఎమ్మార్సీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న తొలిమెట్టు శిక్షణ కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....విద్యార్థుల్లో భాష పరిజ్ఞానాన్ని అభివృద్ధి చెందించినప్పుడు విద్యార్థులకు యాదృచ్ఛికంగా విద్యపై ఆసక్తి పెరుగుతుందన్నారు. విద్యార్థుల్లో విజ్ఞానాన్ని పెంపొందించడానికి తరగతి గదిలో ఉపాధ్యాయులు వినూత్న పద్దతులను




వినియోగించాలన్నారు. ప్రభుత్వం గత ఏడాది నుండి తొలిమెట్టు కార్యాక్రమాన్ని 1నుండి 5వ తరగతి వరకు నిర్వహిస్తుందన్నారు. త్వరలో ఈ కార్యక్రమాన్ని 6నుండి 10వ తరగతి వరకు నిర్వహించే ఆలోచనలో ఉన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల నోడల్ అధికారి వెంకటేశ్వర్లు, మేచరాజుపెల్లి కాంప్లెక్సు ఎచ్ఎం చాగంటి స్వామి, డిఆర్‌పిలు రాకేష్, యాకేందర్, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, మండల ఎంఐఎస్ కోఆర్డీనేటర్ మన్నపురి సుధాకర్, సిఆర్‌పిలు కవిత, వీరస్వామి, మెసెంజర్ రత్నపురం యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

## భూపాలపల్లి ఎస్సైగా శ్రావణ్‌కుమార్ బాధ్యతలు స్వీకరణ

భూపాలపల్లి, ఆగష్టు 3 (ప్రభాతవార్త)



భూపాలపల్లి నూతన ఎస్సైగా శ్రావణ్‌కుమార్ బాధ్యతలు స్వీకరించారు. ఏటూర్‌నాగారం రెండవ ఎస్సై గా పని చేస్తున్న ఆయన బదిలీపై భూపాలపల్లి మొదటి ఎస్సైగా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయనకు పలువురు పోలీసు సిబ్బంది పుష్పగుచ్చాలు అందించి ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. శాంతి భద్రల పరిరక్షణకు ప్రతీ ఒక్కరు సహకరించాలని కోరారు. కాగా, గతంలో ఇక్కడ ఎస్సైగా పని చేసిన రామకృష్ణ ములుగుకు బదిలీయైన విషయం విధితమే.

# ఆదివాసీ దినోత్సవాన్ని విజయవంతం చేద్దాం : తుడుందెబ్బ

**కొత్తగూడ ఆగస్టు 3 ప్రభాతవార్త**

అంతర్జాతీయ ఆదివాసీ దినోత్సవాన్ని ఆగస్టు 9 న విజయవంతం చేయాలని ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుందెబ్బ రాష్ట్ర సంస్కృతిక కార్యదర్శి ఆగబోయిన రవి పిలుపునిచ్చారు. గురువారం మండలంలోని ఎదల్లపల్లి గ్రామంలో ఆదివాసీ నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచంలోని ఆదివాసీ



తెగల సంస్కృతి సాంప్రదాయాలు, ఆచారాలతో పాటు పరిరక్షనకై తమను తాము కాపాడుకునేందుకు గాను ఐక్యరాజ్యసమితి ఆదివాసీలకు ప్రత్యేక గుర్తింపు నిస్తూ అంతర్జాతీయ ఆదివాసీ దినోత్సవంను ఆయా దేశ, రాష్ట్ర ప్రభుత్వాలు అధికారికంగా నిర్వహిణ చేసి ఆదివాసీ జాతి తెగల అభివృద్ధికి పాటుపడాలని ఆదేశించినా పాలక ప్రభుత్వాలు నిర్లక్ష్యం వహిస్తున్నాయని అందుకే ఆదివాసీలు తమ జాతి అస్తిత్వ పరిరక్షణకు ఆదివాసీలు సమాలోచన చేసి మరిన్ని పోరాటాలకు సిద్ధంకావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వజ్జ కిషోర్, కత్తుల వెంకన్న, వంక సరిత, పోనుక పార్వతి, విజయ, సమ్మయ్య, ప్రవళిక, అభినేత్రిలు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ప్రభుత్వ ఉపాధ్యాయుడు మృతి

**గూడూరు, ఆగస్టు 3, ప్రభాతవార్త**



మండలంలోని భూపతిపేట సమీపంలో జాతీయ రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ ప్రభుత్వ ఉపాధ్యాయుడు దుర్మరణం చెందిన విశాద సంఘటన గురువారం జరిగింది. మండలంలోని మచ్చర్ల హైసూ ్కల్‌లో తెలుగు ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తున్న పట్టణంలోని చంద్రుగూడెం ప్రాంతానికి చెందిన మంతెన వెంకట్రాంనర్సయ్య (52) తన ద్విచక్రవాహనంపై ప్రయాణిస్తున్న సమయంలో జరిగిన ప్రమాదంలో అక్కడికక్కడే మృతి చెందాడు. నర్సంపేట వైపు నుండి గూడూరుకు వస్తున్న క్రమంలో మార్గమధ్యంలోని రాళ్లవాగు సమీపంలో ఈ ప్రమాద సంఘటన జరిగింది. ద్విచక్రవాహనం రోడ్డుపై ఉన్న ఎడ్ల బండిని ఢీకొట్టడం వల్ల ఈ ప్రమాదం జరిగి ఉండొచ్చని కొందరు చెపుతుండగా గుర్తుతెలియని వాహనం వెనక నుండి ఢీకొట్టడం వల్లనే జరిగిందని మరికొందరు చెపుతున్నారు. ఉపాధ్యాయుడు వెంకట్రాంనర్సయ య్య మృతితో కుటుంబ సభ్యులు, బందువులు భోరున విలపించారు. మండలానికి చెందిన ఉపాధ్యాయ వర్గాలు, అతని మిత్ర బృందం విశాదంలో మునిగిపోయాయి. మృతుడికి భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు.

## మృతుని కుటుంబానికి బియ్యం అందజేత

**గూడూరు, ఆగస్టు 3, ప్రభాతవార్త**

మండలంలోని వెంగంపేట గ్రామానికి చెందిన పిడుగు కృష్ణమూర్తి ఇటీవల మృతి చెందగా గురువారం ఆయన కుటుంబ సభ్యులను గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు పరామర్శించారు. ఈ సందర్భంగా 50 కేజీల బియ్యం అందజేసారు. కార్యక్రమంలో కుందూరు శోభన్‌రెడ్డి, కట్ల విష్ణు, అమరేందర్‌రెడ్డి, భాస్కర్, సూర్యనారాయణ, రాఘవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రేపల్లెవాడ పాఠశాలలో వర్క్‌బుక్స్ పంపిణి



**గంగారం, ఆగస్టు 3, ప్రభాతవార్త**

మండలంలోని రేపల్లెవాడ గిరిజన సంక్షేమశాఖ మాడల్ స్కూల్‌లో ఐటిడిఎ ద్వారా సరఫరా చేసిన వర్క్‌బుక్స్‌ను గురువారం విద్యార్థులకు పంపిణి చేసారు. పాఠశాలలో 1 నుండి 5 తరగతుల వరకు విద్యనభ ్యసిస్తున్న విద్యార్థులకు ఒక్కొక్కరికి ఆరు పుస్తకాల చొప్పున అందజేసారు. ప్రభుత్వ పాఠశాలల ద్వారా అందించే నాణ ్యమైన విద్య కొరకు తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్చాలని కోరారు. కార్యక్రమంలో హెచ్ఎం ముడిగ వీరభద్ర, సహ ఉపాధ్యాయులు జెజ్జరి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



## రైతు సంక్షేమమే కెసిఆర్ లక్ష్యం

**కేసముద్రం, ఆగస్టు 3, ప్రభాతవార్త**

రాష్ట్రంలో రైతు సంక్షేమమే ధ్యేయంగా సిఎం కెసిఆర్ పని చేస్తున్నారని ఎంపిపి ఓలం చంద్రమోహన్ అన్నారు. రైతు రుణమాఫీ ప్రకటించిన నేపథ్యంలో బిఆర్ఎస్‌పార్టీ ఆధ్వర్యంలో గురువారం కేసముద్రంలో నాయకులు బాణాసంచా పేల్చి కెసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేసారు. రైతు రేణమాఫీ సంతోషకరమన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసి రావుల శ్రీనాథ్‌రెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు నజీరహ్మద్, నీలం దుర్గేష్, కమటం శ్రీనివాస్,

## కాంగ్రెస్ పోరాటాలతోనే రైతు రుణమాఫీ

**కేసముద్రం, ఆగస్టు 3, ప్రభాతవార్త**



కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన పోరాటాల నేపథ్యంలోనే సిఎం కెసిఆర్ ఎట్టకేలకు రైతు రుణమాఫీ ప్రకటించారని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అల్లం నాగేశ్వర్‌రావు అన్నారు. కేసముద్రంలో గురువారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నాలుగేళ్ల తర్వాత సిఎంకు రైతు రుణమాఫీ గుర్తుకువచ్చిందన్నారు. ఇప్పటి వరకు రైతులు వడ్డీల రూపంలో బ్యాంకులకు చెల్లిస్తూనే ఉన్నారన్నారు. ఎన్నికల ముందు హైడ్రామా కొనసాగిస్తున్న బిఆర్ఎస్ ఎత్తుగడలో రైతు రుణమాఫీ ఒక భాగమన్నారు. ఒకప్పుడు ఆర్టీసి కార్మికులను ఎద్దేవా చేసిన కెసిఆర్ ఇప్పుడు వారిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించడం వెనక ఉన్న ఆంతర్యాన్ని ప్రజలు గమనిస్తున్నారన్నారు. మద ్యం దుకాణాల టెండర్ల ప్ర క్రియను గడువు ముగియక ముందే ఎందుకు నిర్వహిస్తున్నారో ప్రజలకు తెలపాలన్నారు. ఈ సమావేశంలో మాజీ పిసిసి సభ్యుడు దస్రునాయక్, అంబటి మహేందర్‌రెడ్డి, బండారు దయాకర్, బాలునాయక్, వెంకన్ననాయక్, నాగరాజు, మురళి, రఫీఖాన్, వసంతరావు తదితరులు పాల్గొన్నారు.

## ఓటమి బయంతోనే రైతు రుణమాఫి

**చెన్నారావుపేట, ఆగస్టు 3, ప్రభాతవార్త**



వచ్చే ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ ఓటమి భయంతోనే రుణమాఫీ చేస్తుందని అక్కల్‌చెడ గ్రామ సర్పంచ్ తూటి పావని రమేష్ అన్నారు. ఈ మేరకు గ్రామంలో బుదవారం సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ప్రభుత్వం పట్ల ప్రజల్లో పూర్తి వ్యతిరేకత ఉందన్నారు. ముఖ్యంగా రైతు రుణమాఫి విషయంలో ముఖ్యమంత్రి ప్రజలను మోసం చేస్తూనే ఉన్నాడన్నారు. వచ్చే కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతు రుణమాఫీ రెండు లక్షలకు పెంచిందన్నారు. ఈ క్రమంలో ముఖ్యమంత్రి దిగివచ్చి లక్ష రుణమాఫి ప్రకటణ చేశాడన్నారు. ఇందుకు పిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ చేసి పోరాటాల ఫలితంగానే రుణమాఫి జరిగిందన్నారు. నాటికి నేటికి కాంగ్రెస్ పార్టీ రైతుల పక్షానే ఉంటుందన్నారు. ఈ సమావేశంలో ఉపసర్పంచ్ బానోతు వీరన్న, కాంగ్రెస్ గ్రామ ఉపాధ్యక్షులు బోనగిరి స్వామి, ఇస్లావత్ వీరు, బాదావత్ వీరు, ముత్యం భద్రయ్య, తేజావత్ శ్రీనివాస్, కరెడ్ల శివ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు నాణ్యతలోపంపై గ్రామస్తుల వాగ్వివాదం

**చెన్నారావుపేట, ఆగస్టు 3, ప్రభాతవార్త**

సీసీ రోడ్డు నిర్మాణంలో నాణ్యతలోపంపై గ్రామస్తులు కాంట్రాక్టర్‌తో వాగ్వివాదానికి దిగిన సంఘటన మండలంలోని బోజర్వు గ్రామంలో నెలకొంది. గ్రామ పరిధిలోని జెగ్గుతండాలో ఇటీవలే సీసీ రోడ్డు మంజూరి అయింది. అట్టి రోడ్డు నిర్మాణానికి సదరు కాంట్రాక్టర్ నర్సంపేట మండలం మహేశ్వరంలోని రెడిమిక్స్ యజమానితో ఒప్పందం కుదుర్చుకున్నారన్నారు. కాంక్రిట్‌లో నాణ్యత లోపించడంతో గతంలో నిర్మించిన రోడ్డు పాడైపోయిందని ఇందుకు రెడిమిక్స్ కాకుండా కలుపు యంత్రంతో రోడ్డు నిర్మించాలని గ్రామస్తులు అధికారులకు విన్నవించుకున్నారు. రోడ్డు నిర్మాణానికి కాంక్రిట్‌ను సదరు యజమాని నాణ్యత పాటించడం లేదని అధికారులకు తెలుపడంతో ఇందుకు కాంట్రాక్టర్ యజమానితో ఒప్పందం రద్దు చేసుకున్నాడన్నారు. దీంతో ఆవేశానికి లోనైన రెడిమిక్స్ యజమాని అధికారులు లక్షల్లో లంచాలు అడుగుతుంటే ఎక్కడి నుండి తేవాలని గ్రామస్తులతో వాగ్వివాదానికి దిగారు. ఇట్టి వాగ్వివాదం జరుగుతున్న వీడియో సామాజిక మాధ్యమాల్లో చక్కర్లు కొడుతుంది. ఏదేమైనా రోడ్డు నిర్మిణంలో నాణ్యత పాటించకపోవడం సరికాదని గ్రామస్తులు పేర్కొంటున్నారు.




## 7296 మంది పిల్లలకు అల్బెండజోల్ మందు

**గూడూరు, ఆగస్టు 3, ప్రభాతవార్త**



జాతీయ నులిపురుగుల నివారణ కార్యక్రమంలో భాగంగా గూడూరు మండలంలోని అన్ని పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల్లో 7296 మంది పిల్లలకు నులిపురుగు నివారణ మాత్రలు వేసినట్లు మండలంలోని అయోధ్యాపురం, తీగలవేణి పిహెచ్‌సిల వైద్యాధికారులు యమున, రాంబాబులు తెలిపారు. అయోధా ్యపురం పిహెచ్‌సి పరిధిలో మొత్తం 7295 మందికి ఈ మాత్రలు వేయడం లక్ష్యం కాగా అందులో గురువారం 6107 మందికి అల్బెండజోల్ మాత్రలు వేసినట్లు తెలిపారు. అదేవిధంగా తీగలవేణి పిహెచ్‌సి పరిధిలో 1438 మందికి గాను 1189 మందికి మాత్రలు వేసినట్లు తెలిపారు. మిగిలిన వారికి మాప్ అప్ డే ద్వారా కవర్ చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా పిహెచ్‌సిల సూపర్‌వైజర్లు, హెచ్ఎలు, ఎఎన్ఎంలు పాల్గొన్నారు.

## సమాఖ్య నూతన పాలకవర్గ ఎన్నిక

**గూడూరు, ఆగస్టు 3, ప్రభాతవార్త**



గూడూరు ఉదయశ్రీ మండల సమాఖ్య నూతన పాలకవర్గ ఎన్నిక ప్రక్రియను గురువారం సమాఖ్య కార్యాలయంలో నిర్వహించారు. గత పాలకవర్గ పదవీకాలం గడువు ముగిసిపోవడంతో ఈ ఎన్నికల ప్ర క్రియ చేపట్టారు. సమాఖ్య 10వ వార్షిక సభ నిర్వహించిన అనంతరం అధికారుల సమక్షంలో జరిగిన ఈ ఎన్నకలో నూతన కార్యవర్గంలో అధ్యక్షురాలిగా జోగ కౌసల్య (పాత మచ్చర్ల), ఉపాధ్యక్షురాలిగా మన్నెం సౌజన్య (భూపతిపేట), కార ్యదర్శిగా గండమల్ల చైతన్య (మర్రిమిట్ట), సహాయ కార్యదర్శిగా లింగాల మమత (ఊట్ల), కోషాధికారిగా వాసం రేణుక (బొల్లెపెల్లి)లు ఎన్నికయ్యారు. పాలకవర్గ ఎన్నిక మార్గదర్శకాలను అనుసరించి ఈ ఎన్నిక ప్రక్రియ నిర్వహించినట్లు ఎపిఎ రవీందర్ తెలిపారు. కార్యక్రమంలో డిపిఎం నళిని, ఎంపిడిఓ రోజారాణి పాల్గొన్నారు.

## సిఎం కెసిఆర్‌కు పాలాభిషేకం

**గూడూరు, ఆగస్టు 3, ప్రభాతవార్త**



రైతు రుణమాఫీని ప్రకటించిన నేపథ్యంలో సిఎం కెసిఆర్ చిత్రపటానికి గూడూరు మండల బిఆర్ఎస్ కమిటీ ఆధ్వర్యంలో గురువారం పాలాభిషేకం నిర్వహించారు. ఈమేరకు గూడూరులోని బస్టాండ్ సెంటర్‌లో నిర్వహించిన కార్యక్రమంలో కెసిఆర్ చిత్రపటం ఉన్న ప్లెకీ ్సని ఏర్పాటు చేసి నాయకులు, రైతులు పాలాభిషేకం నిర్వహించి సిఎంకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్ష, కార్యదర్శులు వేం వెంకటకృష్ణారెడ్డి, నూకల సురేందర్‌లతో ఆ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## దేశెట్టి సంతాపసభకు తరలిరండి

**కేసముద్రం, ఆగస్టు 3, ప్రభాతవార్త**



ఈనెల 6న మహబూబాబాద్‌లోని గంగపుత్ర భవన్‌లో నిర్వహించనున్న ఎఐకెఎంఎస్ జిల్లా నాయకుడు దెశెట్టి రాంచంద్రయ్య సంతాపసభకు పెద్దెత్తున తరలిరవాలని సిపిఐఎంఎల్ ఎన్డీ జిల్లా నాయకకుడు శివారపు శ్రీధర్ కోరారు. కేసముద్రంలో గురువారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రైతాంగ ఉద్యమంలో కీలకపాత్ర పోషించిన రాంచంద్రయ్య చిరస్మరణీయుడన్నారు. ఉద్యమాలు కొనసాగిస్తూనే అమరుడైన దేశెట్టి సంతాపసభకు తరలివచ్చి ఘనంగా నివాళులర్పించాలన్నారు. ఈ సందర్భంగా సంతాపసభ వాల్‌పోస్టర్లు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కొట్టం అంజన్న, ఇఫ్టూ జిల్లా నాయకుడు మ్టిగడుపుల వెంకన్న, జీలకర్ర బాు, భూక్య బిచ్చ, వెంకన్న, సంజీవ, శ్రీనివాసరెడ్డి, సూర్య, యాకుబ్‌పాషా, కృష్ణ, రమేష్ పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

## నులిపురుగుల నివారణకు అల్బెండజోల్ మాత్ర

## రక్తహీనత తగ్గాలంటే అల్బెండజోల్ మాత్ర వేసుకోవాలి

## ములుగు జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డా.అల్లెం అప్పయ్య



**ములుగు, ఆగస్టు 3, ప్రభాతవార్త :**
నులి పురుగుల నివారణకు ప్రతి ఒక్కరు అల్బెండజోల్ మాత్ర వేసుకోవాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. అల్లెం అప్పయ్య అన్నారు. ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా నులిపురుగుల నివారణ దినోత్సవం వాయిదా పడగా గురువారం అల్బెండజోల్ మాత్రలు వేశారు. ములుగు జిల్లా వెంకటాపూర్ మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు, జడ్పీహెచ్ఎస్ విద్యార్థులకు మాత్రలు వేశారు. ఈ కార్యక్రమం వెంకటాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డా. శ్రీకాంత్ ఆధ ర్యంలో జరుగగా జడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయులు జనగాం బాబురావు, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు పెంద్యాల సలేంద్రంతో కలిసి డా. అప్పయ్య విద్యార్థినీ విద్యార్థులు అల్బెండజోల్ మాత్రలు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాటా ్లడుతూ పిల్లల్లో నులిపురుగుల కారణంగ్య రక్తహీనత ఏర్పడుతుందని, దీని నివారణకు ఏడాది వయస్సు ఉన్న పిల్లల నుండి 18 సంవత్సరాలు నిండిన వారు ఎవరైనా వేసుకోవచ్చునని తెలిపారు. పిల్లలు భోజనం తినే ముందు చేతులను పరిశుభ్రంగా కడుగుకోవాలని, మట్టిలో ఆడినప్పుడు చేతి గోళ్లలో ఇరుక్కున్న మట్టిద్వారా కడుపులోకి వెళ్లి అనారోగ్యానికి కారణభూతమవుతాయని అన్నారు. విద్యార్థినీ విద్యార్థులు మంచి పౌష్టికాహారం తీసుకోవాలని, అప్పుడే మానసికంగా, శారీరకంగా ఆరోగ్యంగా ఉంటారని ఆయన సూచించారు. రక్తహీనతకు మరో పెనుభూతమైన సికిల్ సెల్ రోగం కూడా ఎనీమియాకు కారణమని, ఈ వ్యాధితో చాలా జాగ్రత్తగా ఉండాలని తెలిపారు. ములుగు జిల్లాలో మొదటి విడతగా గిరిజను విద్యార్థినీ విద్యార్థులకు రక్తపరీక్షలు చేయగా 25 మందికి ఉన్నట్లు గుర్తించినట్లు డా. అప్పయ్య వివరించారు. వర్షాకాలం సీజన్ అయినందున ఈగలు, దోమలు అధికంగా ప్రబలుతాయని, సీజనల్ వ్యాధులపట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. వేడి ఆహార పదార్ధాలు తీసుకోవాలని, కాచి చల్లార్చిన నీటిని మాత్రమే త్రాగాలని, దోమలు కుట్టకుండా దోమతెరలు వాడాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో వెంకటాపూర్ పీహెచ్‌సి డా. శ్రీకాంత్, సిహెచ్ఓ సదానందం, పిహెచ్ఎన్ శోభ, హెచ్.వి పుష్పకుమారి, ఏఎన్ఎం పి. స్వర్ణలత, బి. స్వప్న, ఆశవర్కర్లు కె. మాధవి, బి. సరోజు, జి. శోభ, బి. కవిత, ఎన్. సౌజన్య, జి. ఇందిర, సిహెచ్. సంపూర్ణ, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# పిల్లలందరు ఆల్బెండజోల్ మాత్రలు వేసుకోవాలి



**మహబూబాబాద్, ఆగస్టు03, ప్రభాతవార్త**
పిల్లలందరు 18సంవత్సరాల లోపు ఉన్నవారు ఆల్బెడజోల్ మాత్రలు వేసుకోవాలని జిల్లా కలెక్టర్ శశాంక తెలిపారు. జాతీయ నులిపురుగుల దినోత్సవాన్ని గురువారం జిల్లాకేంద్రంలోని గుమ్మనూరు ప్రాథమిక పాఠశాలలో పిల్లలకు మాత్రలు వేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. పిల్లలు ఆల్బెండజోల్ మాత్రలు తీసుకోకపోవడం వల్ల రక్తహీనత, పోషకాల లోపం, ఆకలి మందగించడం, బలహీనత, కడుపునొప్పి, వికారం, వాంతులు, విరోచనాలు, బరువు తగ్గడం సంభవిస్తాయన్నారు. పిల్లలందరు భోజనానికి ముందు, మలముత్ర విసర్జన తర్వాత తప్పకుండా చేతులు శుభ్రం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి డిఎంహెచ్ఒ డాక్టర్ అంబరీష, వైద్యాధికారులు డాక్టర్ విజయ్‌కుమార్, డాక్టర్ రావుఫ్, డిఈవో రామారావు, ఐసి డిప్యూటి డెమో కెవి రాజు, శ్రీనివాస్, కృష్ణార్జునరావు, డిపిఎం రుక్ముద్దిన్, మహేందర్‌రెడ్డి, హెచ్ఈవో రామకృష్ణ, హెచ్ ఎం.హాలీయా, సూపర్‌వైజర్ రత్న, వెంకన్న, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ డెబోరా, ఆరోగ్య, ఆశా కార్యకర్తలు, హెల్త్ అసిస్టెంట్ రాజేందర్, ఉపాద్యాయులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రైతులతో కలిసి కేసిఆర్ చిత్ర పటానికి పాలాభిషేకం చేసిన అరూరి

**మామునూర్ ఆగస్టు3 ప్రబాతవార్త:**
రైతు బంధు తరహాలో విడతల వారీగా కొనసాగిస్తూ నెల పదిహేను రోజుల్లో 19000 వేల కోట్లు రైతు రుణమాఫీ పూర్తి చేయాలని ముఖ్య మంత్రి కేసిఆర్ ఆదేశించిన సందర్భంగా రైతు పక్షపాతి ముఖ్యమంత్రి కేసిఆర్ చిత్రపటానికి రైతులతో కలిసి క్షీరాభిషేకం చేసిన బి.ఆర్.యస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు, వర్ధన్నపేట నియోజకవర్గ శాసనసభ్యులు అరూరి రమేష్. అనంతరం ఎమ్మెల్యే మాట్లడుతూ రైతుల కోసం కేసిఆర్ తీసుకువచ్చిన ఎన్నో పథకాలు తెలంగాణను దేశంలోనే నెంబర్ వన్ స్థానంలో నిలబెట్టారని తెలిపారు. ఈ కార్యక్రమంలో దర్గా పిఎసిఎస్ చైర్మన్ ఊకంటి వనం రెడ్డి, ఖాజీపేట మండల రైతు బంధు కో ఆర్డినేటర్ కంకణాల రెడ్డి, కార్పొరేటర్ ఇండ్ల నాగేశ్వర్ రావు, ఇతర డివిజన్ కార్పోరేటర్లు, డివిజన్ నాయకులు, వివిద గ్రామాల నాయకులు, కార్యకర్తలు, రైతులు, మహిళలు పాల్గొన్నారు.



# నులిపురుగులపై పిల్లల్లో చైతన్యం కల్పించాలి

## కలెక్టర్ సిక్తాపట్నాయక్



**ప్రభాతవార్త- హన్మకొండ:**
బాలలను చిన్న నాటి నుండే మంచి ఆరోగ్యవంతులుగా తీర్చిదిద్ది ఆరోగ్యకరమైన సమాజాన్ని తీర్చిదిద్దాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్ అన్నారు. గురువారం జాతీయ నులిపురుగుల దినోత్సవ కార్యక్రమాన్ని హనుమకొడలోని లష్కర్‌బజార్ బాలికల ఉన్నత పాఠశాలలో ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నులిపురుగుల వల్ల పిల్లల్లో ఏర్పడే ఆరోగ్య సమస్యలు దానివల్ల వారి చదువుపై ప్రభావాన్ని దృష్టిలో పెట్టుకొని ఈ కార్యక్రమాన్ని దేశమంతట క్రమం తప్పకుండా నిర్వహిస్తున్నారని అందువల్ల సత్ఫలితాలు వస్తాయన్నారు. పిల్లల్లో రక్తహీనత లోప నివారణ, పోషకాహార లోపం ఎదుగుదల లోపం, ఏకాగ్రత లోపం వంటివి తగ్గుముఖం పట్టయన్నారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ విభాగాలు, ప్రజాప్రతినిధుల భాగస్వామ్యంతో కార్యక్రమం విజయంతం చేసేందుకు ఏర్పాట్లు చేశామని 2,33,500 మంది 1 నుండి 19 సంవత్సరాల పిల్లలకు ఈ ఆల్బెండజోల్ మాత్రలు ఇవ్వడం జరుగుతుందన్నారు. 1600 మంది ఆరోగ్య సిబ్బంది అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్లు చెన్నం మధు, జిల్లా వైద్య ఆరోగ్య వైద్యాధికారి సాంబశివరావు, జిల్లా సంక్షేమ అధికారి మధురిమ, డిఐవో డా.గీతాలక్ష్మి, డిటిసివో డా.హిమబింధు, పాఠశాల ప్రభుత్వ ఉపాధ్యాయురాలు శైలజ డెమో వి.అశోక్‌రెడ్డి, వైద్యాధికారి డా.తేజస్విని, పిహెచ్ఎస్ ప్రేమలత, ఐసిడిఎస్ సూపర్‌వైజర్లు పాఠశాల టీటర్లు హెచ్ఈవో రమేషన, సూపర్వ్యాజర్లు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# లక్నవరం చెరువు ప్రధాన కాలువల గుండ్లను వెంటనే పూడ్చాలి

## రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు. తుమ్మల వెంకట్ రెడ్డి

**గోవిందరావుపేటప్రభాత వార్త**



ఇటీవల కురిసిన భారీ వర్షాలకు లక్నవరం చెరువు ప్రధాన కాలువలకు అనేక గండ్లు పడ్డాయని ఈ గండ్లను వెంటనే ప్రభుత్వం పూడ్చి సాగునీరు అందించాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు తుమ్మల వెంకటరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం మండలంలోని శ్రీరాంపతి, కోట కాలువ, రంగాపూర్ కవిట్ల కాలువల గండ్లను తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో బృందం పరిశీలించారు. ఈ సందర్భంగా వెంకటరెడ్డి మాట్లాడుతూ..ఇటీవల కురిసిన భారీ వర్షాలకు ప్రధాన కాలువలకు శ్రీరామ్ పతి కాలువ చెప్పుల ఒర్రె దగర పెద్ద ఎత్తున గండి పడిందని, నరసింహుల కాలువ బల్సుమాటు దగర, గోపయ్య మత్తడి, దగర పెద్ద ఎత్తున గళ్ళు పడ్డాయని మొత్తం మూడు కాలువలకు 30 గండ్లు దాకా పడ్డాయని పేర్కొన్నారు. లక్నవరం చెరువు కాకతీయుల నిర్మాణం చేస్తే ఈ పాలకులు రైతులకు కనీసం సాగునీరు అందించడం లేదని మండిపడ్డారు. రైతాంగం నార్లు పోసుకొని నెల రోజులు పూర్తయిన ఇప్పటికే మండలంలోని కొన్ని నాట్లు పూర్తయ్యాయని వర్షాలు లేక పోవడంతో మిగిలినట్లు ఆగిపోయినాయి అని అసలే సీజన్లో నార్లు లేటుగా పోసుకొని ఇబ్బంది పడుతుంటే ఇప్పుడు భారీ వర్షాలతో కాల్వ గండ్లు బడి నీళ్లు రాక లక్నవరం చెరువు నిండా నీళ్లు ఉండి నాట్లు వేయలేని దుస్థితి రైతులకు ఎర్పడిందని పేర్కొన్నారు. ఇట్టి విషయాన్ని ఐబీ అధికారులు మాట్లాడిన స్పష్టత ఇవ్వలేదని ఎప్పుడు గండ్లు పూడుస్తారు ఎప్పుడు నీళ్లు వదులుతారు అని అడిగితే స్పష్టమైన సమాధానం ఇవ్వకుండా నీటి పారుదల శాఖ డి ఈ శ్రీనివాస్ దాటవేస్తున్నారని వెంటనే కాలువ పడిన గండ్లను పూర్తి చేసి రైతులకు నాటు వేసుకోవడానికి నీళ్ల ఇవ్వాలని డిమాండ్ చేశారు ఇంకా ఆలస్యమైతే రైతులు పెద్ద ఎత్తున నష్టపోవాల్సి వస్తుందని పేర్కొన్నారు రైతు సంఘం ఆధ్వర్యంలో భవిష్యత్తులో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గుండు రామస్వామి, రామచంద్రారెడ్డి తెలంగాణ రైతు సంఘం అధ్యక్ష కార్యదర్శులు, మరియు పొదిలి చిట్టిబాబు, అంబాల పోషలు, రైతులు బొబ్బ సత్తిరెడ్డి, ఎనుగు శేఖర్ రెడ్డి, పోతరాజు కృష్ణ, నిడుమోలు పాండు, తదితరులు పాలొన్నారు.

# నులి పురుగుల నివారణకు ఆల్బెండజోల్ మాత్రలు

## మండల వైద్యాధికారి డాక్టర్ సుకుమార్

**గోవిందరావుపేట ప్రభాతవార్త:**
జాతీయ నులిపురుగుల దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల విద్యార్థులకు నులిపురుగుల నివారణకై ఆల్బెండజోలు మాత్రలు వేసినట్లు మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రధన వైద్యాధికారి డాక్టర్ సుకుమార్ తెలిపారు. గురువారం మండల కేంద్రంలోని మెరిట్ ప్రైవేట్ పాఠశాల, చల్వాయి మోడల్ పాఠశాలల్లోని విద్యార్థులకు ఆల్బెండజోళ్ మాత్రలు వేయడం జరిగిందని అన్నారు. తప్పనిసరిగా విద్యార్థులు ఈ మాత్రలు తీసుకోవాలని, వీటివల్ల కడుపులో నులిపురుగులు ఉన్నట్లయితే చనిపోయి బయటకు వస్తాయని అన్నారు. నులిపురుగులు ఉన్నట్లయితే కడుపులో అప్పుడప్పుడు నొప్పి రావడంతో పాటు బాల్యం ఎదుగుదలలో లోపం వచ్చే అవకాశాలు ఉంటాయని అన్నారు. ప్రతి సంవత్సరం తప్పనిసరిగా నులిపురుగుల మాత్రలను విద్యార్థులు తీసుకున్నట్లయితే ఆరోగ్యంగా ఎదగడానికి అవకాశం ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎంలు రాజక్క, లలిత, సుజాత, ఆశాలు అనిత, సమత తదితరులు పాల్గొన్నారు.



# వరదల వల్ల ఇల్లు కోల్పోయిన వారికి చెక్కుల పంపిణీ

**గోవిందరావుపేట ప్రభాతవార్త:**
మండలంలోని ప్రాజెక్టు నగర్ గ్రామంలో ఇటీవల వదరల వల్ల ఇల్లు కోల్పోయిన వారికి ట్రైబల్ రిలీఫ్ ఫండ్ నుండి ఒకరికి రూ.25వేలు చెక్కులను గురువారం ఐటీడీఏ పీఓ అంకిత్ అందించారు. కాగా రెడ్కో చైర్మన్ ఏరువా సతీష్‌రెడ్డి, ములుగు జిల్లా గ్రంధాలయ చైర్మన్ పొరిక గోవింద్‌నాయక్‌లు కూడీ పీఓ అంకిత్‌తోపాటు కూలిపోయిన గృహాలను పరిశీలించి లబ్ధిదారులకు నేరుగా రూ.25వేల చెక్కులను అందించారు. వరద బాధితులను ప్రభుత్వం కచ్చితంగా ఆదుకుంటుందని, ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సమ్మయ్య, తహసిల్దార్ అల్లం రాజకుమార్, ఎంపీడీఓ ప్రవీణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.